WWW.nindam.co.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, ఫిబ్రవరి 23, 2024 | సంపుటి - 20 | సంచిక 163 | వెల - 6 | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## మహేశ్ బాబుకు కొత్తగా మేకోవర్

**కొత్త సినిమా షూట్‌తో రాజమౌళి ఆంక్షలు**

కొత్త సినిమా కోసం మహేశ్ బాబును కొతత్గా చూపాలని స్టార్ డైరెక్టర్ రాజమౌళి యోచిస్తున్నారు. అందుకోసం మహేశ్ బాబును కేవలం షూటింగ్‌కే పరిమితం చేయాలని, బయటకనప కుండా చూడాలిన అనుకుంటున్నాడట. అందుకే అతను ఇక పబ్లిక్ గా కనిపించరాదని ఆంక్షలు పెట్టారని టాక్ నడుస్తోంది. మహేష్ బాబు ఎలాంటి ఈవెంట్స్ కు కానీ, మూవీ ఫంక్షన్స్ కు హాజరుకాకూడదని ఆదేశాలు జారీ చేశారట. ఇప్పుడు ఇదే న్యూస్ టాలీవుడ్ లో చక్కర్లు కొడుతుంది.

# విద్య విధ్వంసం


## రావూస్ పేరుతో మోసం

### లేని అక్షర పేరుతో పది పరీక్షలకు రావూస్ !

- సిబిఎస్‌సి ఉందని లక్షలాది ఫీజులు వసూళ్లు
- గోదావరిఖని సెంటర్ కు సిద్దిపేట బ్రాంచి విద్యార్థులు
- జిల్లా విద్యాశాఖ అధికారులపై అనుమానాలు
- ఒక్క డిఇఓ కే రూ 5 లక్షలు ముట్టినట్లు ఆరోపణలు
- డిఇఓ మాధవిపై చర్యలు తీసుకోవాలి
- కలెక్టర్ కు 'రైట్ ఫర్ బెటర్ సొసైటీ' అధ్యక్షుడు దినేష్ ఫిర్యాదు




ఏడాది క్రితమే మూతబడ్డ శ్రీఅక్షర విద్యాలయ పాఠశాల




శ్రీ అక్షర విద్యాలయ పేరుతో పరీక్షా కేంద్రం కేటాయింపు

పెద్దపల్లి, ఫిబ్రవరి 22( నినాదం న్యూస్) :

ఒక మంచి సొసైటీ నిర్మాణానికి విద్యార్థులే కీలకం. ఆ విద్యార్థులకు విద్యాలయాలు విద్యతోపాటు,సామాజిక విలువలు,సద్గుణాలు నేర్పి బావి పౌరులుగా తీర్చిదిద్దాలి. అలాంటి విద్యాసంస్థలే కనీస విలువల్ని మరిస్తే భవిష్యత్తు ప్రశ్నార్థకమే. నియంత్రించే సంబంధిత అధికారులు సైతం ముడుపులు పొంది వారికే వంతపాడితే ఆ విద్యార్థుల పరిస్థితి ఆగమ్యగోచరమే. సరిగ్గా ఇదే స్థితికి పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ దిగజారింది.పూర్తి నిబంధనలకు విరుద్ధంగా ఓ ప్రైవేటు పాఠశాలను నిర్వాహకులు నడుపుతూ వందలాది మంది విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తున్నా పట్టింపు కరువయ్యింది. తల్లిదండ్రులతోపాటు ప్రముఖులు,పలు ప్రజాసంఘాల నేతలు పదే పదే ఫిర్యాధులు చేసినా వాటికి చెత్తబుట్టలే దిక్కయ్యాయి. చివరికి సంబంధిత శాఖ అధికారి రూ 5 లక్షల ముడుపులు పొంది అక్రమార్కులను ప్రోత్సహిస్తోందంటూ కలెక్టర్ కు నేరుగా ఫిర్యాధులు చేసే దుస్తితికి పెద్దపల్లి విద్యాశాక దిగజారింది. జిల్లాలో అంతటి అవకతవకలకు నిలయమైన సదరు పాఠశాల,ప్రోత్సహిస్తున్న ఆ విద్యాశాఖ అధికారిపై నినాదం ప్రత్యేక దృష్టి కథనం..

**పేరొకరిది ఊరొకరిది..**

జిల్లాలోని గోదావరిఖనికి చెంది శ్రీ అక్షరవిద్యాలయ పాఠశాల ఏడాది క్రితమే మూతబడింది. అయినా సదరు పాఠశాల అనుమతుల్ని కార్పోరేట్ సంస్థ రావూస్ యాజమాన్యం అక్రమంగా ఏడాది వాడుకుని ప్రస్తుతం పది బోర్డు పరీక్షలకు సైతం వెళుతోంది. అత్యంత విచిత్రమేమిటంటే విద్యార్థుల తల్లిదండ్రుల నుండి వేలల్లో ఫీజులు వసూలు చేసిన రావూస్ కు అసలు సిబిఎస్ సి సిలబస్ అనుమతులే లేవు. ఓ పక్క మొదటికే మోక్షం లేదురా నాయనా అంటే, తరువాయి 2లో..



## రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### అందుకే చెరకు మద్దతు ధరలను పెంచాం

### రైతుల ఆందోళనపై తొలిసారి ప్రధాని మోడీ స్పందన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 21( నినాదం న్యూస్) :

రైతు సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. రైతుల ఆందోళనల నేపథ్యంలో ఆయన తొలిసారిగా స్పందించారు. కేంద్రం చెరకు పంటకు గిట్టుబాటు ధరను పెంచిన నేపథ్యంలో గురువారం ఆయన ఎక్స్(ట్విటర్) వేదికగా స్పందించారు. 'దేశవ్యాప్తంగా ఉన్న అన్నదాతలకు సంబంధించి ప్రతి డిమాండ్‌ను నెరవేర్చేందుకు మా ప్రభుత్వం కట్టుబడి ఉంది. తరువాయి 2లో..

## ఎన్నికలకు ముందే ఉద్యోగ నోటిఫికేషన్లు

- కసరత్తు చేస్తున్న రేవంత్ ప్రభుత్వం
- జైలు వార్డర్లకు మొదలైన శిక్షణ




**హైదరాబాద్ :** లోక్‌సభ ఎన్నికల కంటే ముందే తెలంగాణలో కొలువుల జాతర ప్రారంభం కానుంది. లోక్‌సభ ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే అన్ని నోటిఫికేషన్‌లు విడుదల చేసేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది.ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాల భర్తీకి సిఎం రేవంత్ రెడ్డి కసరత్తు చేస్తున్నారు. కొత్త నోటిఫికేషన్‌లకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. ఇప్పటికే సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తరువాయి 2లో..

## పొత్తు ఉన్నా లేకున్నా రెండు స్థానాల్లో పోటీ

### సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



హైదరాబాద్ : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్‌తో పొత్తు విషయంపై సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం కీలక వ్యాఖ్యలు చేశారు. లోక్ సభ ఎన్నికల్లో సీపీఎం రెండు స్థానాల్లో పోటీ చేస్తుందని తెలిపారు. పొత్తు ఉన్నా లేకున్నా రెండు ఎంపీ సీట్లలో పోటీ చేస్తామని తమ్మినేని తెలిపారు. లోక్ సభలో కాంగ్రెస్ తో పొత్తు ఉంటుందా లేదా అనేది కాంగ్రెస్ తేల్చాలి అని అన్నారు. కాంగ్రెస్‌తో పొత్తు ఉండాలని ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. కమ్యునిస్టులతో కలిసి పనిచేయాలని కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం సుముఖంగా తరువాయి 2లో..

## కరెంట్ కట్ చేస్తే.. సస్పెన్షనే

### ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చే కుట్రలను సహించం

### విద్యుత్ అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంపై సీఎం రేవంత్ ఆగ్రహం

రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు.

02

## పట్టాలపైకి మరో రెండు గ్యారెంటీలు

### గృహజ్యోతి,గ్యాస్ సిలిండర్ పథకాల అమలు

- 27 లేదా 29న అమలుకు రంగం సిద్ధం
- కేబినేట్ సబ్‌కమిటీలో సిఎం రేవంత్ చర్చ
- విధివిధానాలపై సమగ్రంగా సమీక్ష



హైదరాబాద్, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):

ఆరు గ్యారంటీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రకటించిన గృహ జ్యోతి, గ్యాస్ సిలిండర్ పథకాల అమలుకు ముహూర్తం దాదాపు ఖరారైంది. ఈనెల 27 లేదా 29న ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు విధివిధానాలపై కేబినెట్ సబ్ కమిటీతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. సబ్సిడీ ఎలా అందించాలనే అంశంపై చర్చించారు. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మరో రెండు హామీలను అమలు చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. కేబినేట్ సబ్ కమిటీతో భేటీ అయిన సీఎం రేవంత్ రెడ్డి.. 200 యూనిట్ల వరకు ఫ్రీ కరెంట్, రూ. 500కే సిలిండర్ పై విధివిధనాలపై సమీక్ష నిర్వహించారు. ఈ పథకాలను ఫిబ్రవరి 27 లేదా29న ప్రారంభించనున్నట్లు సమాచారం.



## గద్దెలపై కొలువుదీరిన వన దేవతలు

### తల్లుల రాకతో గద్దెలవైపు ఎగబడిన జనం

### నిర్విఘ్నంగా పూర్తయిన అమ్మవార్ల రాక

### భక్త జనసంద్రంగా మారిన మేడారం

ములుగు, ఫిబ్రవరి22(నినాదం న్యూస్):

మేడారం మహా జనసంద్రమైంది. తల్లుల కోసం నలుదిశల నుంచి పరుగుపరుగున తరలివచ్చిన బిడ్డలతో మహారణ్యం జనారణ్యమైంది. ఎటుచూసినా జనమే జనం. అమ్మగద్దెలను దర్శించుకోవాలని వస్తున్న జనం అంతా చీమల దండులా కనిపిస్తోంది. జంపన్నవాగులో జనం స్నానాలను ఆచరించి అమ్మవార్లను దర్శించుకుంటున్నారు. మేడారం జాతరలో కీలక ఘట్టం ఆవిష్కృతమైంది. భక్తులు వేయికళ్లతో ఎదురు చూస్తున్న తరుణం ఆసన్నమైంది. మేడారంలో సమ్మక్క ఆగమన పూజలు ప్రారంభమయ్యాయి. చిలుకలగుట్ట నుంచి సమక్కను తీసుకువచ్చి గద్దెపై ప్రతిష్టించారు. కుంకుమభరణి రూపంలో ఉన్న సమ్మక్కను కోయ పూజారులు గద్దెపై ప్రతిష్టించడంతో ప్రధాన ఘట్టం ఆవిష్కృతం అయ్యింది.

02

## నేడు జాతరకు సిఎం రేవంత్

### భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

మేడారం జాతరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నెల 23న శుక్రవారం వెళ్ళనున్నారు. ఇందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్‌లో ఆయన వెళతారు. ఈ జాతర ఈ నెల 24 వరకు కొనసాగుతోంది. ముఖ్యమంత్రి రాక సంధర్బంగా అధికారులు ఇప్పటికే కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశారు. సామాన్య భక్తులతో పాటు వివిపీలు కూడా జాతరకు వస్తున్నందున అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.

02




మీ మార్కెట్ పెట్టుబడికి లైఫ్ కవర్ బెనిఫిట్స్‌ని చేర్చండి

యూనిట్ లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, ఇండివిడ్యువల్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్

- ₹2,500/- అతితక్కువ నెలవారీ ప్రీమియంతో ప్రారంభించండి
- రెండు ఫండ్స్ నుంచి ఎంచుకోవచ్చు: నిఫ్టీ 50 (ఫ్లెక్సీ స్మార్ట్ గ్రోత్ ఫండ్) లేదా నిఫ్టీ 100 (ఫ్లెక్సీ గ్రోత్ ఫండ్) యొక్క ఎంపికచేసిన స్టాక్స్‌లో 100% వరకు పెట్టుబడిపెట్టడం జరుగుతుంది
- గ్యారంటీడ్ అడిషన్‌లతో*

*నియమ నిబంధనలు వర్తిస్తాయి

LIC
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా
LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా

LIC/P1/2023-24/21/TEL

వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి లేదా 56767474కి మీ నగరం పేరు ఎస్ఎంఎస్ చేయండి

డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital | సందర్శించండి: licindia.in | కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827 | మా వాట్సాప్ నం. 8976862090 Hi చెప్పండి | మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512

నకిలీ ఫోన్ కాల్స్ మరియు కాల్పనిక/కపట ప్రతిపాదనలకు లొంగకుండా జాగ్రత్తపడండి. ఐఆర్‌డిఎఐ బీమా పాలసీలు విక్రయించడం, బోనస్ ప్రకటించడం లేదా ప్రీమియంలు పెట్టుబడి పెట్టడం లాంటి పనులు చేయదు. ఇలాంటి ఫోన్‌కాల్స్‌ని అందుకునే ప్రజలను పోలీసులకు ఫిర్యాదు చేయవలసిందిగా కోరడమైనది. నష్టాంశాలు, నియమ నిబంధనలపై మరిన్ని వివరాల కొరకు, దయచేసి పాలసీని విక్రయించడానికి ముందు అమ్మకాల బ్రోచర్‌ని జాగ్రత్తగా చదవండి.

# ఎన్నికలకు ముందే ఉద్యోగ నోటిఫికేషన్లు

**మొదటిపేజీ తరువాయి**

పెద్ద ఎత్తున ఖాళీలను భర్తీ చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం యత్నిస్తోంది. వారం రోజుల్లో 11 వేల పోస్టులతో మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేయనుంది. మరోవైపు సింగరేణి లోని ఖాళీల భర్తీకి నోటిఫికేషన్ ఇవ్వనుంది. 474 పోస్టుల భర్తీకి సింగరేణి అధికారులు కసరత్తు మమ్మరం చేశారు. నిన్న ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో సింగరేణి అధికారులు సమావేశం అయ్యారు. ఇప్పటికే 563 పోస్టులకు గ్రూప్ 1 నోటిఫికేషన్ విడుదల చేశారు. ఇకపోతే జైళ్ల శాఖలో కొత్తగా 136 మంది వార్డర్లు ఎంపికయ్యారు. గురువారం నుంచి చంచల్‌గూడ జైల్లో నూతన వార్డర్లకి శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డు నిర్వహించిన పరీక్షల్లో 136 మంది వార్డర్లుగా ఎంపికయ్యారు. జైళ్ళ శాఖ ప్రధాన కార్యాలయానికి 85 మంది రిపోర్టు చేయగా.. వీరిలో ఏడుగురు మహిళా వార్డర్లు ఉన్నారు. వార్డర్లుగా ఎంపికైన వారికి ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నియామక పత్రాలను అందించిన విషయం తెలిసిందే. చంచల్‌గూడ జైలు ఆవరణలో వార్డర్లకి జైళ్ళ శాఖ డీజీ సౌమ్యామిశ్రా శిక్షణా కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.నూతన వార్డర్లందరికీ జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా శుభాభినందనలు తెలియజేశారు. ప్రభుత్వ ఉద్యోగం సంపాదించడం అనేది చిన్న విషయం కాదని తెలిపారు. సమాజంలో మీా సర్వీస్ ఇవ్వడానికి ముందుకు రావడం గర్వకారణమన్నారు. దేశంలో తెలంగాణ జైళ్ళ శాఖకు ఎంతో పేరు ఉందన్నారు. ఆ పేరును మరింత పెంపొందించడానికి అందరూ కూడా భాగస్వాములు అవుతారని ఆశిస్తున్నట్లు తెలిపారు. శిక్షణలో అందరిని వజ్రాలుగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నం చేస్తామన్నారు. జైళ్ళకు వచ్చే ఖైదీలను కేవలం నేరస్తులుగానే కాకుండా మంచి పౌరులుగా తీర్చిదిద్ది సమాజంలోకి పంపిస్తామన్నారు. ఖైదీలతో ఎక్కువగా గడిపేది వార్డర్లు మాత్రమే అని.. అందుకే వాళ్ళని మెంటల్గా, ఫిజికల్గా ఫిట్గా ఉండేందుకు శిక్షణ ఇస్తామని చెప్పారు. ఇప్పటికే రెండు బ్యాచ్‌ల వార్డర్ల శిక్షణ చేసి పంపించామన్నారు. మూడో బ్యాచ్ శిక్షణకు వచ్చిందన్నారు. ఈ శిక్షణ వార్డర్లకు అందరికీ పూర్తిస్థాయిలో ఉపకరిస్తుందని భావిస్తున్నామని జైళ్ల శాఖ డీజీ సౌమ్యా మిశ్రా వెల్లడిరచారు.

# పొత్తు ఉన్నా లేకున్నా రెండు స్థానాల్లో పోటీ చేస్తాం

**మొదటిపేజీ తరువాయి**

ఉందని ఆయన చెప్పారు.మరోవైపు.. కాంగ్రెస్ పట్ల బీఆర్ఎస్ శత్రుపూరిత వైఖరి అవలంభిస్తోందని తెలిపారు. గత ప్రభుత్వ అవినీతి సొమ్మును కక్కించేందుకు ప్రభుత్వానికి సహకరిస్తామని తమ్మినేని పేర్కొన్నారు. ఇదిలా ఉంటే.. అసెంబ్లీ ఎన్నికల్లో సీపీఎం ఒంటరిగా పోటీ చేసినప్పటికీ.. ఒక్క స్థానంలోనూ గెలవలేకపోయింది. కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకున్న సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు మాత్రం ఎమ్మెల్యేగా గెలుపొందారు. మరోవైపు.. కేంద్రంలో వామపక్షాలు కాంగ్రెస్‌కు మద్దతు ఇస్తున్న సంగతి తెలిసిందే.

# గొర్రెల పంపిణీ కుంభకోణం

**నలుగురు ఉద్యోగులను అరెస్ట్ చేసిన ఎసిబి**

**హైదరాబాద్ :**

గొర్రెల పంపిణీ స్కామ్‌లో నలుగురు ప్రభుత్వ ఉద్యోగులను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు. వీరిలో కామారెడ్డి వెటర్నరీ ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ రవి, మేడ్చల్ పశుసంవర్ధకశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఆదిత్య, రంగారెడ్డి జిల్లా భూగర్భ జల అధికారి రఘుపతిరెడ్డి, వయోజన విద్య డిప్యూటీ డైరెక్టర్ గణేళిష్ ఉన్నారు. గొర్రెల పంపిణీ పథకంలో జరిగిన కుంభకోణానికి సంబంధించిన కేసును ఏసీబీ విచారణ చేస్తున్న విషయం తెలిసిందే. దర్యాప్తులో ప్రైవేటు వ్యక్తులతో కుమ్మక్కై.. నకిలీ బినామీ ఖాతాలతో దాదాపు రూ.2.10 కోట్ల ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేశారని అధికారులు తేల్చారు.

# పాతకాలపు విధానాలతో భద్రతామండలి

**చైనాతీరుపై మండిపడ్డ జయశంకర్**

**న్యూఢిల్లీ:**

పాతకాలపు విధానాలతో భద్రతామండలి కొనసాగడం నవీన ప్రపంచానికి మంచిది కాదని, ఈ విషయంలో చైనాతీరుపై విదేశాంగ మంత్రి జయశంకర్ పరోక్షంగా మండిపడ్డారు. సమకాలీన ప్రపంచంలోని అనేక సమస్యలకు పాశ్చాత్య కూటమే కారణమని భారత విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ ఆరోపించారు. అంతర్జాతీయ భౌగోళిక రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థలకు సంబంధించి ఢిల్లీలో జరిగిన వార్షిక సదస్సులో మాట్లాడిన ఆయన.. చైనా తీరును పరోక్షంగా దుయ్యబట్టారు. ఐరాస భద్రతా మండలిలో సంస్కరణలకు అడ్డుగోడగా బీజింగ్ నిలుస్తోందన్నారు. రెండో ప్రపంచ యుద్ధానంతర కాలంలో పాతుకుపోయిన అంతర్జాతీయ వ్యవస్థతో ప్రపంచం ముందుకు సాగలేదన్నారు. 'ప్రపంచంలో నేడు చాలా సమస్యలు పాశ్చాత్య దేశాలు సృష్టించినవే. కానీ, ఐరాస భద్రతా మండలిలో సంస్కరణలను వ్యతిరేకించే అతిపెద్ద శక్తి మాత్రం పాశ్చాత్య దేశం కాదనేది వాస్తవం' అని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ఐరాస మొదలైనప్పుడు దాదాపు 50 సభ్యదేశాలు ఉన్నాయని గుర్తుచేసిన ఆయన.. ప్రస్తుతం ఆ సంఖ్య నాలుగు రెట్లు పెరిగిందన్నారు. భద్రతామండలిలోనూ వీటో అధికారం ఐదుదేశాలకే ఉండటం తగదని హితవు పలికారు. ఐరాస భద్రతా మండలిలో అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా, చైనా దేశాలు శాశ్వత సభ్యదేశాలుగా ఉన్నాయి. వీటికి వీటో అధికారం ఉంది. మరో 10 దేశాలు తాత్కాలిక ప్రాతిపాదికన రెండేళ్ల కాల పరిమితితో (రొటేషన్ పద్ధతిలో) భద్రతా మండలిలో కొనసాగుతుంటాయి. అయితే, భద్రతా మండలిలో సంస్కరణలు చేపట్టాలని భారత్ ఎంతో కాలంగా డిమాండ్ చేస్తోంది. నాలుగు శాశ్వత సభ్యదేశాలు భారత్‌కు మద్దతుగా నిలుస్తున్నప్పటికీ చైనా అడ్డుపుల్ల వేస్తున్న విషయం తెలిసిందే.

# మాజీ గవర్నర్ సత్యపాల్ ఇంటిపై సీబీఐ దాడులు

**న్యూఢిల్లీ:**

జమ్ముకశ్మీర్ మాజీ గవర్నర్ సత్యపాల్ మాలిక్ ఇంటిపై సీబీఐ అధికారులు గురువారం దాడులు జరిపారు. 2019లో కిష్టావర్‌లో కిరు హైడ్రో పవర్ ప్రాజెక్ట్ సివిల్ పనులకు సంబంధించి రూ.2200 కోట్ల ఒప్పందంలో అవినీతి ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ దాడులు చోటుచేసుకున్నాయి. జమ్ముకశ్మీర్ సహా 30 ప్రాంతాల్లో సోదాలు జరిగాయి. వందమందికిపైగా అధికారులు ఉదయం నుంచి జరిగిన ఈ దాడుల్లో పాల్గొన్నారు. గత కొన్ని రోజులుగా మాలిక్ ఆస్పత్రిలో ఉన్నారు. అనారోగ్యాన్ని సైతం పట్టించుకోకుండా తన ఇంటిపై దాడులు చేశారని, ఈ సోదాల ద్వారా డ్రైవర్‌ను, సహాయకుడిని అనవరపు వేధింపులకు గురి చేశారని మాలిక్ ఆరోపించారు.23 ఆగస్టు 2018 నుంచి 30 అక్టోబర్ 2019 వరకు ఆయన జమ్ముకశ్మీర్ గవర్నర్‌గా పనిచేశారు.

# విద్యా విధ్వంసం

**మొదటిపేజీ తరువాయి**

ఇతర జిల్లాల్లోని బ్రాంచిలకు చెందిన విద్యార్థులను సైతం గోదావరిఖని నుండే పరీక్షలు రాయించేందుకు రంగం సిద్ధం చేసుకోవటం గమనార్హం.

**మంత్రి మాటా లెక్కచేయలే..**

కాగా ఇటీవల స్థానిక మార్కండేయ కాలనీకి చెందిన మరో ప్రయివేటు పాఠశాల బాధ్యులు సైతం తమ భాగస్వాముల వాటాల కొట్లాట కారణంగా సుమారు 10 మంది విద్యార్థులకు టిసిలు నిలిపివేసారు. ఈ విషయమై తల్లదండ్రులు సదరు డిఇఓ మాధవి వద్దకు పలుమార్లు తిరిగి చివరకు జిల్లా మంత్రి శ్రీధర్ బాబుతోనూ ఫోన్ చేయించారు. అయినా ఆ విషయంలో డిఇఓ బాధితుల్ని విస్మరించి యాజమాన్యానికే వంతపాడినట్లు బాధితులు అభిప్రాయపడ్డారు

**డిఇఓ పై చర్యలకు డిమాండ్..**

సదరు రావూస్ పాఠశాల తప్పుడు అడ్రసు,అఫిలియేషన్ తో నడుస్తోందని అనేకమంది,అనేకరకాలుగా ఏడాదిగా ఫిర్యాధులెన్ని చేసినా జిల్లా విద్యాధికారి తనకేమీ పట్టనట్లుగా వ్యవహరించారు. అన్ని ఫిర్యాధుల నేపద్యంలో విచారణజరిపి సదరు ఆ పాఠశాలలోని విద్యార్థుల్ని ఏదేనీ సమీప ప్రభుత్వ పాఠశాలలో చేర్చాల్సింది పోయి నిర్వాహకులకే వంతపాడారని అప్పట్లోనే అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి .చివరకు లేని బడి పేరుతో విద్యార్థులచే ఫీజులు కట్టించి పరీక్షలు సైతం రాయిస్తున్నారంటూ మద్దెల దినేష్ అనే ఓ ప్రముఖ సామాజిక నేత జిల్లా కలెక్టర్ కు ఫిర్యాధుచేసారు. అంతేకాకుండా సదరు పాఠశాల బాధ్యుల నుండి రూ 5 లక్షలు ముడుపులు పొంది వారికి అనుకూలంగా వ్యవహరిస్తోందని ఆయన తన ఫిర్యాధులో పేర్కొనటం గమనార్హం. ఈ నేపధ్యంలో ఇప్పటికైనా ఈ వ్యవహారంపై జిల్లా కలెక్టరు స్పందించి విద్యాసంస్థ పేరుతో రావూస్ సృష్టిస్తున్న విద్యావిధ్వంస కాండకు అడ్డుకట్ట వేయాలని,ప్రస్తుత విద్యార్థులు నష్టపోకుండా చూడాలని సామాజికవాదులు కోరుతున్నారు.



అనుమతుల్లేకుండా ఎన్టీపీసీలో నడుస్తున్న రావూస్ పాఠశాల



డిఇఓ పై చర్యలనిమిత్తం అదనపు కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తున్న దినేష్

# ఆసుపత్రుల నిర్మాణ పనులు పూర్తి చేయండి

**త్వరగా పూర్తిచేసి అందుబాటులో తీసుకురావాలి**

**అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర రాజనర్సింహా**

**హైదరాబాద్:**

వైద్యాశాఖ అధికారులతో మంత్రి దామోదర రాజనర్సింహా సమీక్ష చేపట్టారు. సచివాలయంలోని తన కార్యాలయంలో వైద్య, ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా వరంగల్?లో 2100 బెడ్స్ సామర్థ్యంతో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, హైదరాబాద్?లోని అల్వాల్?లో నిర్మిస్తున్న 1200 బెడ్స్ సామర్థ్యం కలిగిన టిమ్స్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఎల్బీనగర్?లో నిర్మిస్తున్న 1000 బెడ్స్ సామర్థ్యం గల సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, సనత్ నగర్?లో నిర్మిస్తున్న 1000 బెడ్స్ సామర్థ్యం కలిగిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్?ల నిర్మాణ పనుల పురోగతితో పాటు ఎర్రమంజిల్?లోని నిమ్స్ హాస్పిటల్ 2వేల బెడ్స్ సామర్థ్యంతో నిర్మిస్తున్న విస్తరణ పనుల పురోగతిపై ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశంలో కొత్తగా నిర్మిస్తున్న ఆసుపత్రుల నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఆర్అండ్?బీ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పనుల పురోగతిపై చర్చించారు.

# రైతు సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**మొదటిపేజీ తరువాయి**

ఈ నేపథ్యంలోనే చరిత్రాత్మక నిర్ణయం వెలువడిరది. చెరకు కొనుగోలు ధర పెంపునకు ఆమోదం లభించింది. దీంతో కోట్లాది మంది రైతులకు ప్రయోజనం చేకూరనుందని మోదీ పోస్టు చేశారు. బుధవారం రాత్రి ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ చెరకు గిట్టుబాటు ధరను పెంచింది. గతంతో పోలిస్తే క్వింటాల్‌కు రూ.25 పెంచింది.దీంతో మద్దతు ధర రూ.340కు చేరింది. 2023`24తో పోలిస్తే ఇది 8శాతం అధికం. ఈ సవరించిన ధర 2024 అక్టోబరు 1 నుంచి అమల్లోకి వస్తుంది. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత కల్పించడం సహా పలు డిమాండ్లతో 'ఢిల్లీ చలో' ఆందోళనను తలపెట్టిన అన్నదాతలు ఈ నెల 13 నుంచి పంజాబ్`హరియాణా రాష్ట్రాల సరిహద్దుల్లోని శంభు, ఖనౌరీల వద్ద వేల సంఖ్యలో గుమిగూడి ఉన్న సంగతి తెలిసిందే. వారు ఢిల్లీ దిశగా తమ నిరసనను ఉద్ధృతం చేసేందుకు యత్నించారు. ఇప్పటికే నాలుగు దఫాలుగా కేంద్రం, రైతుల సంఘాల మధ్య చర్చలు జరిగినప్పటికీ పురోగతి కన్పించలేదు. ఐదో రౌండ్ చర్చలకు రైతు నేతలను కేంద్రం ఆహ్వానించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే కేంద్ర నిర్ణయం వెలువడిరది. ఇదిలావుంటే రైతుల ఆందోళనలకు చర్చలు ఒక్కటే పరిష్కారమని కేంద్ర మంత్రి అనురాగ్ ఠాకుర్ అన్నారు. వారు ఈ దేశానికి అన్నదాతలని.. వారితో చర్చించేందుకు ప్రభుత్వం ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని స్పష్టం చేశారు. యూపీఏ పాలనతో పోలిస్తే.. మోదీ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాతే రైతులకు ఎక్కువ మొత్తంలో నిధులను కేటాయించామని చెప్పారు. కేంద్ర కేబినెట్ బుధవారం రాత్రి ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైంది. అనంతరం అనురాగ్ ఠాకుర్ మీడియాతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. అన్నదాతల ఆందోళనతో ఢిల్లీ సరిహద్దు ఉద్రిక్తంగా మారిన తరుణంలో ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం. ప్రపంచవ్యాప్తంగా ఎరువుల ధరలు పెరిగినప్పటికీ.. దేశీయంగా మాత్రం ఆ ప్రభావం రైతులపై లేకుండా చూశామని ఠాకుర్ తెలిపారు. ఎరువుల సబ్సిడీ కోసం ప్రభుత్వం రూ.3 లక్షల కోట్లు విడుదల చేసిందని గుర్తుచేశారు. నానో యూరియా తీసుకొచ్చామన్నారు. యూపీఏ పదేళ్ల పాలనలో గోధుమ, వరి, నూనె గింజల మద్దతు ధర కోసం రూ.5.50 లక్షల కోట్లు వెచ్చించిందని తెలిపారు. మోదీ ప్రభుత్వం అందుకోసం రూ.18.39 లక్షల కోట్లు కేటాయించిందని చెప్పారు. పప్పు ధాన్యాల కోసం యూపీఏ రూ.1,936 కోట్లు ఇస్తే.. మోదీ సర్కార్ దాన్ని రూ.55,000 కోట్లకు పెంచిందని ఉదహరించారు. పంటల బీమా పథకం కింద రైతులకు రూ.1.54 లక్షల కోట్లు అందించినట్లు తెలిపారు. వారి సంక్షేమం కోసం ప్రత్యేకంగా ఓ మంత్రిత్వ శాఖనే ఏర్పాటు చేసినట్లు గుర్తుచేశారు. పంటలకు కనీస మద్దతు ధర (ఓ, ాఖ) సహా అన్ని అంశాలపై మరోసారి తమతో చర్చలకు రావాలని రైతులను కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి అర్జున్ ముండా ఆహ్వానించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించొద్దని వారికి విన్నవించారు. పంజాబ్, హరియాణా సరిహద్దుల్లో ఉద్యమిస్తున్న రైతుల డిమాండ్లపై విధానపరమైన నిర్ణయం తీసుకునేటప్పుడు దేశవ్యాప్తంగా ఉన్న రైతుల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుందన్నారు.

# పట్టాలపైకి మరో రెండు గ్యారెంటీలు

**మొదటిపేజీ తరువాయి**

ఈ భేటీలో మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు. వారంరోజుల్లో ఆరు గ్యారెంటీలలో మరో రెండిటిని అమలు చేస్తామని కొండగల్ లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఈ మేరకు ఫథకాల విధివిధినాలపై గురువారం రోజున కేబినేట్ సబ్ కమిటీతో సమీక్ష నిర్వహించారు . కాగా ఇప్పటికే కాంగ్రెస్ మహిళలకు బస్సులో ఫ్రీ జర్నీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ లిమిట్ రూ.10 లక్షల పెంచి పథకాలను అమలు చేస్తోంది. గ్యాస్ ఏజెన్సీలతో చర్చలు జరపాలని సీఎం సూచించారు. గృహ జ్యోతి పథకం కింద జీరో బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. 'ప్రజాపాలన దరఖాస్తుదారుల్లో అర్హులందరికీ రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలి. లబ్దిదారుడు రూ.500 చెల్లిస్తే సిలిండర్ ఇచ్చేవిధంగా అనువైన విధానాన్ని అనుసరించాలి. సబ్సిడీని ఖాతాకు బదిలీ చేయాలా? ఏజెన్సీలకు చెల్లించాలా? అనుమానాలు, అపోహలకు తావు లేకుండా గృహజ్యోతి పథకాన్ని పారదర్శకంగా అమలు చేయాలని నిర్ణయించారు. మార్చి మొదటి వారం నుంచి విద్యుత్తు బిల్లు జారీ చేసేటప్పుడు అర్హులైన వారందరికీ గృహజ్యోతి పథకం కింద జీరో బిల్లులు జారీ చేయాలి. తెల్ల రేషన్ కార్డు ఉండి, 200 యూనిట్లలోపు గృహ విద్యుత్తు వినియోగించే వారందరికీ ఈ పథకం వర్తింపజేయాలి. ప్రజా పాలన దరఖాస్తుల్లో రేషన్ కార్డు నంబరు, విద్యుత్ కనెక్షన్ నంబరు తప్పుల కారణంగా జీరో బిల్లుకు అర్హత కోల్పోయినవారు ఉంటే.. సవరించుకునే అవకాశమివ్వాలి. అలాగే ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకోని వారుంటే ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం నిరంతర పక్రియగా కొనసాగించాలని సీఎం ఆదేశించారు.

**కరెంట్ కట్ చేస్తే... సస్పెన్షనే**

రాష్ట్రంలో ఎక్కడైనా అకారణంగా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే బాధ్యులైన అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. ఇప్పుడున్న అవసరాలకు సరిపడేంత విద్యుత్తును ప్రభుత్వం సరఫరా చేస్తోందని, ప్రభుత్వం తరపున ఎక్కడా విద్యుత్తు కోతలను విధించటం లేదని సీఎం స్పష్టం చేశారు. గతంతో పోలిస్తే రాష్ట్రంలో విద్యుత్తు సరఫరా పెరిగిందని చెప్పారు. ఇటీవల పలుచోట్ల విద్యుత్తు సరఫరా నిలిపేసిన సంఘటనలపై ముఖ్యమంత్రి విద్యుత్తుశాఖ అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొందరు అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారంటూ మండిపడ్డారు. ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు, విద్యుత్తుపై దుష్ప్రచారం చేసేందుకు కొందరు కుట్రలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని అన్నారు. అటువంటి అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం హెచ్చరించారు. గతంతో పోల్చితే విద్యుత్ సరఫరా పెంచినప్పటికీ, కోతలు పెడుతున్నారంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాల్సిన బాధ్యత మీదేనని విద్యుత్తు శాఖ అధికారులను ముఖ్యమంత్రి అప్రమత్తం చేశారు. సచివాలయంలో గృహజ్యోతి, రూ.500కే సిలిండర్ పథకాలపై సమీక్షకు ముందు ముఖ్యమంత్రి విద్యుత్ కోతలపై సాగుతున్న ప్రచారంపై అధికారులను ప్రశ్నించారు. గతేడాదితో పోల్చితే గత రెండు నెలల్లో విద్యుత్ సరఫరా ఎక్కువగా చేసినట్లు ట్రాన్స్ కో, జెన్ కో సీఎండీ రిజ్వీ సమాధాన మిచ్చారు. ఇటీవల రాష్ట్రంలో మూడు సబ్ స్టేషన్ల పరిధిలో కొంత సేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిందని తెలిపారు. దానికి కారణాలు ఏమిటని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. సబ్ స్టేషన్లలో లోడ్ హెచ్చుతగ్గులను డీఈలు సరి చూసుకుంటూ ఉండాలని, అలా చూసుకోకపోవడంతో సమస్య తలెత్తిందని అధికారులు తెలియజేశారు. నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా వ్యవహరించే అధికారులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏవైనా మరమ్మతులు, ఇతర అంశాలకు సరఫరా నిలిపివేయాల్సి వస్తే ముందుగానే ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని వినియోగదారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో నియమితులైన కొందరు క్షేత్రస్థాయి సిబ్బంది అత్యుత్సాహంతో ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చేందుకు ఉద్దేశ్యపూర్వకంగా కోతలు పెడుతున్నారనే సమాచారం తమకు ఉందని సీఎం హెచ్చరించారు. ఎక్కడైనా అయిదు నిమిషాలకు మించి విద్యుత్ సరఫరా నిలిచిపోతే అందుకు గల కారణాలపై వెంటనే సమీక్షించుకోవాలని చెప్పారు. సాంకేతిక, ప్రకృతిపరమైన కారణాలు మినహా ఉద్దేశపూర్వకంగా ఎవరైనా కోతలకు కారణమైతే వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ాష్ట్రంలో డిమాండ్ కు అనుగుణంగా సరిపడేంత విద్యుత్తును అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. విద్యుత్తు అవసరం ఎక్కువగా ఉండే ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ మాసాల్లో పీక్ సీజన్ కు సరిపడేంత విద్యుత్తును అందించే కార్యాచరణను ఇప్పటికే సిద్ధం చేసుకుంది. ఫిబ్రవరిలో ఒకటో తేదీ నుంచి 13వ తేదీ వరకు రోజుకు 264.95 మిలియన్ యూనిట్ల విద్యుత్తు సరఫరా అయింది. గత ఏడాది అదే వ్యవధిలో 242.44 మిలియన్ యూనిట్లు మాత్రమే సరఫరా జరిగింది. నిరుడు జనవరిలో 230.54 మిలియన్ యూనిట్లు సరఫరా కాగా, ఈ ఏడాది జనవరిలో అంతకంటే ఎక్కువగా 243.12 మిలియన్ యూనిట్లు సరఫరా అయింది.



# కమలానికి కమల్‌నాథ్ అవసరం లేదు

**- మధ్యప్రదేశ్ బిజెపినేత కైలాశ్ విజయ్**

**భోపాల్:** మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్ భాజపాలో చేరతారని జోరుగా ప్రచారం జరిగిన నేపథ్యంలో ఆయన కాంగ్రెస్‌లోనే కొనసాగనున్నట్లు పార్టీ ఇప్పటికే ప్రకటించింది. ఈ క్రమంలోనే రాష్ట్ర భాజపా నేత కైలాష్ విజయ్ వర్గీయ స్పందిస్తూ ఆయన అవసరం కాషాయ పార్టీకి లేదన్నారు. ఈ మేరకు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విమర్శలు గుప్పించారు. భాజపాకు కమల్‌నాథ్ అవసరం లేదని నేను ఎప్పుడో చెప్పా. అందుకే ఆయన కోసం పార్టీ తలుపు మూసే ఉంటాయని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ సీనియర్ నేత కమల్‌నాథ్.. ఆయన కుమారుడు, ఎంపీ నకుల్‌నాథ్ త్వరలో భాజపాలో చేరనున్నారనే ప్రచారం సాగింది. నకుల్ తన అన్ని సోషల్ మీడియా ఖాతాల బయోల్లో 'కాంగ్రెస్' అనే పదాన్ని తొలగించడం ఈ ఊహాగానాలకు మరింత ఊతమిచ్చింది. కాంగ్రెస్ నేతలకు తమ పార్టీ తలుపులు తెరిచే ఉన్నాయంటూ భాజపా రాష్ట్ర అధ్యక్షుడు వీడీ శర్మ వ్యాఖ్యలు చేసిన మరుసటిరోజే ఈ పరిణామాలు చోటుచేసుకోవడం చర్చనీయాంశంగా మారింది. ఇటీవల మధ్యప్రదేశ్‌లో జరిగిన ఓ సమావేశంలో ఈ వార్తలపై కాంగ్రెస్ స్పష్టతనిచ్చింది. కమల్‌నాథ్ హస్తం పార్టీలోనే కొనసాగుతారని రాష్ట్ర వ్యవహారాల బాధ్యుడు భన్వర్ జితేంద్ర సింగ్ పేర్కొన్నారు. ఇదంతా భాజపా చేస్తోన్న కుట్రని ఆయన ఆరోపించారు. తాజాగా కమల్‌నాథ్‌పై విజయ్ వర్గీయ ఈ వ్యాఖ్యలు చేశారు.


# ఏడోసారి కేజ్రీవాల్‌కు ఈడీ నోటీసులు

**న్యూఢిల్లీ:** ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ కు ఈడీ మరోసారి నోటీసులు ఇచ్చింది. మద్య కుంభకోణం కేసులో ఏడోసారి సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి 26న విచారణకు రావాలని ఆ నోటీసుల్లో పేర్కొంది. ఇప్పటికే అరవింద్ కేజ్రీవాల్ కు 6సార్లు ఈడీ నోటీసులు ఇచ్చింది. అయినా సరే ఢల్లీసీఎం విచారణకు వెళ్లలేదు. ఇటీవల ఆరోసారి ఈడీ నోటీసులు ఇచ్చిన సమయంలో ఢల్లీ సీఎం స్పందించలేదు. ఈడీ విచారణకు హాజరుకాలేదు. మాజీ గవర్నర్ సత్యపాల్ ఇంటిపై సీబీఐ దాడులు.. మనీలాండరింగ్ కేసులో విచారణకు ఢల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ హాజరుకాకపోవడం ఈడీ కోర్టుకు వెళ్లింది. ఈడీ ఫిర్యాదుతో ఇటీవల న్యాయస్థానం నోటీసులు జారీ చేసింది. ఈ సమయంలో కోర్టు విచారణకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరయ్యారు. ఢల్లీ అసెంబ్లీలో విశ్వాస పరీక్ష ఉందని ఆ రోజు న్యాయస్థానానికి అరవింద్ కేజ్రీవాల్ తెలిపారు. అందువల్ల వ్యక్తిగతంగా హాజరుకావడానికి మినహాయింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఆ తర్వాత విచారణకు తప్పకుండా వస్తానని తెలిపారు.

# గద్దెలపై కొలువుదీరిన వనదేవతలు

**మొదటిపేజీ తరువాయి**

కాగా.. ఇప్పటికే సారమ్మను ఆదివాసీ పూజారులు కొమ్మ బూరలు ఊదుతూ, డోలు వాయిద్యాలతో తీసుకువచ్చి మేడారంలోని గద్దెపై ప్రతిష్టించారు. పగిడిద్దరాజు, గోవిందరాజులు కూడా గద్దెలపై కొలువుదీరారు. చివరగా సమక్క రాకతో జాతరలో కీలక ఘట్టం మొదలయ్యింది. సమక్క గద్దెపైకి చేరడంతో భక్తుల సంఖ్య భారీగా పెరిగే అవకాశం ఉంది. నాలుగు రోజుల పాటు జరిగే మేడారం మహా జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. రెండేళ్లకు ఒకసారి జరిగే మేడారం మహా జాతరకు దేశం నలుమూలల నుంచి భక్తులు విచ్చేస్తుండటంతో మేడారం భక్తజన సంద్రంగా మారింది. జంపన్నవాగులో పుణ్య స్నానాలు ఆచరించి అమ్మవార్ల గద్దెలను భక్తులు దర్శించుకుంటున్నారు. ఇసుకేస్తే రాలనంతగా మేడారం ప్రాంగణం జనంతో నిండిపోయింది. గద్దెల దగ్గర భక్తుల రద్దీ అనూహ్యంగా పెరిగిపోయింది. మేడారం పరిసర ప్రాంతాలు గూడారాలతో పరుచుకున్నాయి. పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజు ఇప్పటికే చేరుకోగా.. సారలమ్మ రాకతో మేడారం దేవనగరిగా మారిపోయింది. కన్నెపల్లి కల్పవల్లి పాదస్పర్శతో మహాజాతర తొలిఘట్టం ప్రారంభమైంది. రెండేండ్ల ఎదురుచూపుల తర్వాత సమ్మక్క,సారలమ్మ బుధవారం గద్దెలకు చేరుకోవడంతో మేడారం భక్తిపారవశ్యంతో ఊగిపోయింది. కన్నెపల్లి` మేడారం దారంతా భక్తజనం ప్రణమిల్లింది. జంపన్నవాగు జనసందోహంతో పరవళ్లు తొక్కింది. తల్లి సమ్మక్కను చిలుకలగుట్ట నుంచి గద్దెపైకి స్వాగతించేందుకు మేడారం ఒళ్లంత కండ్లు చేసుకొని పులకించింది. మేడారం మహా జాతరలో తొలి ఘట్టం బుధవారం నిర్విఘ్నంగా పరిపూర్ణమైంది. కన్నెపల్లి నుంచి తరలివచ్చిన సారలమ్మ బుధవారం అర్ధరాత్రి గద్దెను అలంకరించింది. పూనుగొండ్ల నుంచి పగిడిద్దరాజు, కొండాయి నుంచి గోవిందరాజు తరలివచ్చి మేడారం గుడి వద్ద సారలమ్మకు స్వాగతం పలికారు. సారలమ్మను కనులారా దర్శించుకునేందుకు తెల్లవారుజాము నుంచే కన్నెపల్లికి భక్తజనం పోటెత్తింది. సారలమ్మను తోడ్కొని వచ్చే ప్రధాన వడ్డె (పూజారి) కాక సారయ్య సహా ఆయనను అనుసరించే ఇతర వడ్డెలు గుడిలో ప్రత్యేక పూజలు చేశారు. ఛత్తీస్‌గఢ్, బీజాపూర్, మహారాష్ట్రలోని సిరోంచ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన ఆదివాసీ, కోయ గిరిజనుల పూజా విన్యాసాలతో కన్నెపల్లి మార్మోగింది. పూజల తరువాత కన్నెపల్లి నుంచి 16 మంది ఆడబిడ్డలు సంప్రదాయం ప్రకారం డోలి విన్యాసాలతో తరలివచ్చి తల్లీబిడ్డలైన సమ్మక్క`సారలమ్మ కొలువుదీరే గద్దెలపై ముగ్గులు పెట్టి కంకవనానికి కంకణాలు కట్టారు. మధ్యాహ్నం 3 గంటల నుంచే కన్నెపల్లి సారలమ్మ గుడి వద్ద డోలి విన్యాసాలు, తుడుందెబ్బ, ఆదివాసీ విద్యార్థి పరిషత్, సారలమ్మ యువజన సంఘం బృందాల సారథ్యంలో కళా ప్రదర్శనలు కొనసాగాయి. అదే సమయంలో సారలమ్మ ప్రధాన పూజారి కాక సారయ్య సహా ఇతర పూజారులు సారలమ్మ గుడిలో వారి ఆచార సంప్రదాయాలను ఆచరించారు. జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు కన్నెపల్లి సారలమ్మ గుడి నుంచి మేడారంలోని గద్దెల వరకు తోడ్కొని బయల్దేరారు. కన్నెపల్లిలో ఇల్లిల్లూ తమ ఇంటి ఆడబిడ్డకు నీళ్లారగించి, చీరెసారె పెట్టి, కొబ్బరికాయలు కొడుతూ మంగళహారతులు పట్టారు. అక్కడినుంచి జంపన్న వాగుకు చేరుకోగా.. జంపన్న తన అక్క సారలమ్మ కాళ్లకడిగి మేడారానికి సాగనంపారు. జంపన్నవాగు నుంచి బయల్దేరిన సారలమ్మ మేడారంలోని సమ్మక్క గుడికి చేరుకోగా.. అక్కడ పగిడిద్దరాజు, గోవిందరాజుల వ్డడెలు ఘనస్వాగతం పలికారు. అక్కడ ముగ్గురు దేవతల ప్రతినిధులు వారి వారి సంప్రదాయం ప్రకారం ప్రత్యేక పూజలు చేశారు. సమ్మక్క కూడా చేరుకోవడంతో ఇక ప్రధాన ఘట్టంలో చివరి అంకం కూడా ముగిసింది. సమ్మక్క గద్దెకు చేరిందన్న వార్తతో జాతర ప్రాంగణం నుంచి భక్తులు తండోపతండాలుగా పరుగులు తీశారు. ఆదివాసీ సంప్రదాయాల ప్రకారం అత్యంత నియమ నిష్ఠలతో పూజారులు అమ్మవార్లను గద్దెలపైకి చేర్చారు. కన్నెపల్లి నుంచి మేడారానికి దాదాపు మూడు కిలోమీటర్ల పొడవునా దారికి ఇరువైపులా జనం పోటెత్తారు. శివాలూగె శివసత్తుల పూనకాలతో జాతర మార్మోగింది. ఎదురుకోళ్లు సమర్పిస్తూ, ఒడిబియ్యం చల్లుతూ, కొబ్బరికాయలు కొడుతూ జనం సమ్మక్క,సారలమ్మకు నీరాజనం పలికారు. ఆదివాసీ సంప్రదాయ విన్యాసాలతో డోలి మోతలు, కొమ్ము బూరల నాదాలతో దద్దరిల్లాయి. మేడారం జాతరలో అత్యంత ఉద్విగ్నతకు లోనయ్యే ఘట్టం సమ్మక్క ఆగమనం. గురువారం చిలుకలగుట్ట నుంచి సమ్మక్క తల్లి రావడంతో భక్తుల మొక్కులు అందుకుంటున్నది. సమ్మక్క ప్రధాన పూజారి కొక్కెర కృష్ణయ్య సమ్మక్క తల్లిని గద్దెలపై ప్రతిష్టించారు.



నినాదం
శుక్రవారం | తెలంగాణ
23-2- 2024
www.ninadam.co.in

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలి

### సెక్టార్ అధికారులు ప్రతీ పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించాలి - జిల్లా ఎన్నికల అధికారి,జిల్లాకలెక్టర్ క్రాంతి వల్లూరు



**సంగారెడ్డి ప్రతినిధి, ఫిబ్రవరి 22( నినాదం న్యూస్):** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.రానున్న పార్లమెంట్ ఎన్నికల లో ఎన్నికల ప్రవర్తన నియమాల్ని పగడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరి అన్నారు. గురువారం ఆమె కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై మొదటి శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. మెదక్ , జహీరాబాద్ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన సెక్టార్ అధికారులు , పిఓ లకు ,ఏపిఓ ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలెన్స్ , వీడియో సర్వెలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ లో భాగంగా ఎన్నికల మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, వివిధ బృందాలకు కేటాయించిన విధులు, నియమ నిబంధనలను తు.చ. తప్పక పాటిస్తూ క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ, ఉన్నతాధికారులకు తగిన సమాచారం అందించాలని చెప్పారు.ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో జిల్లా స్థాయి నోడల్ అధికారులను సంప్రదించాలని అన్నారు. ఎన్నికలు ఎన్నిసార్లు నిర్వహించిన కొత్తగా ఉంటుందని, ఎన్నికల నియమావళి ఆధారంగా ఎన్నికలు నిర్వహించవలసి ఉంటుందని ఆమె తెలిపారు. గతంలో నిర్వహించిన విధంగానే ఎటువంటి సమస్య లేకుండా ఎన్నికలు పగడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రక్రియ వలరబుల్ మ్యాపింగ్ ద్వారా సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించడంతో ఎన్నికల విధులు మొదలుపెట్టాలని, సెక్టార్ అధికారులను ఆదేశించారు. ఆయా గ్రామాలలోని పోలింగ్ కేంద్రాల పరిధిలోని పెద్దలతో సమావేశం నిర్వహించి ఓటర్లు ఎటువంటు ప్రలోభాలకు లొంగకుండా అమూల్యమైన ఓటును వినియోగించుకునేలా అవగాహనా సదస్సులు ఏర్పాటుచేయా లన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి లో భాగంగా ఎన్నికల సంఘం సూచించిన యాప్ లు, ఆన్లైన్ విధానం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని, కోడ్ అమలులోకి రాగానే నిర్వహించే విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలులో భాగంగా మద్యం, డబ్బు అక్రమ పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు మాదిరిగానే పార్లమెంటు ఎన్నికలను సైతం సమర్థవంతంగా పూర్తి చేయుటకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి /కలెక్టర్ క్రాంతి వల్లూరు పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి, విధులు, ఏర్పాట్లు, తదితర విషయాలపై జిల్లా స్థాయి ట్రైనర్ కృష్ణ అధికారులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (ఎల్ బి ) చంద్రశేఖర్ , డి ఎమ్ డెబ్ల్యు ఓ దేవుజా , ఆర్డీవోలు రవీందర్ రెడ్డి , వెంకటేశ్వర్లు , రాజు, పాండు ఎంసిసీ తాసిల్దారులు, ఎంపీడీవోలు, వివిధ టీముల అధికారులు, వ్యయ పరిశీలకులు, పాల్గొన్నారు.



## హర్యానా పోలీసులపై హత్యా నేరం కేసు నమోదు చేయాలి

### - ఈ కాల్పులపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచారణ జరిపించాలి
### - పైడిపల్లి రాజు జిల్లా సహాయ కార్యదర్శి



**కరీంనగర్, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** ఫిబ్రవరి 20న సాయంత్రం సుమారు 7 గంటల ప్రాంతంలో హర్యానా పంజాబ్ సరిహద్దుల్లో హర్యానాకు చెందిన పోలీసులు ఫాసిస్ట్ అంతక స్వభావంతో అత్యంత కరకషంగా జరిపిన కాల్పులలో పంజాబ్ రాష్ట్రానికి చెందిన బటిండా జిల్లాలోని బాలన్ గ్రామానికి చెందిన 24 సంవత్సరాల యువకుడు శుభ కరన్ సింగ్ మరణించాడు, ఈ నరాంతక దాడిని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజు తీవ్రంగా ఖండించారు. బరితెగించి కాల్పులకు తెగబడిన సంబంధిత హర్యానా పోలీసుల ను వెంటనే హత్యా నేరం కింద అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తుంది, ఈ కాల్పుల సంఘటనపై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జి చేత సమగ్ర విచారణ జరిపించాలని కూడా డిమాండ్ చేస్తుంది. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం రైతుల పండించిన పంటకు ఎం, ఎస్ , పి అంటే రైతులు పండించిన పంటలన్నింటికీ కనీస మద్దతు ధర ఉత్పత్తి వ్యయంపై ఒకటిన్నర రేట్లు చెల్లించాలని రుణ విమోచన చట్టం తీసుకురావాలని విద్యుత్ సవరణ బిల్లు ద్వారా విద్యుత్తు రంగ ప్రైవేటీకరణను నిలుపుదల చేయాలని కౌలు రైతులకు తగిన రక్షణ కల్పించాలని మూడు వ్యవసాయ సాగు చట్టాలను బేసిక్ గా ఉపసంహరించుకోవాలని ఢిల్లీ కేంద్రంగా సాగిన చారిత్రాత్మకమైన రైతాంగ పోరాటం మరణించిన 750 మంది రైతు కుటుంబాలకు నష్టపరిహారం చెల్లించాలని తదితర పరిష్కారం కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై అమనూషంగా కాల్పులు చేయడం నరేంద్ర మోడీ ప్రభుత్వ కార్పోరేట్ మతతత్వ విధానాలకు నిదర్శనమని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అభిప్రాయపడుతుంది.ఢిల్లీ కేంద్రంగా సాగిన రైతాంగ పోరాటం సందర్భంగా మూడు నెలల సాగు చట్టాల ఉపసహరణకు రైతుల పంటలకు ఎం , ఎస్, పి, ఇస్తామన్నా నరేంద్ర మోడీ రాతపూర్వక హామీని అమలు చెయ్యని కారణంగా తిరిగి ఉద్యమ బాట పట్టిన రైతుల న్యాయ మైన ఈ డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి నిర్బంధం ద్వారా అణిచివేత ద్వారా ఉద్యమాన్ని ఆపాలను కోవడం ఫాసిస్ట్ ఆలోచన తప్ప వేరే కాదని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం పేర్కొన్నది. శాంతియుతంగా ఆందోళన చేస్తున్న రైతులపై హర్యానా పోలీసులు జరిపిన కాల్పులను ఖండించవలసిందిగా ప్రజలను ప్రజాస్వామిక వాదులను మేధావులను పైడిపల్లి రాజు ఒక ప్రకటనలో కోరారు.

### మంత్రి ధర్మానపై ఎన్నికల
## సంఘానికి ఫిర్యాదు

**అమరావతి:** మంత్రి ధర్మాన ప్రసాదరావుపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసింది తెలుగుదేశం పార్టీ.. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో పాల్గొనవచ్చు అంటూ మంత్రి ధర్మాన చేసిన వ్యాఖ్యలపై అభ్యంతరం వ్యక్తం చేస్తున్న టీడీపీ.. ఎన్నికల సంఘానికి లేఖ ద్వారా ఫిర్యాదు చేసింది.. వాలంటీర్లు ఎన్నికల విధుల్లో ఉండరాదని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని.. ఎన్నికల సంఘం ఆదేశాలను అధికార పార్టీకి చెందిన నాయకులు యధేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారంటూ ఎన్నికల సంఘానికి రాసిన లేఖలో పేర్కొన్నారు టీడీపీ ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు.. ప్రభుత్వానికి అనుకూలంగా వాలంటీర్లు ప్రచారం చేయాలని మంత్రులే బహిరంగంగా చెబుతున్నారని.. వృద్ధులు, వికలాంగుల పోస్టల్ బ్యాలెట్ దరఖాస్తుల్లో వాలంటీర్ల ప్రమేయం లేకుండా ఎన్నికల సిబ్బందికి ఆదేశాలివ్వాలని ఈసీకి లేఖ ద్వారా విజ్ఞప్తి చేశారు.. వాలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని సీఈవో, డీఈవో, ఆర్వోలకు ఈసీ స్పష్టం చేయాలి.. మంత్రి ధర్మాన ప్రసాదరావుపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేఖలో ఎన్నికల సంఘాన్ని కోరారు అచ్చెన్నాయుడు.కాగా, శ్రీకాకుళం జిల్లాలో వాలంటీర్ సేవలకు పురస్కారాల ప్రదానోత్సవంలో కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి ధర్మాన ప్రసాదరావు.. వాలంటీర్ కూడా మీకు ఇష్టమైన వారికి ఓటు వేయాలని చెప్పే హక్కు ఉంది. ఏ ప్రభుత్వం కన్నీరు తుడిసిందో , ఏ ప్రభుత్వం ఆకలి తీర్చిందో చెప్పాలి అని పిలుపునిచ్చారు. ఇక, ఏ వృద్దుడు ఇతర పార్టీలకు ఓటు వేయరన్న ఆయన.. వృద్ధులకు పోస్టల్ బ్యాలెట్ ఉంది, దానిని వినియోగించమని చెప్పండి. మీరే దగ్గరుండి పోస్టల్ బ్యాలెట్ అప్లై చేయండి అని సూచించారు. వాలంటీర్ కి సర్వీస్ రూల్స్ ఏం లేవని వ్యాఖ్యానించారు. అవసరం అయితే వాలంటీర్ ఏజెంట్ గా కూర్చోవలసి ఉంటుందన్నారు ధర్మాన. ఏరకమైన ప్రతిఫలం ఆశించని వ్యక్తులు వాలంటీర్లు అని అభివర్ణించిన ఆయన.. ఏ వృత్తి అయినా పదిమంది గుర్తిస్తేనే సంతృప్తి లభిస్తుందన్నారు. అయితే, ధర్మాన కామెంట్లపై సీరియస్‌గా రియాక్ట్ అయిన టీడీపీ.. ఆ వ్యవహారాన్ని ఈసీ దృష్టికి తీసుకెళ్లింది.

## అన్ని పార్లమెంట్, అసెంబ్లీలో పోటీకి సిద్ధంగా ఉన్నాం

### బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ఎన్నికల సమయంలో.. వైసీపీ సింగిల్‌గానే పోటీకి రెడీ అవుతుండగా.. టీడీపీ-జనసేన-బీజేపీ కలిసి వెళ్లే దిశగా చర్చలు సాగుతున్నాయి.. అయితే, పొత్తుల విషయం ఏ రకంగా ఉన్నా బీజేపీ కార్యకర్తలు ఎన్నికలకు సన్నద్ధంగా ఉన్నారు అని తెలిపారు బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి.. ఏలూరులో మీడియాతో మాట్లాడిన ఆమె.. కేంద్రం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్నట్టు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. "ప్రజాపోరు యాత్ర" ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేల వైఫల్యాలను ప్రజలకు వివరిస్తాం అని ప్రకటించారు. మద్యపాన నిషేదం, రైతులకు జరుగుతున్న అన్యాయంపై పోరాటాలు చేస్తాం అన్నారు. రాష్ట్రంలో ఉన్న అన్ని పార్లమెంట్లలను ఐదు క్లస్టర్ గా విభజించి బూత్ స్థాయి కార్యకర్తలకు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ దిశా నిర్దేశం చేస్తారని వివరించారు.. ఇక, అన్ని పార్లమెంట్, అసెంబ్లీలో బీజేపీలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉంది.. పొత్తుల విషయం కేంద్ర నాయకత్వం చూసుకుంటుందని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు పురంధేశ్వరి.మరోవైపు.. ఐపీఎస్, ఐఏఎస్ అధికారులపై బీజేపీ ఏపీ చీఫ్ పురందేశ్వరి సీరియస్ కామెంట్లు చేశారు. ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు దేశం పట్ల, ప్రజల పట్ల అంకిత భావంతో పని చేయాలన్నారు. ఓ రాజకీయ పార్టీకో.. పొలిటికల్ లీడర్లకు అధికారులు అనుకూలంగా ఉండకూడదని ఆమె వ్యాఖ్యానించారు. ఎన్నికల అధికారులుగా ఉన్న వాళ్లు బాధ్యతతో వ్యవహరించాలని, అధికారులు ప్రజల పట్ల బాధ్యతతో ఉండాలి కానీ.. పార్టీ పట్ల కాదనే విషయాన్ని అధికారులు గుర్తించాలన్నారు పురందేశ్వరి. తప్పులు చేసే అధికారులు తీరు మార్చుకోకుంటే కేంద్రానికి ఫిర్యాదులు చేస్తామని, ఏపీలో దొంగ ఓట్ల అంశం ఆందోళన కలిగిస్తోందన్నారు. ఇప్పటికే దొంగ ఓట్ల వ్యవహారం కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశామని, మా ఫిర్యాదుతోనే ఐఏఎస్ అధికారి గిరీషా సహా ఇతర అధికారులను సస్పెండ్ చేశారని గుర్తుచేశారు. వైసీపీ నేతలు %--% అధికారులు కుమ్మక్కై ఓటర్ల జాబితాలో అవకతవలు చేస్తున్నారని, క్రిమినల్ మైండ్ ఉన్న వాళ్లే ఇంత పెద్ద ఎత్తున ఓటర్ల జాబితాలో అవకతవకలు చేయగలరన్నారు అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు పురంధేశ్వరి.

## ఒంగోలును నేడు సిఎం వైఎస్ జగన్ పర్యటన

### 25 వేల మందికి ఇళ్ల పట్టాల పంపిణీకి శ్రీకారం



**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నేడు ప్రకాశం జిల్లా ఒంగోలులో పర్యటించనున్నారు.. ఒంగోలు నగరంలో 25 వేల మందికి ఇళ్ల పట్టాలను పంపిణీ చేయనున్నారు సీఎం జగన్.. ఇక, ఒంగోలు పర్యటన కోసం.. రేపు ఉదయం 9.40 గంటలకు తాడేపల్లిలోని తన నివాసం నుంచి హెలికాప్టర్‌లో బయల్దేరనున్న ఆయన.. ఉదయం 10.20 గంటలకు ఒంగోలులోని అగ్రహారం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్దకు చేరుకుంటారు. 10.30 ఒంగోలు తాగునీటి ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తారు. 11.25 నుంచి 12.25 వరకు సీఎం జగన్ ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తిరిగి మధ్యాహ్నం 12.45 గంటలకు తాడేపల్లికి తిరుగు ప్రయాణం అవుతారు.. ఒంగోలు ఎమ్మెల్యే, మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సీఎం వైఎస్ జగన్ చేతుల మీదుగా 25 వేల మంది పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేస్తారు. గత కొద్ది కాలంగా పెండింగ్ పడుతూ వస్తున్న ఒంగోలు పేదలకు ఇళ్లపట్టాల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పూర్తిచేశారు. ప్రభుత్వం తొలివిడత 70 కోట్ల నగదును విడుదల చేసింది.. అయితే, ఆ తర్వాత రెండవ విడత నగదు విడుదలలో జాప్యం జరగటంతో ఒంగోలులో వైసీపీ పట్టాలు ఇవ్వలేదని పెద్దఎత్తున టీడీపీ విమర్శలకు దిగింది.. దీంతో సీరియస్ గా తీసుకున్న బాలినేని.. పలుమార్లు సీఎం జగన్ ను కలసి పరిస్థితి తీవ్రతను వివరించారు.. 25 వేల మందికి పట్టాలు పంపిణీ చేయలేక పోతే రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయనని కూడా ప్రకటించారు.. దీంతో సీఎం జగన్ పట్టాల పంపిణీకి గ్రీన్ సిగ్నల్ ఇవ్వటంతో ప్రభుత్వం ఒంగోలులో పేదలకు పట్టాలు పంపిణీ చే సేందుకు అవసరమైన భూ సేకరణకు, లే అవుట్‌లో అభివృద్ధి పనులకు ప్రభుత్వం 231 కోట్లు మంజూరు చేసింది.గతంలో చెప్పినట్టుగానే ఇప్పటికే పేదలకు పంపిణీ చేసేందుకు పట్టాలను కూడా సిద్దం చేశారు. సీఎం జగన్ చేతులు మీదుగా ఒంగోలులో అర్హులైన ప్రజలందరికి ఇళ్ల పట్టాలు అందించనున్నారు. మరోవైపు ఒంగోలు ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు 350 కోట్ల రూపాయల ప్రాజెక్టును కూడా సీఎం జగన్ శంకుస్థాపన చేయనున్న నేపథ్యంలో నగర ప్రజల దాహార్తి కూడా తీరనుంది.. ప్రాజెక్టు పూర్తయితే ఒంగోలు ప్రజలకు ప్రతీరోజు తాగునీరు అందించే అవకాశం ఉంది.. సీఎం జగన్ పర్యటనకు సంబంధించి ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అధికార యంత్రాంగం పర్యటన ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.. భారీ ఎత్తున ప్రజలు కార్యక్రమానికి హాజరయ్యేలా ప్రణాళికలు రూపొందించారు. పోలీసులు సీఎం పర్యటన సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

## మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతిపక్షాల మనుగడ కష్టమే

### సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు

**అమరావతి:** మళ్ళీ బీజేపీ అధికారంలోకి వస్తే ప్రతిపక్షాల మనుగడ కష్టమేనని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీవీ రాఘవులు ఆరోపించారు. 370 సీట్లు గెలుస్తాం అని బీజేపీ స్పష్టంగా చెప్తోంది%ా% జమ్మూ కాశ్మీర్ 370 ఆర్టికల్ కాబట్టి బీజేపీ అలా అంటుందని విమర్శించారు. జమ్మూ కాశ్మీర్‌ను విభజించి ముక్కలు చేశామని బీజేపీ గొప్పగా చెప్పుకుంటుంది.. లౌకికవాదం, ప్రజాస్వామ్యం, విదేశీ సంస్థలకు దేశాన్ని అమ్మడం గొప్ప విజయంగా బీజేపీ భావిస్తోందని దుయ్యబట్టారు. బీజేపీ రాజ్యాంగాన్ని ఖూనీ చెయ్యడం కూడా గొప్ప విజయమే అంటుందని విమర్శించారు. 146 మంది ఎంపీలను పార్లమెంట్ నుంచి గెంటేసి, 19 బిల్లులను బీజేపీ ఆమోదం తెలిపిందని అన్నారు.ప్రజలు స్వేచ్ఛగా జీవించే హక్కును అరించివేసింది బీజేపీనని పేర్కొన్నారు. మీడియా స్వేచ్ఛను ఇప్పటికే అణిచివేస్తున్నారు.. కొత్తగా మరో యాక్ట్ తెస్తున్నారని అన్నారు. ఎలక్షన్ కమిషన్ లో చాలా లోపాలు ఉన్నాయి%ా% ఈసీ స్వయంప్రతిపత్తిని తీసివేసే కుట్ర చేస్తున్నారని బీవీ రాఘవులు మండిపడ్డారు. బీజేపీకి వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనేది ఒక నాటకం అయింది.. ఎన్నికల ఖర్చు తగ్గించాలని హిట్లర్ చెప్పిన మాటలను బీజేపీ ఆచరణలో అమలు చేసే కుట్ర చేస్తోందని అన్నారు. నిరంకుశ, నియంత, అధ్యక్ష తరహా పాలన జరిపేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు.ప్రపంచం అంతా తిరిగి అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు.. వన్ ఎలక్షన్ ను అంబేద్కర్ వ్యతిరేకించారని అన్నారు. అమెరికా లాంటి దేశంలో సమాఖ్య స్ఫూర్తి ఉంది అందుకే అభివృద్ధిలో ముందుందని బీవీ రాఘవులు తెలిపారు. ప్రస్తుతం దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని డబ్బు శాసిస్తుంది.. ఎన్నికల బాండ్స్ ను ఆనాడే సీపీఎం వ్యతిరేకించింది.. ఇపుడు సుప్రీంకోర్టు చెప్పిందని పేర్కొన్నారు. ఎలక్ట్రోరల్ బాండ్స్ కు తాము వ్యతిరేకం%ా% సీపీఎం ఇప్పటికీ బాండ్స్ తీసుకోలేదని చెప్పారు. దేశాన్ని ఎలక్షన్ బజార్ గా చేసింది బీజేపీనని దుయ్యబట్టారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం

### కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి ఎం పరమేశ్వర్ రెడ్డి



**కాప్రా, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్)** నాచారం డివిజన్ పరిధిలోని ఎరుకల బస్తీ కాలనీకి చెందిన సి మైసమ్మ కుమార్తె సి జ్యోతి అనారోగ్య సమస్యతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స చేపించాలని నాచారం కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు బండారం శ్రీకాంత్ గౌడ్ కు తెలియజేశారు. అత్యవసర చికిత్స నిమిత్తం సీఎం సహా య నిధి పథకం కింద ఎల్ఓసి ద్వారా రూ.1 లక్ష 60 వేల రూపాయలను మంజూరు చేయించి గురు వారం ఎల్ఓసి పత్రాన్ని వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి ఎం పరమేశ్వర్ రెడ్డి చేతులమీదుగ వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిది నిరు పేదలకు వరం లాంటిదని, అనారోగ్యం తో బాధపడుతున్న ప్రతి ఒక్కరు ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో నాచారం డివిజన్ బండారం శ్రీకాంత్ గౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ నూతనకంటి రాజు, జనరల్ సెక్రటరీ వర్కలా మహేష్ యాదవ్, అబ్రహం, గద్ద క్రాంతి, శ్రీనివాస్ రెడ్డి, మునీర్, ప్రవీణ్ చారి, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## వానరులకు ఆహారం అందించిన వాట్సఅప్ గ్రూప్ సభ్యులు



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** సేవ్ మంకీస్ ఫీడ్ మంకీస్ అనే నినాదంతో మల్కాజ్గిరి నియోజకవర్గానికి చెందిన మానవసేవే మాధవసేవ వాట్సాప్ గ్రూప్ ద్వారా గత 68 నేలల నుండి నర్సాపూర్ అడవిలో ఉన్న వానరులకు ప్రతినెల ఒక రోజు గ్రూప్ సభ్యుల సహకారంతో ఆహారం అందిస్తున్నారు.కార్యక్రమంలో భాగంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు,గ్రూప్ సభ్యులు మహమ్మద్ అలీ ఖాన్,ఫణి కుమార్,వెంకట్ రమణ, రవికుమార్, అయ్యంగార్ బేకరీ చిన్న, ల సహకారంతో సోమవారం మల్కాజిగిరి నుండి నర్సాపూర్ అడవికి వెళ్లి వానరులకు అరటి పండ్లు, బ్రెడ్, ఆహారంగా అందించడం జరిగింది.ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు మాట్లాడుతూ నర్సాపూర్ అడవుల్లో వానరులకు ఆహారం అందక పల్లెలు పట్టణాలు వైపు వచ్చి వాటి ప్రాణాలు కల్పోతున్నాయని,అది నివారించడానికి గత 68 నేలల నుండి ఒక యజ్ఞాంల గ్రూప్ సభ్యుల సహకారంతో ప్రతి నెలకు ఒక రోజు నర్సాపూర్ అడవికి వెళ్లి వానరులకు ఆహారం అందిస్తున్నామని అన్నారు. పట్టణాల్లో ఉన్న యువత,స్వచ్ఛంద సంస్థలు ముందుకు వచ్చి వీకెండ్ టు నర్సాపూర్ ఫారెస్ట్ అని నెలకు ఒక రోజు అడవిలో ఉన్న వానరులకు ఆహారం అందిస్తే మూగజీవాలకు మేలు జరుగుతుందన్నారు.కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్ కుమ్మరి రాజు,ఎన్ వెంకటరమణ, ఆకాష్ ,నితిన్, తదితరులు పాల్గొన్నారు.

## కుడిచేత్తో ఇచ్చారు, ఎడమచెత్తో గుంజుకుంటున్నరు

### - పేద ప్రజలకు ఇచ్చిన ఇంటి స్థలాల పై అధికారుల ఆటలు
### - అధికార పార్టీ నేతల మాటలకు అధికారుల వత్తాసు



**కేసముద్రం, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** కేసముద్రం మండలంలోని తిమ్మంపేట గ్రామం చెందిన భూక్య రామ్ తండా గ్రామపంచాయతీ కాలనీ తండకు చెందిన గిరిజన ప్రజలకు గత ప్రభుత్వము 14 మందికి ఇంటి స్థలములు పంపిణీ చేసి దాదాపుగా ఏడు నెలలు కావస్తున్న కేసముద్రం మండల ఎమ్మార్వో చుట్టూ దాదాపుగా నాలుగు నెలలు తిరిగిన తర్వాత వారికి స్తలాలు అలాట్మెంట్ చేయడం జరిగింది. అలాట్మెంట్ చేసిన పొజిషన్లో లబ్ధి దారులు ముగ్గు పోసుకొని పునాది తీయించుకొని ఇల్లు నిర్మాణం చేపడుతుంటే దివి:22-02-2024 రోజున కాంగ్రెస్ రాజకీయ నాయకుల ఒత్తిడి తోటి కేసముద్రం మండల ఎమ్మార్వో ,రెవెన్యూ డిపార్ట్మెంట్ మరియు పోలీస్ డిపార్ట్మెంట్ ను పంపించి ఇంటి నిర్మాణమును ఆపడం జరిగింది. లబ్ధిదారురాలు లకావత్ సంధ్య దాదాపుగా 20 బస్తాల సిమెంటు ఒక ట్రాక్టర్ ఇసుక ఐదుగురు మేస్త్రి వర్కర్లు లక్ష రూపాయల వరకు నష్టం వాటిల్లింది సిమెంట్ మొత్తం గడ్డకట్టుకోవడం జరిగింది. ప్రభుత్వమే పంపిణీ చేసిన ఇంటి జాగ స్థలంలో నిర్మాణం లను ఆపడంలో రాజకీయ కుట్రలు దాగి ఉన్నాయని లకావత్ సంధ్య మరియు అతని భర్త నరేష్ తెలపడం జరిగింది. సత్వరమే న్యాయం చేయకపోతే కుటుంబ సమేతంగా ఆత్మహత్య చేసుకుంటామని నిరసన తెలపడం జరిగింది. ఇట్టి విషయంపై కేసముద్రం మండలం ఎమ్మార్వో తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

## జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స్ అధికారులతో సమీక్ష సమావేశం

### ఆర్ఓబి, ఆర్ యు బి, రామకృష్ణాపురం నూతన ఫ్లైఓవర్ ప్రతిపాదనలపై అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే



**మల్కాజిగిరి, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో గురువారం మల్కాజిగిరి నియోజకవర్గం లోని ఆర్ఓబి, ఆర్ యుబి ఫ్లై ఓవర్స్ ల గురించి జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సమీక్ష సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులతో మాట్లాడుతూ ముఖ్యంగా వాజ్ పాయి నగర్, గౌతమ్ నగర్, బొల్లారం, సఫీల్ గూడా, అల్వాల్ లయోలా కళాశాల సమీపంలో, వెంకటాపురం, కాకతీయ నగర్, వినాయక్ నగర్ లలో ఆర్ఓబి, ఆర్ యు బి ల గురించి, రామకృష్ణాపురం నూతన ఫ్లైఓవర్ ప్రతిపాదనల అధికారులలో చర్చించి పరిష్కార దిశగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స్ చీఫ్ ఇంజనీరింగ్ దేవానంద్, జిహెచ్ఎంసి ప్రాజెక్ట్స్ నార్త్ ఈస్ట్ జోన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవీందర్ రాజు, ఈఈ సురేష్, రాధికా, డి ఈ రామచందర్, సుదర్శన్, ఏ ఈ సాయి కృష్ణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మేకల రాము యాదవ్, డోలి రమేష్, కాలనీ అసోసియేషన్ సభ్యులు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఎన్నికల బాండ్ల విధానం వెనక ఎజెండా!

సుప్రీంకోర్టు తీర్పు తరువాత ఎన్నికల బాండ్ల విధానంపై దేశంలో చర్చ మరింత లోతుగా సాగుతోంది. దీని వెనక బిజెపి, దాని మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ రహస్య ఎజెండా ఉందని పలువురు విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. సంపన్న కార్పొరేట్ కంపెనీల నుండి పెద్ద ఎత్తున విరాళాలు సేకరించి ఎన్నికల వ్యవస్థను తమకు అనుకూలంగా మలచుకోవడం, తమ కార్యక్రమాలకు పెద్ద ఎత్తున ధనాన్ని పోగు చేయడం అనే ఎజెండాలో భాగమే ఎన్నికల బాండ్ల వ్యవస్థ. పన్నులు ఎగ్గొట్టి, బ్యాంకులను దివాళా తీయిస్తున్న ఈ కార్పొరేట్ కంపెనీలు అధికారంలో ఉన్న పార్టీకి విరాళాలు ఊరికే ఇవ్వవు. ఇచ్చి పుచ్చుకునే విధానం ఇది. కావాలనే ఈ కంపెనీలకు దోచిపెడితే అందులో కొంత అధికార పార్టీలకు దానం చేస్తారు. అందుకే సుప్రీంకోర్టు ఎన్నికల బాండ్ల విధానం క్విడ్‌ప్రోకోకు దారితీస్తుందని వాఖ్యానించింది. ప్రస్తుతం దేశంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులను  సుప్రీం తీర్పు ప్రతిబింబించింది. 2018 నుండి ఎన్నికల బాండ్ల ద్వారా జాతీయ, ప్రాంతీయ పార్టీలకు రూ.16,437 కోట్ల విరాళాలు అందగా, అందులో రూ.10,117 కోట్లు బిజెపి ఖాతాలోకి వెళ్ళాయంటే ఈ విధానం ఎవరి కోసం వచ్చిందో అర్థమవుతుంది. ఇప్పటి వరకు విక్రయించిన ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6వ తేదీ నాటికి ఎన్నికల కమిషన్‌కు అందజేయాలని, ఎవరు, ఏ పార్టీకి ఎంత మొత్తంలో జమ చేశారనే వివరాలు మార్చి 13 నాటికి బహిరంగంగా ఉంచాలని ఎన్నికల సంఘాన్ని కోర్టు ఆదేశించింది. ఈ ఆదేశం అమలయితే పాలక బిజెపి లోగుట్టు మరింత రట్టు అవుతుంది.  దేశంలోని రాజకీయ పార్టీలకు విరాళాలు అందించేందుకు 2017-18 బ్జడెట్‌లో అప్పటి ఆర్థిక మంత్రి అరుణ్ జైట్లీ ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. 2018 మార్చి 1 నుండి 10 వరకు మొదటి విడత బాండ్ల అమ్మకాలు ప్రారంభమయ్యాయి. జూన్ 29 నుండి ఇది పూర్తిస్థాయిలో అమలులోకి వచ్చింది. స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా వెయ్యి రూపాయల నుండి కోటి విలువ చేసే బాండ్లను విడుదల చేస్తుంది. ఎవరైనా ఈ బాండ్లను ఎంత మొత్తంలోనైనా కొని తమకు ఇష్టమైన పార్టీకి అందించవచ్చు. రిప్రజెంటేటివ్ ఆఫ్ పీపుల్స్ యాక్ట్ ప్రకారం నమోదైన రాజకీయ పార్టీలు ఈ బాండ్ల నుండి విరాళాలు పొందవచ్చు. ఈ బాండ్లను ప్రతి సంవత్సరం జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ నెలల్లో విడుదల చేస్తారు. లోక్‌సభ ఎన్నికల సమయంలో మరో 30 రోజులు అదనంగా అందుబాటులో ఉంచుతారు. ఈ ఏడు సంవత్సరాల్లో 30 సార్లు 28 వేల బాండ్లను విడుదల చేశారు. వాటి మొత్తం విలువ రూ.16,437 కోట్లు.తమకు ఇష్టమైన పార్టీకి నేరుగా విరాళం ఇవ్వొచ్చు కదా. ఈ బాండ్లను కొనడం, ఇవ్వడం ఎందుకనే సందేహం వస్తుంది. ఎవరి నుండి ఎంత మొత్తం విరాళాలు అందాయో ఆ వ్యక్తులు, సంస్థల పేర్లు ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు తెలిపే విధానం గతంలో వుండేది. దీనివల్ల పారదర్శకత లోపించిందని, అందుకు ఎన్నికల బాండ్లు పరిష్కారమని బిజెపి వాదించింది. అయితే ఈ విధానం ప్రకారం కొన్నవారి పేర్లు, తీసుకున్న పార్టీల పేర్లు ఎక్కడ నమోదు కావు. నల్లడబ్బును వెలికితీయడానికి రూ.500 నోట్లు రద్దు చేసి రూ.2,000 నోట్లను ప్రవేశపెట్టడం, పారదర్శకత చాటున ఎలక్టోరల్ బాండ్లు తెచ్చి రూ. వేల కోట్లను తమ ఖాతాల్లో వేసుకోవడం దీని ఉద్దేశం. ఎన్నికల బాండ్ల ప్రవాహానికి ఏ ఆటంకాలు లేకుండా ఉండేందుకు అనేక చట్టాలకు సవరణలు చేశారు.ఉదా: కంపెనీలు తమ రాజకీయ విరాళాల వివరాలను బ్యాలెన్స్ షీట్‌లో రాయాల్సిన అవసరం లేకుండా కంపెనీల చట్టానికి 2013లో సవరణలు తెచ్చింది. విదేశీ సంస్థలు కూడా విరాళాలు అందించేందుకు వీలుగా ఎఫ్‌సిఆర్ఎ చట్టానికి సవరణలు చేసింది. ఈ ఎన్నికల బాండ్ల పథకం అమలు కావాలంటే పార్లమెంట్ ఆమోదం కావాలి. రాజ్యసభలో బిజెపి కి పూర్తి మెజారిటీ లేదు. అందుకోసం దొడ్డిదారిన ఈ పథకాన్ని బ్జడెట్‌లో మనీ బిల్‌గా పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి రాజ్యసభ ఆమోదం అవసరం లేకుండా ఆమోదించుకున్నారు. సేవా దృక్పథంతో నడిచే అనేక స్వచ్ఛంద సంస్థలు బిజెపి పాలనా కాలంలో మూతబడ్డాయి. ఈ సంస్థలపై తనిఖీలు, వేధింపులు, దుష్ప్రచారాలు పెరిగాయి. ఇప్పటి వరకు అమ్మిన ఎన్నికల బాండ్లలో కోటి రూపాయల విలువ చేసే బాండ్లు 54 శాతం, పది లక్షల బాండ్లు 41 శాతంగా ఉన్నాయి. ఇందులో అత్యధికం బిజెపి ఖాతాలోకి చేరాయి. అధికారంలో ఎవరుంటే వారి ఖాతాల్లోకి ఈ ఎన్నికల బాండ్లు వెళతాయి. మన రాష్ట్రంలో తెలుగుదేశం, వైసిపిలకు అందిన ఈ విరాళాలు అధికారాన్ని బట్టి అందాయి. ఇక, ఈ విదానం ప్రజాస్వామ్యాన్ని కూడా ప్రమాదంలో పడేసింది. ప్రజాస్వామ్యానికి పునాది ప్రజాభిప్రాయం. అందుకే ప్రజల చేత, ప్రజల కొరకు, ప్రజల వలన పాలించేది ప్రజాస్వామ్యం అన్నారు. ఈ పక్రియ ఎన్నికల ద్వారా జరుగుతుంది. ఎన్నికల్లో రాజకీయ పార్టీలు తాము చేసే పనుల ద్వారా, ఎన్నికల సమయంలో ప్రకటించే ప్రణాళికల ద్వారా ప్రజాభిప్రాయాన్ని తమవైపు ఆకర్షిస్తారు. అయితే పాలక పార్టీలు ఎప్పుడూ ప్రజలను, వారి అభిప్రాయాలను గౌరవించడం, ప్రజలకు తాము సేవకులమనే విషయాలను చాలాకాలం క్రితమే మరచిపోయారు. అందుకే ఎన్నికలంటే డబ్బులు పెట్టి ఓట్లు కొనడంగా మార్చివేశారు. ముఖ్యంగా సరళీకరణ విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రజాస్వామ్య వ్యవస్థ తీవ్ర ప్రమాదంలో పడింది. డబ్బున్నవారిదే ఎన్నిక లాగా మారింది. ఎన్నికల ముందు నోట్ల కట్టలతో పార్టీల చుట్టూ తిరిగి ఏదో పార్టీలో సీటు సంపాదించుకోవడం, గెలిచిన తర్వాత అధికారంలో ఏ పార్టీ వుంటే ఆ పార్టీలో చేరడం ఇటీవల సర్వసాధారణమైంది. ఎన్నికల బాండ్ల విధానం ఈ పరిస్థితిని మరింతగా దిగజార్చింది. నల్లడబ్బు గుట్టలు గుట్టలుగా ఈ బాండ్ల రూపంలో పాలక పార్టీల ఖాతాల్లోకి వెళ్తుంది. ఈ డబ్బుతో ఓట్లను కొనడం అనేక రెట్లు పెరిగింది. ప్రజల చేత కాకుండా డబ్బు చేత ఎన్నుకోబడడంగా మారింది. చట్టసభల్లో బిల్లులు, విధాన నిర్ణయాల్లో ఎంఎల్ఏ, ఎంపీల పాత్ర కుదించుకు పోయింది. అధినేత మాటలే సిద్దాంతాలుగా, ఏ పూటకు ఏది లాభం అనుకుంటే అదే విధానంగా మారి పోయింది. పెద్ద మొత్తంలో బాండ్ల రూపంలో విరాళాలు ఇచ్చిన కంపెనీలే ప్రభుత్వ విధానాలను రూపొందించే పరిస్థితి వచ్చింది. అనంతరం వారు బ్యాంకులు, బీమా సంస్థలతో మొదలై బిఎస్ఎన్ఎల్, రైల్వే, ఓడరేవులు, విమానాశ్రయాలు, రోడ్లు, గనులు, నీళ్ళు, ప్రభుత్వ సంస్థలు ఇలా ఒక్కటేమిటి సర్వ సంపదను సులభంగా కాజేస్తున్నారు. ఎన్నికల బాండ్ల వ్యవస్థ ఒకవైపు ప్రజాస్వామ్య వ్యవస్థను నిస్సారంగా మారుస్తుంది. మరోవైపు దేశ సంపదను లూటీ  చేస్తుంది. కేంద్రంలో పది సంవత్సరాలుగా అధికారాన్ని చెలాయిస్తున్న బిజెపి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య విధానాన్ని ఎంత బలహీనం చేయాలో అంతగా చేసేసిందని ప్రజాస్వామ్య, లౌకికవాదులు ఆరోపిస్తున్నారు. ఈ పరిణామాలు రానున్న రోజుల్లో ఎలాంట రాజకీయ మార్పులకు దారితీస్తాయో చూడాల్సి వుంది!

## ఉత్పత్తుల గురించి ఉన్నది ఉన్నట్టు చెప్పే డిజిటల్ సామాజిక కార్యకర్త

యూట్యూబ్‌లో వీడియోలు పెడితే ఎంత వస్తుంది? ఎవరికి ఎంత వస్తుందో తెలియదు కానీ. నితిష్ రాజ్‌పుత్  నెలకు 25 లక్షలు సంవత్సరానికి మూడు కోట్లు వస్తాయి.  సామాజిక అంశాల పై విస్తృత సమాచారం అందిస్తూ అతడు చేసే వీడియోల వల్లే ఈ ఆదాయం. వ్యాపార వాణిజ్య సంస్థలు తమ బ్రాండ్ పేరు కోసం పెద్ద పెద్ద సెలబ్రిటీలతో ఎలా యాడ్స్ చేయిస్తాయో నితిష్ రాజ్‌పుట్ తన 30 నిమిషాల వీడియోలో వాటి గురించి  వివరిస్తాడు. ఎలాగైతే ఆల్కహాల్ కంపెనీలు తమ బ్రాండ్ ప్రచారం కోసం మంచి నీళ్లు, మ్యూజిక్ సీడీలను తమ బ్రాండ్‌తో యాడ్స్ చేస్తాయో... పాన్ మసాలా కంపెనీలు కూడా అదే దారిలో సినిమా స్టార్స్‌ను పెట్టి లాఘవంగా 'ఇలాచీ', 'గులాబ్' అంటూ దొంగ యాడ్స్ చేస్తాయని వివరిస్తాడు. అమ్మేది మాత్రం పొగాకు ఉత్పత్తులనే అని తెలుపుతాడు. అంతేకాదు పొగాకు ఉత్పత్తుల్లో నేరుగా ప్రభుత్వం ఎలా భాగస్వామ్యం అయి ఉందో కూడా చెప్తాడు. ఇంత సవివరంగా మెయిన్ స్ట్రీమ్ మీడియా దాదాపుగా రాయదు.



అందుకే నితిష్ రాజ్‌పుట్ వీడియోలకు అంత డిమాండ్.అన్ని వైపుల సమాచారంనితిష్ రాజ్‌పుట్ 2020లో తన పేరు మీద 'నితిష్ రాజ్‌పూట్ యూట్యూబ్ చానెల్'ను మొదలుపెట్టాడు. అందులో తనే మాట్లాడుతుంటాడు. ఏం మాట్లాడతాడు? ఒరిస్సాలో ట్రైన్ యాక్సిడెంట్‌కు కారణాలేమిటి? మణిపూర్‌లో ఏం జరుగుతోంది? ఖలిస్తాన్ ఉద్యమంలో వాస్తవం ఎంత? తాలిబన్‌లంటే ఎవరు? క్రెడిట్ కార్డ్స్‌లో మోసం ఎలా జరుగుతుంది... ఇలాంటి అంశాలతో వీడియోలు చేస్తాడు. అయితే ఇవి పైపైన చేసే వీడియోలు కాదు. దాదాపు పరిశోధనాత్మక జర్నలిజం స్థాయిలో ఉంటాయి.తీసుకున్న అంశంలో ఏదో ఒక పక్షం వహించకుండా అన్ని పక్షాల వైపు నుంచి సమాచారాన్ని రాసి పోస్ట్ చేస్తాడు. అంతే కాదు చరిత్రలో జరిగిపోయిన కొన్ని ఘటనలను కూడా వివరిస్తాడు. ఉదాహరణకు ఇజ్రాయిల్-పాలస్తీనాల మధ్య గొడవ. ఇలా ఒకటనేముంది మ్యూచువల్ ఫండ్స్ దగ్గరి నుంచి స్టాక్ మార్కెట్ పాఠాల వరకూ అన్నీ చెబుతాడు. అందుకే రెండేళ్ల కాలంలోనే అనూహ్యమైన విజయం సాధించాడు. ఉత్తరప్రదేశ్ కుర్రాడునితిష్ రాజ్‌పుట్ ఉత్తర ప్రదేశ్‌లోని సుల్తాన్‌పూర్ అనే చిన్న ఊళ్లో పుట్టాడు. ఇప్పుడు అతనికి 33 ఏళ్లు. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీలో బి.టెక్. చేసి ఐ.టి. కంపెనీల్లో పని చేశాడు. కాని తనకంటూ ఒక సొంత అస్తిత్వం, ఆర్థిక అంతస్తు ఉండాలని ఆశించి 2020లో వీడియో చానల్ ప్రారంభించాడు. సగటు మనిషికి నిత్యం కనిపించే విషయాలే లోతుగా తెలియచేయడం అతడు ఎంచుకున్న ఫార్ములా.ఉదాహరణకు బిట్‌కాయిన్ కథా కమామిషు ఏమిటి అనే వీడియో చూస్తే దాని గురించి మనకు దాదాపుగా ఓ సమగ్ర అవగాహన వస్తుంది. ఎయిర్‌పోర్ట్‌లు ఎలా ఆదాయం గడిస్తాయి అనేది అతని మరో వీడియో. బాలీవుడ్‌లో భారీ సినిమాలు ఎ÷-లాప్ అయినా డబ్బులెందుకు వస్తున్నాయి అనేది మరో వీడియో. స్పష్టంగా, డేటా విజువల్స్‌తో మంచి ఎడిటింగ్‌తో అతను ధారగా చెప్పుకుపోతాడు.  50 లక్షల ఫాలోయెర్లునితిష్ రాజ్‌పుట్ యూట్యూబ్ చానల్‌కు 35 లక్షల మంది సబ్‌స్క్రయిబర్లు ఉన్నారు. ఫేస్‌బుక్, ఇన్‌స్టా ఇవన్నీ కలిపి మొత్తం 50 లక్షల మంది అతణ్ణి ఫాలో అవుతున్నారు. నితిష్ రాజ్‌పుట్ యూట్యూబ్‌లో ఇప్పటి వరకూ చేసిన వీడియోలకు 25 కోట్ల వ్యూస్ వచ్చాయి. ఈ వీడియోల్లో యాడ్స్ ప్లే అవుతాయి కనుక యూట్యూబ్ నుంచి అలాగే ప్రాడెక్ట్స్ ప్రమోషన్ వల్ల నెలకు అతడు 25 లక్షలు సంపాదిస్తున్నాడు. సంవత్సరానికి 3 కోట్ల ఆదాయం గడిస్తున్నాడు. రెండేళ్లల్లో సాధించిన విజయం అంటే ఆశ్చర్యమే.

## ఎన్నికల తరువాత షర్మిల పరిస్థితి ఏమిటి?



ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా నియమితులయ్యాక, తెలంగాణ కోడలి అవతారం నుంచి వైఎస్ కూతురి అవతారంలోకి మారారు వైఎస్ షర్మిల. కాంగ్రెస్ నేతగా కన్నా, జగనన్న సోదరిగా ఎక్కువ ప్రసంగాలు ఇస్తున్నారు. కుటుంబ గొడవలు అన్నీ రోడ్డు మీదకు తెచ్చారు. జనాలకు క్లారిటీ షర్మిలనే ఇచ్చారు. ఆస్తి గొడవల నేపథ్యంలో అన్న చెలలెలు చెరో వైపు వున్నారని. కానీ ఇక్కడ ఆడబిడ్డ అయినా కూడా షర్మిలకు ఎందుకో రావాల్సిన సింపతీ రావడం లేదు. బహుశా ఆమె తనంతట తాను జనాల్లోకి వచ్చి, రాజకీయాలు మాట్లాడకుండా, అన్న తనకు అన్యాయం చేసారు అని మొరపెట్టుకుని వుంటే అది వేరేగా వుండేది.జగన్ ను జైల్లో పెట్టిన కాంగ్రెస్ లో చేరి, అన్న పాలన మీద రాళ్లేయడం వల్ల షర్మిల అనుకున్న లక్ష్యాన్ని చేరలేకపోతున్నారు. మొదటి మూడు రొజుల్లో జరిగిన హడావుడి రాను రాను పర్సనల్ గొడవగా మారిపోయింది. షర్మిల స్పీచ్ లు జనాలు తప్పట్లు కొట్టడంతో సరిపోతోంది. ఒక్క నాయకుడు షర్మిలను నమ్ముకుని కాంగ్రెస్ లో చేరింది లేదు. వైకాపా వదిలితే తేదేపాలో చేరుతున్నారు, భాజపాలో చేరుతున్నారు తప్ప కాంగ్రెస్ లో కాదు. సరే ఎన్నికలు వస్తాయి. షర్మిలను తోడు తీసుకుని చంద్రబాబు యుద్ధం చేసి జగన్ మీద గెలవచ్చు. గెలవకపోవచ్చు. గెలవకపోతే ఇక కాంగ్రెస్ పార్టీ అనేది మళ్లీ జనాలు మరిచిపోతారు. షర్మిల రాకముందు ఎలా వుందో అలా అయిపోతుంది. అప్పుడు షర్మిల పరిస్థితి ఏమిటి? లేదూ చంద్రబాబు గెలిచారు అనుకుందాం. అప్పుడు మాత్రం షర్మిల చేసేది ఏముంటుంది? వైకాపాలో మిగిలినవారు ఏమన్నా నేరుగా వెళ్లి కాంగ్రెస్ లో కలిసిపోతారా? కాదు కదా? మరింక అప్పుడు మాత్రం షర్మిల చేసేది ఏముంటుంది? నా వల్లే కేసీఆర్ ఓడారు అని తెలంగాణలో చెప్పుకున్నట్లు ఆంధ్రలో కూడా ఒకటి రెండు సార్లు చెప్పడానికి మినహా మరెందుకు వుండదు. కాదూ అంటే కాంగ్రెస్ అధిష్టానాన్ని మంచి చేసుకుని, కర్ణాటక, తెలంగాణలో ఏవైనా పనులు జరిపించుకోవచ్చు. కానీ ఇక్కడో సమస్య వుంది. ఎప్పుడు ఎన్నికలు జరిగినా, ఓడిపోయిన తరువాత సింపుల్‌గా పిసిసి అధ్యక్షులను తీసి పక్కన పెట్టడం అన్నది కాంగ్రెస్ కు అలవాటు. అది గమనించి షర్మిల ముందుకు వెళ్లాల్సి వుంటుంది.

## బ్రూనో బలిదానం వృథా కారాదు!

సైన్స్ ఎప్పుడూ వాస్తవాలపై ఆధారపడి పని చేస్తుంది. మతం నమ్మకాల ఆధారంగా మనుగడ సాగిస్తుంది. మధ్య యుగం వరకు మతం ప్రపంచ వ్యాప్తంగా తన ఆధిపత్యాన్ని కొనసాగించింది. మతాల పేరుతో వివిధ వర్గాల వారు తీవ్రంగా ఘర్షణ పడ్డారు. మతాధిపతులు రాజులను సైతం నియంత్రణ చేసేవారు.15వ శతాబ్దంలో యూరప్‌లో అనేక మంది శాస్త్రవేత్తలు మత భావనలకు విభిన్నమైన ప్రతి పాదనలు సిద్ధం చేశారు. ఇందుకు తగిన రుజువులను కూడా చూపించారు. ఇందులో గెలీలియో, బ్రూనో, కోపర్నికస్ అగ్రగణ్యులు. ఈ క్రమంలో వీరు మతవాదుల నుంచి ఎదురు దాడిని ఎదుర్కొన్నారు. గెలీలియో జైలు శిక్ష అనుభవించగా, బ్రూనో ఏకంగా దారుణంగా హత్యకు గురయ్యాడు.మత గ్రంథాలలో చెప్పిన విషయాలకు విరుద్ధమైన సూర్యకేంద్ర సిద్ధాంతాన్ని సమర్థించినందుకు క్రైస్తవ మత పెద్దలు బ్రూనోను సజీవ దహనం చేశారు. ఆయన కూడా క్రైస్తవ సన్యాసే కానీ క్రైస్తవ పెద్దలు ఆమోదించిన భూకేంద్ర సిద్ధాంతాన్ని నమ్మలేదు. ప్రతి నక్షత్రం చుట్టూ గ్రహాలు తిరుగుతాయని, ఈ భూమి లాంటి భూములు విశ్వంలో ఇంకెన్నో ఉంటాయని చెప్పాడు. విశ్వం అనంతం అన్నాడు.1548లో ఇటలీలో జన్మించిన బ్రూనో కోపర్నికస్ సిద్ధాంతానికి ఆకర్షితుడైనాడు.  బ్రూనోపై 131 అభియోగాలను మోపి 1591లో కేసును నమోదు చేశారు. 1593లో బ్రూనోను గాలి, వెలుతురు చొరబడని ఒక కారాగృహంలో బంధించి ఎన్నో హింసలకు గురిచేశారు. ఈ కారాగారంలో బ్రూనో సుమారు ఏడు సంవత్సరాలకు పైగా వున్నాడు. చివరకు బ్రూనోను మత ద్రోహిగా, సైతానుగా, రెచ్చగొట్టే ఉపన్యాసకుడుగా, మతానికి పరమ శత్రువుగా ప్రకటించి, ఒక్క రక్తం బొట్టు నష్టపోకుండా అగ్నికి ఆహుతి చెయ్యాలన్న మరణ శిక్షకు ఆదేశాలు జారీ చేశారు. 1600 ఫిబ్రవరి 17 మత పెద్దల ఆదేశాల మేరకు బ్రూనోను ఇనుప సంకెళ్ళతో బంధించి, పెడరెక్కలు విరిచికట్టి, నరకయాతన చూపించి, సజీవ దహనం చేశారు.శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం పెరిగిన ఈ రోజులలో కూడా మతోన్మాదులు సైన్స్ వాదులపై దాడులు చేస్తున్నారు. ఎవరు ఏం తినాలి, ఏ దుస్తులు వేసుకోవాలి అనే విషయాలపై కూడా ఆంక్షలు పెడుతున్నారు. మరోవైపు మూఢ నమ్మకాలు విపరీతంగా పెరుగుతున్నాయి. ఇటువంటి సంక్లిష్ట పరిస్థితుల్లో బ్రూనో వంటి త్యాగధనుల స్ఫూర్తితో నేటి సైన్స్‌వాదులు పని చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## బిహార్‌లో అన్ని సీట్లలో ఎన్డీయే గెలుపు ఖాయం


### డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి

రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లో అన్ని స్థానాల్లో ఎన్డీయే విజయం సాధిస్తుందని రాష్ట్ర డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌధరి స్పష్టం చేశారు. ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ జన్ విశ్వాస్ యాత్రపై స్పందిస్తూ ముందుగా తేజస్వి తనతో పాటు తన కుటుంబ సభ్యులు పాల్పడిన అవినీతి గురించి మాట్లాడాలని ఎద్దేవా చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో బిహార్‌లో అన్ని స్థానాల్లోనూ కాషాయ కూటమి విజయం సాధిస్తుందని బీజేపీ నేత సామ్రాట్ చౌధరి విశ్వాసం వ్యక్తం చేశారు. ఎన్డీయే కూటమి లోక్‌సభ ఎన్నికలకు సంసిద్ధంగా ఉందని స్పష్టం చేశారు. కాగా ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్ భారత్ జోడో న్యాయ్ యాత్రను ప్రతిబింబించేలా బిహార్‌లో త్వరలో జన్ విశ్వాస యాత్ర చేపట్టనున్నారు. ముజఫర్‌పూర్‌లో ఈనెల 20న జరిగే తేజస్వి యాదవ్ ర్యాలీతో ప్రారంభం కానున్న జన్ విశ్వాస్ యాత్ర ఈనెల 29న ముగుస్తుంది.




## ఆంజనేయుడికి సిందూరంపై అంత ప్రీతి ఎందుకు?

ఆంజనేయుడికి చందనం (సిందూరం)తో పూజిస్తే మంచిదంటారు! కారణం తెలియజేయగలరు? సిందూరం ఆంజనేయుడికి ప్రీతిపాత్రం కావడం వెనుక రామాయణ గాథలో ఒక ఘట్టాన్ని కారణంగా చెబుతారు. రామరావణ సంగ్రామం జరిగే సమయంలో ఒక సందర్భంలో శ్రీరాముడు%ా%
ఆంజనేయుడి భుజాలపై ఎక్కి యుద్ధం చేశాడు. ఆ సమయంలో రావణుడు విసిరిన బాణాలు తరచుగా ఆంజనేయుడికీ తగిలాయి. హనుమ శరీరమంతా రక్తసిక్తమైంది. అయినా ఏమాత్రమూ చలించకుండా దృఢదీక్షతో నిలబడతాడు రాంబంటు. రక్తంతో తడిసి ముద్దయిన హనుమ దేహం 'పూచిన మోదుగచెట్టువలె ఉంద'ని వాల్మీకి మహర్షి వర్ణించారు. ఆనాటి సన్నివేశం హనుమకు ఎంతో ఆనందాన్ని, సంతృప్తినీ కలిగించింది. ఆంజనేయుడికి స్వామికార్యం తప్ప స్వకార్యం లేదు కదా! అందుకే ఈనాటికీ తిరుమల బ్రహ్మోత్సవాలు సహా అన్ని వైష్ణవ ఆలయాల ఉత్సవాల్లో విష్ణుమూర్తికి 'హనుమత్ వాహనం' ఏర్పాటు చేసే సంప్రదాయం కనిపిస్తుంది. ఇక అర్చనలో భాగంగా ఆంజనేయుడికి ఎర్రని సిందూరం అలదినప్పుడు ఆనాడు రామయ్య కోసం శరీరం రక్తసిక్తమైన వేళ తను పొందిన ఆనందం తలపులో మెదిలి హనుమ ఆనందిస్తాడట! వెంటనే భక్తుల పట్ల ప్రసన్నుడు అవుతాడని పెద్దల మాట. ఈ అభిప్రాయంతో ఆంజనేయుడికి సిందూరం పూసే ఆచారం లోకంలో ప్రచారమైంది. అంతేకాదు, ఎర్రని రంగు పరాక్రమానికీ, పవిత్రతకూ, త్యాగానికీ సంకేతం. ఈ గుణాల సమ్మేళనమే హనుమంతుడు. కాబట్టి హనుమత్ అర్చనలో సిందూర పూజ ప్రత్యేకమైనదిగా నిలిచింది.



ఆధ్యాత్మికం

# నిధులు మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ అభినవ్‌ను కోరిన కార్పొరేటర్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)** కూకట్పల్లి జి హెచ్ ఎం సి జోనల్ కార్యాలయం లో జోనల్ కమిషనర్ అభిలాష అభినవ్ ఆధ్వర్యంలో కార్పొరేటర్ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చింతల్ 128 డివిజన్ కార్పొరేటర్ రషీదా మహ్మద్ రఫీ డివిజన్ పరిధి లోగల అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలనీ కోరారు. అందులో భాగంగా వల్లభాయ్ పటేల్ నగర్ అంతర్గత లేన్ల సి సి రోడ్లు, చింతల్ స్మశాన వాటిక అభివృద్ధికి మరుగుదొడ్లు, గ్యాలరీ, ప్రవేశ ఆర్చ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం. భగత్‌సింగ్ నగర్ స్మశానవాటిక డెవలప్‌మెంట్ కోసం ప్రవేశ ద్వారం, ఫుట్‌పాత్‌ల పనులు, భగత్‌సింగ్ నగర్ హిందూ స్మశాన వాటిక వద్ద ఫుట్‌పాత్‌ను బర్నింగ్ ప్లాట్‌ఫారమ్, వాష్‌రూమ్‌లు, ఎంట్రన్స్ ఆర్చ్, కాంపౌండ్ వాల్ వంటి ప్రాథమిక సౌకర్యాల పనులు. భగత్‌సింగ్ నగర్ ముస్లిం శ్మశాన వాటిక వద్ద ఫుట్‌పాత్‌ను వాజుఖానా, వాష్‌రూమ్‌లు, ఎంట్రన్స్ ఆర్చ్, కాంపౌండ్ వాల్ నిర్మాణం వంటి ప్రాథమిక సౌకర్యాల పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్ దృష్టికి తెచ్చారు.
రోడా మెస్త్రీ నగర్‌లో రాయల్ స్టార్ స్కూల్ నుండి ముస్లిం శ్మశాన వాటిక వరకు ఎస్ డబ్ల్యు డి (బాక్స్ డ్రైన్) నిర్మాణ పనులు, హెచ్‌ఎంటి కాలనీలో మునిసిపల్ చౌరస్తా రోడ్ నుండి




వెంకటేశ్వర గుడి దగ్గర నుండి మస్జీద్ వరకు బిటి రోడ్ పునరుద్దరణ పనులు మంజూరు చేయాలని కోరారు. దుర్గయ్య నగర్ లో గల రెండు కల్వెర్ట్(బ్రిడ్జ్) పునరుద్దరణ పనులు చేపట్టి సకాలంలో పూర్తి చేయాలన్నారు.రోడా మేస్త్రి నగర్ "బి" లో అక్సా మసీదుకు ఎదురుగా 19 వ బ్లాక్‌లో అంతర్గత లేన్‌ల వద్ద సి సి రోడ్ల పనులు మంజూరు చేయాలి,రంగా నగర్ రోడ్ నెంబర్ 4 నుండి 9 వరకు సి సి రోడ్ల పనులు మంజూరు చేయాలన్నారు.పట్వారీ ఎన్‌క్లేవ్, షారోన్ చర్చి వద్ద సి సి రోడ్ల పనులు, భగత్ సింగ్ నగర్ రోడ్ నెంబర్ 46 నుండి 57 వరకు సి సి రోడ్ పనులు త్వరితగతిన మంజూరు చేసి ప్రారంభించాలని కోరారు.భగత్ సింగ్ నగర్ రోడ్ నెంబర్ ఒకటి లో సి సి రోడ్ పనులు, భగత్ సింగ్ నగర్ రోడ్ నెంబర్ రెండు లో సి సి రోడ్ పనులు,ఎన్ ఎల్ బి నగర్, పద్మశాలిభస్తి అంతర్గత లేన్ల సి సి రోడ్ల పనులు మంజూరు చేయాలన్నారు.వివేకానంద నగర్, పద్మశాలిభస్తి యొక్క రోడ్ నెంబర్ 5, అంతర్గత సి సి రోడ్ల పనులు, ఓల్డ్ చింతల్ అంతర్గత లేన్ల సి సి రోడ్ల నిర్మాణ పనులు, చంద్రా నగర్ రోడ్ నెంబర్ 11లో సి సి రోడ్ పనులు మంజూరు చేయాలని కోరారు. భగత్‌సింగ్ నగర్ లైబ్రరీ నుండి స్మశాన వాటిక వరకు సి సి రోడ్ల పనులు,శ్రీనివాస్ నగర్ కమ్యూనిటీ హాల్‌కు కాంపౌండ్ వాల్, వాష్‌రూమ్‌ల నిర్మాణ పనులు మంజూరు చేయాలన్నారు.ఈ పనులను వెంటనే మంజూరు చేయాలనీ జోనల్ కమీషనర్ ను కోరగా జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో విడుతాలవారీగా అభివృద్ధి పనులు మంజూరు చేస్తారని హామీ ఇచ్చినట్లు కార్పొరేటర్ ప్రకటనలో వివరించారు.

### వినాయక ఆలయ మహెూత్సవానికి

## కూన శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే, బీజేపీ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్‌ను గాజులరామారంలోని శ్రీవరసిద్ధి వినాయక ఆలయ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఆల యంలో జరుగుతున్న శ్రీవరసిద్ధి వినాయక పాంచాన్సిక మహెూ త్సవానికి హాజరుకావాలని మాజీ ఎమ్మెల్యేకు ఆహ్వాన పత్రిక అందజేశారు.

### ఆఫ్ సారీ ఫంక్షన్‌కు ముఖ్యఅతిథిగా

## హాజరైన సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో గాజులరామారం 125 డివిజన్ గాజులరామారంలో సిటీ ప్యాలెస్ ఫంక్షన్‌హాల్ లోసురేష్ కుమార్తెలు ఆఫ్ సారీ ఫంక్షన్‌కు టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చిన్నారులకు శు భాకాంక్షలు, శుభాశీ స్సులు అందజేశారు. కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లాల్ మొహమ్మద్, 125 డివిజన్ యువ కాంగ్రెస్ నాయకులు రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్యకు శివ స్వాములు



**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్) :**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం డివిజన్ లెనిన్ నగర్ శివ స్వాములు కార్పొరేటర్ రావుల శేషగిరి సమక్షంలో లేనిన్ నగర్ లో గల శివాలయంలో ప్రత్యేక పూజలు చేసి అయోధ్యకు బయలుదేరిన శివ స్వాములు.

# అచ్చంపేటను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా..

**మహేశ్వరం, ఫిబ్రవరి 22 ( నినాదం న్యూస్):** అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి సీఎం రేవంత్ రెడ్డి తోనే సాధ్యమని, తెలంగాణ రాష్ట్రంలోని అచ్చంపేట పట్టణాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దు తానని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. మున్సిపల్ కార్యాలయం బడ్జెట్ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే అచ్చంపేట పట్టణం మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడ్జెట్ సమావేశం అనంతరం ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ ను ఉద్యోగస్తులు సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేస్తూ శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...పట్టణ కౌన్సిలర్ల ముందు బడ్జెట్ సమావేశాన్ని తెలియపరుస్తూ అచ్చంపేట పట్టణంలో ఎలాంటి సమస్యలున్నా పరిష్కరించాలని అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.బడ్జెట్



సమావేశం సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి చేయడం సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యంమన్నారు. పట్టణ ప్రజలకు తాగునీరు, డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు తదితర మున్సిపల్ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్‌లో దోమల బాబోయి దోమలు.. చర్యలు శూన్యం





**అల్వాల్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)** అల్వాల్ సర్కిల్ పరిధి లోని అల్వాల్ డివిజన్ లోని పలు ప్రాంతాలలో దోమల బెరద విపరీతంగా ఉంద. దోమల వల్ల కంటిమీద కునుకు కరువు అవుతుందని. దోమ కాటు వల్ల అనారోగ్యాలకు గురి అవుతున్నా వని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు ఆరోపించారు. ప్రజలు అనారోగ్యానికి గురి అవుతున్న అధికారులు పట్టించుకోవడం లేదని లేదని పలు కాలనీ సంక్షేమసంఘాల నాయకులు వాపో యారు. కొత్తచెరువు. చిన్న రాయిని చెరువు. మోత్కులకుంట. పరిసరాల కాలనీలలో దోమల బెడద విపరీతంగా ఉంది.అల్వాల్ డివిజన్ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ. టెంపుల్ అల్వాల్. రాజీవ్ కాలనీ. ప్రశాంత్ నగర్. చెరువుల పరిసరాల ప్రాంతా లలో దోమల వ్యాప్తి తో రాత్రి వేళలో కాకుండా పగటి పూట సైతం ఇండ్లలో లేని పరిస్థితి ఉంది.కాలనీలు పరిసరాల కాలనీలలో రాత్రి వేళలో కాకుండా పగటిపూట సైతం ఇండ్లలో ఉండలేని పరిస్థితి ఉంది. దోమల నివారణకు అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అసలు జిహెచ్‌ఎంసిలో దోమల నివారించే ఎంటమాలాజీ విభాగం ఉందా! అనే సం దేశం వస్తుందని పలు కాలనీల ప్రజలు వాపోయారు. దోమకటు కారణంగా మలేరియా. డెంగు. టైఫాయిడ్ వంటి విషజరాలు ప్రబలే ప్రమాదం ఉన్నప్పటికీ ఇంటమాలజీ విభాగం అధికారులు పార్కింగ్ స్ప్రే దృష్టి సాధించకపోవడంపై కాలనీవాసులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# రైతు సేవా నిలయం ఆగ్రోఫెడ్

### ఎమ్మెల్యే మందుల సామేల్

**నూతనకల్ ఫిబ్రవరి 22 నినాదం న్యూస్:** రైతులు ఆగ్రో ఫెడ్ రైతు సేవ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోని నాణ్యమైన విత్తనాలు, ఎరువులను పొందాలని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ రైతులకు సూచించారు. గురువారం నూతనకల్ మండల కేంద్రంలో ఆగ్రో ఫెడ్ రైతు ఉత్పతిదారుల సేవ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను అందించాలనే లక్ష్యంతో, నకిలీ విత్తనాల వ్యాపారాలను రూపుమాపేందుకు కార్యాచరణ




రూపొందించి అమలు చేస్తుందన్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పన్నాల రమ మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ జయసుధ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, ఆగ్రోఫెడ్ డైరెక్టర్స్ నారాయణ, భూపాల్ రెడ్డి, దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

# దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను పట్టుకున్న అల్వాల్ పోలీసులు

**అల్వాల్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్‌గా చేసుకొని దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గు రిని అల్వాల్ పోలీసులు పట్టుకున్నారని, వారి నుండి 32.6 తులాల బంగారు నగలు, 4 కిలోల వెండి, ఒక లాప్‌టాప్‌ను స్వాధీనపరచుకొని అరెస్టు చేసినట్లు పెట్ బషీరాబాద్ ఏసిపికే రాములు తెలిపారు.గురువారం అల్వాల్ పోలీస్‌స్టేషన్‌లో మేడ్చల్ డిసిపి ఎవిఆర్ నరసింహారావు ఆదేశాల మేరకు తాళాలు వేసి ఉన్న ఇళ్లను టార్గెట్‌గా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురిని అల్వాల్ పోలీసులు పట్టుకోగా వారిని ఏసిపి మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఆయన మాట్లాడుతూ బండ విజయ్ కుమార్ (28) ఇంటీరియర్ వర్క్ కార్ పెంటర్, నేరేడుమెట్ నివాసం, సుర సుర కృష్ణ వంశీ (26), విద్యార్థి సెకండ్ ఇయర్, సాయి సుధీర్ కాలేజ్, కుషాయిగూడ నివాసం, చిగుర్ల సతీష్ (30), కూరగాయల వ్యాపారం అల్వాల్ నివాసం. నిందితులు ముగ్గురు 4నెలల క్రితం పరిచయమై, జల్సాలకు అలవాటుపడి ముగ్గురు కలిసి ప్లాన్ చేసుకొని, అద్దెకు కార్లు తీసుకొని దొంగ తనాలు చేసారని పేర్కొన్నారు, ఇందులో కృష్ణవంశీ అనే వ్యక్తి గతంలో అమెజాన్లో పనిచేయడంతో అతనికి చుట్టుపక్కల కాలనీల మీద పూర్తి పట్టు ఉండడంతో ముగ్గురు కలిసి కారు అద్దెకు తీసు కొని, సతీష్ అనే వ్యక్తి కారు డ్రైవింగ్ చేయగా.. మధ్యాహ్నం



సమయంలో వివిధ కాలనీలలో ఇండ్లకు తాళం ఉన్న వాటిని రక్కి చేసుకుని, రాత్రి వేళలో కారును దొంగతనం చేసే ఇంటికి చాలా దూరంలో పెట్టి, సతీష్ అనే నిందితుడు కారులో ఉంటాడు, విజయ్‌కుమార్, కృష్ణవంశీ ఇళ్ళ డోర్లు కట్‌చేసే మిషన్‌ను వెంట పెట్టుకొని వాటిసాయంతో డోర్ లాకులు కట్ చేసి దొంగతనాలకు పాల్పడ్డారని వెల్లడించారు. గత నవంబర్ రెండోవారంలో చర్లపల్లి లోని బియన్ రెడ్డినగర్‌కాలనీలో నిందితులు నలుగురు ఒక ఇంట్లో దొంగతనానికి పాల్పడ్డారని అందులో ఉన్న నగదు మరికొన్ని బంగారు వస్తువులు దొంగిలించుకుపోయి, అందులో కొన్ని వస్తు వులు అమ్ముకొని నగదుతో గోవాకు వెళ్లి ఖర్చు పెట్టారని.. ఇందులో తేజ అనే వ్యక్తి పరార్‌లో ఉన్నాడని, ఇలా జవహర్ నగర్, ఆల్వాల్ ఏరియాలో మొత్తం ఐదు ఇళ్లలో దొంగతనంలకు పాల్పడ్డారని వివరించారు. అల్వాల్ ఏరియాలో ఈనెల 16న ప్రశాంత్‌నగర్‌లో అల్వాల్ ఏరియాకు ఒక స్విఫ్ట్ డిజైర్ కారులో నిందితుల ముగ్గురు వచ్చి కారును కొంతదూరంలో ఆపి, నిందితులు ముగ్గురు తాళం వేసి ఉన్న ఓ ఇంటిని డోర్ లాక్ కట్ చేసి దొంగతనానికి చేశారని, నిందితుడు శ్రావణ్ జవహర్‌నగర్ ఏరియాలో దొంగతనం చేసినప్పుడు ఉన్నాడని, నిందితుడు తేజ అనే వ్యక్తి చర్లపల్లి ఏరియాలో దొంగతనం చేసినప్పుడు ఉన్నాడని శ్రావణ్ కూడా పరారిలో ఉన్నాడని స్పష్టం చేశారు.

నిందితులు బుధవారం సాయంత్రం మచ్చ బొల్లారం ఏరియాలో స్విఫ్ట్ డిజైర్ కారులో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అల్వాల్ క్రైమ్ పోలీసులు చాకచక్యంగా పట్టుకోవడం జరిగిందని వెల్లడించారు. నిందితుల వద్ద నుండి 32.6 తులాల బంగారు నగలు, 4 కిలోల వెండి వస్తువులు, ఒక లాప్టాప్ ను స్వాధీనపరుచుకొని నిందితులను అరెస్టు చేసినట్టు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అల్వాల్ సిఐ రాహుల్ దేవ్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ బి ప్రమోద్ కుమార్, క్రైమ్ సిబ్బంది కే విద్యాకర్ రావు, గౌస్ పాషా, జి రమాకాంత్, రాజశేఖర్, సుధాకర్ లను ప్రశంసించి.. ఉన్నతాదికరుల దృష్టికి తీసుకెళ్లి తగిన రివార్డులు అందజేయబడతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్వాల్ సిఐ రాహుల్ దేవ్, డి ఐ ప్రమోద్ కుమార్, క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎంఎస్‌బి సెలూన్‌ను ప్రారంభించిన డిప్యూటీ మేయర్

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం, నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ 14వ డివిజన్ వద్ద నూతనంగా ఏర్పాటు



చేసిన ఎంఎస్‌బి సెలూన్ ప్రారంభోత్సవానికి డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతి థులుగా పాల్గొని ప్రారంభించారు. అనంతరం డిప్యూటీ మేయర్, సీనియర్ నాయకులు, నిర్వా హకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు ఆవుల జగన్ యాదవ్, నాయ కులు తల్లారి సాయి ముదిరాజ్ యజమానులు సంతోష్ వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హెల్పింగ్ హార్ట్ సొసైటీ లైఫ్ స్పాన్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్) :** ప్రైవేట్ ఫ్యాక్టరిలలో పనిచేసే కార్మికుల ఆరోగ్యం కొరకు హెల్పింగ్ హాట్ సొసైటీ, లైఫ్ స్పాన్ హాస్పిటల్ వారి సంయుక్త ఆధ్వర్యంలో



జీడిమెట్ల పారిశ్రామిక వాడ లోని ట్రాన్స్ గార్డ్ ఎలక్ట్రికల్ సర్వీసెస్ ఫ్యాక్టరీ లో సుమారు 180 మంది కార్మికులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించారు. రక్త పరీక్ష, మధుమేహం, బి. పి తదితర పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ క్వాలిటీ హెడ్ నీలేష్ మాట్లాడుతూ ప్రతి రోజు పని వేళల్లో బిజీగా ఉండే ఉద్యోగుల కోసం ఫ్యాక్టరీ కి వచ్చి ఉచిత వైద్య శిబిరం నిర్వహించిన సంస్థకు, హాస్పిటల్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్పింగ్ హార్ట్స్ సొసైటీ అధ్యక్షులు తూటే విజయ్ కుమార్, హాస్పిటల్ సిబ్బంది రమేష్ రెడ్డి, వారి బృందం, సామజిక వేత్త మధుబాబు చికిలే కార్మికులు పాల్గొన్నారు.

## వేముల సురేష్ కూతురు శుభకార్యంలో బిఆర్ఎస్ నేతలు

**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ గాజులరామారం



పరిధిలోని హెచ్‌ఐఎల్‌కాలనీలో సిటీ ప్యాలెస్ ఫంక్షన్‌హాల్‌లో కాంట్రాక్టర్స్ అసోసియేషన్ అధ్య క్షుడు వేముల సురేష్ కూతురు సారీ ఫంక్షన్ లో పాల్గొన్న 125 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు డి విజయ్‌రామ్‌రెడ్డి, సూరారం 129 డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పుప్పల భాస్కర్, సీనియర్ నాయకులు కస్తూరి బాలరాజు, సుంకరి శివ ముదిరాజ్, శేఖర్, బసవరాజు, షాకీర్, హుస్సేన్, చందు ముదిరాజ్ తదితరులు పాల్గొని చిన్నారులకు ఆశీస్సులు అందజేశారు.

## నూతన డీఎస్పీకి అభినందనలు..




**కోదాడ, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** జాతీయ సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ చైర్మన్ డాక్టర్ బొమ్మ గంటి కేశవులు ఆదేశానుసారం కోదాడ డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన ఎం. శ్రీధర్ రెడ్డిని సమాచార హక్కు పరిరక్షణ సమితి సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువాతో బొకేతో ఘనంగా సత్కరించారు. కోదాడలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోతెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు పరిరక్షణ సమితి కన్వీనర్ కన్నెబోయిన ఉషారాణి, డివిజన్ కోఆర్డినేటర్ సిరికొండ శ్రీనివాస్, సభ్యులు కే శివ శంకర్, మేకల లక్ష్మయ్య, సాజిద్, పొనుగోటి సైదులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి... భర్తకు గాయాలు

**కోదాడ, ఫిబ్రవరి 21(నినాదం న్యూస్):** లారీ బైకు ఢీకొని ఓ మహిళ మృతి చెందిన సంఘటన కోదాడ మునిసిపాలిటీ పరిధిలోని కోమర బండ 65వ నెంబర్ జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది.పల్నాడు జిల్లా గురజాల గ్రామానికి చెందిన యాగంటి లక్ష్మి (55) తన భర్తతో కలిసి సూర్యాపేటలో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తన స్వగ్రామం వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలోని కొమరబండ వద్ద జాతీయ రహదారి పై వెనక నుండి లారీ ఢీకొట్టడంతో లక్ష్మీ అక్కడకక్కడే మృతి చెందింది. మృతురాలి కుమారుడు శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కోదాడ రూరల్ ఎస్సై.అనిల్ రెడ్డి తెలిపారు



## ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుకు ఆహ్వాన పత్రికలు అందజేసిన నేతలు




**కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభీపూర్ రాజు ను కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన ప్రజలు, పార్టీ శ్రేణులు, అభిమానులు శంభీపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. వివిధ శుభ కార్యాలకు హాజరుకావాలని ఎమ్మెల్సీకి ఆహ్వాన పత్రికలను అందజేశారు.

# పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించాలి





## అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్

**వనపర్తి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22(నినాదం న్యూస్)** పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు అనగానే భయపడాల్సిన అవసరం లేదని చదువుకున్న విషయాలను అత్యుత్తమంగా రాసేందుకు ప్రయత్నం చేయాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు ). సంచిత్ గంగ్వర్ ఉద్బోధించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఎం.బి గార్డెన్స్ లో ప్రభుత్వ వసతి గృహల్లో ఉండి చదువుకుంటున్న పదో తరగతి ఎస్సీ, ఎస్టీ, బి.సి. విద్యార్థులకు ప్రేరణ, పునఃశ్చరణ తరగతులు నిర్వహించారు. అన్ని సబ్జెక్టులపై నిపుణులతో ప్రేరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ విద్యార్థులకు పరీక్షల పట్ల మానసిక సంసిద్ధత ధైర్యాన్ని నింపారు .విద్యార్థులు వార్షిక పరీక్షలు అనగానే అనవసర ఆందోళన పడుతుంటారని ఆందోళన వల్ల చదువుకున్నది సైతం పరీక్ష రాసే సమయంలో మరచిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. అందువల్ల భయాన్ని వీడి చదువుకున్న వాటిని బాగా రాసేవిధంగ ప్రయత్నం చేయాలని సూచించారు . తద్వారా పదో తరగతిలో మంచి మార్కులు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులందరూ బోర్డు పరీక్షల్లో పదికి పది సాధించాలని సూచించారు. పరీక్షలు అంటే విద్యార్థులకు భయం ఉండకూడదని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారి బీరం సుబ్బారెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత, డిటిడిఓ ఎం శ్రీనివాసులు, ఇంపాక్ట్ రవీంద్ర ధీర, ఉపాధ్యాయ నిపుణులు శ్రీనివాసులు, నాగరాజు, గోవర్ధన్, మధుసూదన్, శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## అభయాంజనేయ విగ్రహప్రతిష్ఠాపన



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్:** శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో గచ్చిబౌలి డివిజన్ నేతాజీ నగర్ శ్రీశ్రీశ్రీ అభయ ఆంజనేయ స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ఠ మహెూత్సవం కార్యక్రమంలో శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి వి.జగదీశ్వర్ గౌడ్ గురువారం ముఖ్య అతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆయన్ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పులిపాటి శ్రీనివాస్, ప్రభాకర్,ఆలయ కమిటీ అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షులు వెంకటేష్ గౌడ్,మల్లేష్ ముదిరాజ్,రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం సీనియర్ నాయకురాలు
# రాచర్ల మహాలక్ష్మి మృతి
### క్రమశిక్షణకు మారుపేరు మహాలక్ష్మి
### నివాళ్లు అర్పించిన నాయకులు



**కారేపల్లి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్) :** సీపీఎం సీనియర్ నాయకురాలు, తెలంగాణ సాయుధపోరాట యోధుడు రాచర్ల జయరామయ్య సతీమణి రాచర్ల మహాలక్ష్మి (82) గురువారం మృతి చెందారు. వృద్దాప్య సమస్యలతో బాధపడుతూ అమె మృతి చెందారు. తెలంగాణ సాయుధ పోరాట సమయంలో భర్త రాచర్ల జయరామయ్య తో కలిసి అజ్ఞాత దళానికి సహాయ మందించారు. తుది వరకు ఉత్సహంగా సీపీఎం కార్యక్రమాలలో పాల్గని క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచారు. మృతదేహాన్ని సీపీఎం మండల కార్యదర్శి కే.నరేంద్ర, నాయకులు మద్దెల నాగయ్య, మన్నెం బ్రహ్మయ్య, మాలోత్ రాంకోటి, ఎరిపోతు భద్రయ్య, కొండ వెంకటేశ్వర్లు సందర్శించి పార్టీ పతాకాన్ని కప్పి నివాళ్లు అర్పించారు.

**ఆదర్శం రాచర్ల మహాలక్ష్మి :**
**సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా**

సీపీఎం పట్ల అత్యంత విశ్వాసపాత్రురాల్కెన రాచర్ల మహాలక్ష్మి అందరికి ఆదర్శమని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మహాలక్ష్మి మృతి వార్త తెలుసుకున్న ఆయన మహాలక్ష్మి కుటుంబ సభ్యులతో ఫోన్ లో మాట్లాడి సంతాపం సానుభూతిని తెలిపారు. వయస్సు రీత్య అనారోగ్యం ను సైతం లేక చేయక పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గనే వారని గుర్తు చేశారు. ప్రతి కార్యకర్తను అదరణతో ఫలకరించి ఉత్సహపరిచేదన్నారు. మహాలక్ష్మి మరణం ఆమె కుటుంబానికే కాకుండా పార్టీకి, ఈ ప్రాంత ఉద్యమానికి తీరని లోటన్నారు. ఆమె ఆశయ సాధనకు సీపీఎం పోరాటాలు చేస్తుందన్నారు. సంతాపం తెల్పిన వారిలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు..

# పంచాయతీ మాజీ కార్యదర్శి మదన్ పై చర్యలు తీసుకోవాలి





## ఎంసీపీఐయు డిమాండ్

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** మిర్యాలగూడ మండలం అవంతిపురంగ్రామపంచాయతీలో రూ.30 లక్షల మేర అవినీతి, అక్రమాలు చేసిన ప్రజాప్రతినిధులు, మాజీ గ్రామపంచాయతీ కార్యదర్శి మదన్ మోహన్ పై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఎంపీడిఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓలకు గురువారం వినతి పత్రం సమర్పించినట్లు ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర కోశాధికారి పోతుగంటి కాశిలు తెలిపారు. ఈ సందర్భంగా మట్టయ్య మాట్లాడుతూ మదన్ మోహన్ కార్యదర్శిగా పని చేసే సమయంలో పంచాయతీ భవనానికి సమీపంలో ఉన్న 4 గుంటల భూమి బంధువుల పేర రాయించి 14లక్షలకు అమ్ముకున్నాడని ఆరోపించారుహరితహారం కింద నర్సరీ కోసం ఎకరం ప్రభుత్వ భూమి కేటాయిస్తే సర్పంచ్ డి. వెంకన్న, మదన్ మోహన్ కలిసి అమ్ముకున్నారని, ప్రభుత్వ బధిర పాఠశాల ఆవరణలో మొక్కలు పెంచారని ఆరోపించారు. అప్పటి తహసీల్దార్ రామాదేవి సంతకం ఫోర్జరి చేసి పట్టాలు ఇచ్చారని, తహసీల్దార్ గణేష్ వచ్చిన తర్వాత ఫోర్జరి చేశారని వారిపై కేసులు పెట్టారని తెలిపారు. రికార్డులు అతను తన వద్దనే ఉంచుకుని ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శికి అప్పగించకుండా ఉంటే అధికారులు అతని వద్దకు%జూ% వెళ్లిభయ పెట్టకుండా నయనా తీసుకువచ్చారన్నారు. క్రమశిక్షణ చర్యగా త్రిపురారం మండలానికి బదిలీ అయిన ఇంకా అవంతిపురంలో జోక్యం చేసుకుంటున్నాడని అన్నారు. ఇలాంటి అవినీతి పునరావృతం కాకుండ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంసిపీఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు జ్యోతి, డి.మోహన్, ఆశీర్వాదాం, భరత్, ప్రశాంత్ లున్నారు.

# లింగంపల్లి అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే గాంధీ

### రైల్వే అండర్ బ్రిడ్జి కల్వర్టు పనులు త్వరగా పూర్తి చేయాలి



**శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 22( నినాదం న్యూస్):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే గాంధీ అన్నారు. శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్య శాశ్వత పరిష్కారం దిశగా రూ. 4 కోట్ల రూపాయల అంచనావ్యయం తో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్ వరద నీటి కాల్వ నిర్మాణం పనులను గురువారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సంబంధిత శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ పనులు త్వరితగతిన చేపట్టాలని, పనులలో వేగవంతం పెంచాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని ,పనుల నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించాలని, ఎమ్మెల్యే అధికారులకు తెలియచేసారు. కల్వర్ట్ నిర్మాణం పై అధికారులకు సలహాలు,సూచనలు ఇచ్చారు. ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందని , ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు సాంత్వన లభిస్తుందన్నారు. అదేవిధంగా వర్షం పడుతున్న ప్రతి సారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు, వాహన దారులకు,ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం చేపట్టడానికి,శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు వీరేశం గౌడ్,మోహన్ గౌడ్, హఫీజ్పేట్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాలింగ్ గౌతమ్ గౌడ్, మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు యాదగిరి గౌడ్, దొడ్ల రామ కృష్ణ గౌడ్, గడ్డం రవి యాదవ్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# ఇక ప్రభుత్వ ఆసుపత్రిలో కొరత లేని వైద్యం

- **అందుబాటులోకి 26 గురు నర్సులు**
- **అతి త్వరలోనే అన్నిరకాల వైద్యులు**







**ఆర్మూర్, ఫిబ్రవరి 22( నినాదం న్యూస్):** ఆర్మూర్, ప్రభుత్వ 100 పడకల ఆసుపత్రిలో ప్రజల అవసరాల నిమిత్తం, ప్రజాలా ఆరోగ్యం బాగుపడాలన్న సదుద్దేశంతో తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ,దృష్టికి స్థానిక ఆర్మూర్ ఆసుపత్రి పరిస్థితులు,సిబ్బంది కొరతపై స్థానిక సమస్యలపై నివేదిక ఇవ్వడంతో సత్వరమే స్పందించిన ఆరోగ్య శాఖ మంత్రి 26 గురు నర్సింగ్ స్టాఫ్ ను నియమిస్తూ సంబంధిత వైద్య ఆరోగ్య శాఖ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకొని స్పందించి నర్సింగ్ స్టాఫ్ ను నియమించారు. వైద్యుల కొరతపై కూడా త్వరలోనే నియామకాలను చేపడతామని ఆసుపత్రిలో ఉన్న ఇక్విప్మెంట్స్ పై ఉన్నత అధికారులతో సమావేశం నిర్వహించి సమస్యలు పరిష్కరించి పూర్తిస్థాయిలో 100 పడకల ఆసుపత్రిని ప్రజలకు అందుబాటులో తీసుకొస్తామని మంత్రి హామీఇచ్చారు. ఆర్మూర్ నియోజకవర్గ అభివృద్ధికి సహకరిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, వైద్యఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజ నర్సింహ,కుధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరిడెంట్ నాగరాజు,నియోజకవర్గ ఇన్చార్జ్ వినయ్ కుమార్ రెడ్డి,

# భక్తులకు జాతరలో ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ముల్కనూర్ లోని సమ్మక్క జాతర ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఈనెల 21 నుండి 24 వరకు సమ్మక్క- సారలమ్మ జాతర జరుగుతున్న నేపథ్యంలో ముల్కనూర్ లోని జాతర పరిసర ప్రాంతాల్లో తాగునీరు సరఫరా ,పారిశుద్ధ్యం లోపించకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. జాతర పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంలో ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి జంగం పూర్ణచందర్ ప్రత్యేక దృష్టి సారించాడు. జాతరలో సుమారు 90 మంది పారిశుధ్య సిబ్బందితో,11 క్లస్టర్లుగా విభజించి ప్రతిరోజు సేవలు అందిస్తున్నారు. జాతరలో ఎక్కడ చెత్తా,చెదారం లేకుండా పరిశుభ్రంగా ఉంచడంపై భక్తులు సైతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. జాతరలో భక్తులకు త్రాగునీటి కోసం ఆరు వాటర్ ట్యాంకులను ఏర్పాటు చేశారు. గురువారం ముల్కనూర్ సమ్మక్క-సారలమ్మలను దర్శించుకున్న రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పారిశుద్ధ కార్మికులతో ముచ్చటించారు.



ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను కండువాతో సన్మానించి జాతరలో వారు చేస్తున్న సేవలను కొనియాడారు.

**పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాం**

**-జంగం పూర్ణచందర్, ముల్కనూర్ పంచాయతీ కార్యదర్శి**

ముల్కనూర్ సమ్మక్క జాతరలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ



తీసుకుంటున్నాం. మల్టీపర్పస్ వర్కర్లు, పారిశుద్ధ సిబ్బంది కలిసికట్టుగా జాతర పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలవకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాము. మంత్రి పొన్నం ప్రభాకర్ పారిశుద్ధ్య కార్మికులను సన్మానించడం సంతోషంగా ఉంది.



## ఎదురెదురుగా 2 కార్లు ఢీ... పలువురికి గాయాలు



**పాలేరు జనవరి 22(నినాదం న్యూస్):** నేలకొండపల్లి:రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొని ఆరుగురికి గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే గురువారం మండల కేంద్రంలోని ఖమ్మం కోదాడ జాతీయ రహదారిలోని మొరబండ వాగు వద్ద ఖమ్మం నుంచి వస్తున్న కారు కోదాడ వైపు నుంచి ఎదురుగా వెళ్తున్న కారు అతివేగంగా ఢీ కొన్నాయి.దీనితో ఖమ్మంకి చెందిన ఐదుగురికి గాయాలు అయ్యాయి. కార్లు అతి వేగంగా తగలడం వల్ల ఎయిర్ బెలున్స్ ఓపెన్ అయ్యాయి. పెను ప్రమాదం తప్పింది.అయితే ఖమ్మం నగరానికి చెందిన గొల్లపూడి నర్సింహారావు తన కుటుంబ సభ్యులతో ఖమ్మం వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.వెంటనే గాయపడ్డ వారిని అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో ఖమ్మం కోదాడ జాతీయ రహదారిపై భారీగా ట్రాఫిక్ నిలిచింది. ప్రమాదంపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు, ఘటన స్థలానికి చేరుకొని ట్రాఫిక్ ని పునరుద్ధరణ చేస్తున్నారు.

## 2 నుంచి లక్ష్మీచెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలు



**మహేశ్వరం, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** మార్చి 2వ తేదీ నుంచి కేశవగిరిలోని స్వయంభు లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్స వాలు నిర్వహిస్తున్నామని ఆలయ కమిటీ చైర్మన్ జుర్కి సంతోషిరాణా రాజేందర్ తెలి పారు. బ్రహ్మోత్స వాల పోస్టర్ను ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. మార్చి 2వ తేదీ నుంచి 6వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగుతాయని, 4న స్మామివారి కల్యాణం నిర్వహిస్తామ న్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు శ్రీనివాస్ గౌడ్, ఉమా మహేశ్వరి, అర్చన, మీనాక్షి, రవి, రాహుల్, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## జనప్రియ నగర్ ఫేస్ 1నూతన కమిటీ ఎన్నిక



**శేరిలింగంపల్లి , ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్):** హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్-1 కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కు జరిగిన ఎన్నికల్లో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. ఈ మేరకు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు శాంతయ్య ఆధ్వర్యంలో నూతన కార్యవర్గ అధ్యక్షులు జయసూరి, ఉపాధ్యక్షులు మల్లికార్జున్, మల్లేష్,జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రావు,జాయింట్ సెక్రటరీ సురేష్,మర్ధమ్మ, ట్రెసరర్ శ్రీనివాస్,కల్చరల్ సెక్రటరీ ప్రభ,సభ్యులు సత్యనారాయణ,జగన్ మోహన్ రెడ్డి,వాసుదేవ్, బ్రమయ్య,సాంబశివరావు,గణేష్,రమేష్ గురువారం శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులను శాలవతో సన్మానించి అభినందించారు జగదీశ్వర్ గౌడ్. అలాగే కాలనీలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. వాటిని పరిష్కరించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనప్రియ సెంట్రల్ కమిటీ అధ్యక్షులు నల్ల సంజీవ రెడ్డి,నాయకులు కృష్ణ ముదిరాజ్,వీరేందర్ గౌడ్,కూన సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలి

### అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్



**నల్గొండ బ్యూరో, ఫిబ్రవరి 22( నినాదం న్యూస్ ):** రానున్న పార్లమెంట్ ఎన్నికలలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ అన్నారు.గురువారం ఆయన కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఉదయాదిత్యా భవన్లో నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన ఫ్లయింగ్ స్క్వాడ్, స్టాటిస్టికల్ సర్వేలేన్స్ , వీడియో సర్వెలెన్స్, వీడియో వ్యూయింగ్ బృందాలు, తహశీల్దార్లు, ఎంపిడిఓ లకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి పై నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలుకు అధికారులు కట్టుదిట్టంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణ లో భాగంగా ఎన్నికల మార్గదర్శకాలు, నియమావళిపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, వివిధ బృందాలకు కేటాయించిన విధులు, నియమ నిబంధనలను తు.చ. తప్పక పాటిస్తూ క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, ఎప్పటికప్పుడు పరిస్థితులను అంచనా వేస్తూ, ఉన్నతాధికారులకు తగిన సమాచారం అందించాలని చెప్పారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనపై వచ్చే ఫిర్యాదులను పరిష్కరించే సమయంలో జిల్లా స్థాయి నోడల్ అధికారులను సంప్రదించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి లో భాగంగా ఎన్నికల సంఘం సూచించిన యాప్ లు, ఆన్లైన్ విధానం పై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే తీసుకునే చర్యలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల షెడ్యూల్ విడుదలైనప్పటి నుండి ఎన్నికల కోడ్ అమల్లోకి వస్తుందని, కోడ్ అమలులోకి రాగానే నిర్వహించే విధుల పట్ల పూర్తి అవగాహన ఉండాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలులో భాగంగా మద్యం, డబ్బు అక్రమ పంపిణీ పై ప్రత్యేక దృష్టి సారించాలి అన్నారు. అసెంబ్లీ ఎన్నికలు మాదిరిగానే పార్లమెంటు ఎన్నికలను సైతం సమర్థవంతంగా పూర్తి చేయుటకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన కోరారు.

ఈ శిక్షణా కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) జే. శ్రీనివాస్, ఆర్డీవోలు రవి, చెన్నయ్య, దామోదర్, ఎంసిసీ నోడల్ ఆఫీసర్, జడ్పీ డిప్యూటీ .సీఈఓ శ్రీనివాసరావు, శిక్షణ నోడల్ ఆఫీసర్ హుస్సేన్ బాబు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, వివిధ టీముల అధికారులు, వ్యయ పరిశీలకులు, తదితరులు పాల్గొన్నారు.



# యువ రైతును కాల్చి చంపిన కేంద్ర ప్రభుత్వం

- **ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పీక కిరణ్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు,గిట్టుబాటు ధర కల్పిస్తూ, గిట్టుబాటు ధరలకు చట్ట బద్దత కల్పించాలని, స్వామి నాథన్ కమీషన్ సూచనలు అమలు చేయాలని, లకీంపూర్, ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని, కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఢిల్లీలో ఆందోళన చేస్తున్న రైతుల పై, పైశాచిక దాడులు చేస్తూ పంజాబ్, హర్యానా పోలీసులు కాల్పులు జరిపి, 24,ఏండ్ల, యువ రైతును, పొట్టన పెట్టుకున్న, బిజెపి ప్రభుత్వం, ఫాసిస్ట్ విధానాన్ని ఉత్తర తెలంగాణ మాల మహానాడు, తీవ్రంగా ఖండిస్తుంది. రైతు ప్రభుత్వం అని చెప్పి, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేస్తామని, చెప్పి అధికారంలోకి వచ్చిన కేంద్ర బిజెపి ప్రభుత్వం, అధికారంలోకి వచ్చి పది సంవత్సరములు దాటినా ఇచ్చిన హామీలను అమలు అమలు చేయడం లేదని, హర్యానా, పంజాబ్, రాష్ట్రాల రైతులు, గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, ఢిల్లీలో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అలాంటి పరిస్థితుల్లో, రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసే దిశగా, చర్యలు తీసకునేది పోయి, రైతుల పై విచక్షణా రహితంగా దాడులు చేసి, రైతుల ఉద్యమాన్ని, అణచి వేసేందుకు కుట్ర పన్ని, రోడ్డు పై మేకులు దిగ్గొట్టి, హర్యానా పంజాబ్ బార్డర్ లో, రైతుల పై బాష్ప వాయువు ను ప్రయోగించి శత్రువులను తరిమి కొట్టినట్టు, తరిమి కొట్టడం, అమానుషంగా భావిస్తుంది. అదేవిధంగా, నిన్న, హర్యానా పంజాబ్, బార్డర్‌లో, హర్యానా పోలీసులు కాల్పులు జరిపి, 24,సంవత్సరాల, యువ రైతు, శుభ కరణ్, ను, పొట్టన పెట్టుకున్న ఘనత బిజెపి మతతత్వ, ఫాసిస్ట్ దాడులకు నిదర్శనం. రైతులు ఆరు నెలలకు సరిపోయే తిండి సామాగ్రిని తెచ్చుకున్న రైతులను నకిలీ రైతులుగా, గుండాలు గా, పరిగణించడం బిజెపి ప్రభుత్వ, మతోన్మాద పాలనకు అద్దం పడుతుంది, అంటే, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తే, ధనిక రైతులు అవుతారని, ఎల్లప్పుడు, రైతులు పేదవారు గానే బతకాలని, ఆరెస్సెస్ , భావిస్తుంది, కాబట్టి దాని అడుగు జాడలో పయనిస్తున్న, బిజెపి ప్రభుత్వం, ఆరెస్సెస్ అండతో రైతుల పై, విచక్షణా రహితంగా దాడులు చేసి ఆరెస్సెస్, మెప్పు పొందడానికి, మాత్రమే పని చేస్తుంది. తప్పు, ఈ ప్రభుత్వం, ప్రజల ప్రభుత్వం కాదని తేలిపోయింది. ఇప్పటికైనా, రైతులు చేస్తున్న ఉద్యమం న్యాయమైనదని భావిస్తూ, రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు, కల్పించేందుకు, స్వామి నాథన్ కమీషన్ సూచనలు అమలు చేయాలని, వాటికి చట్ట బద్దత కల్పించాలని, పోలీసులు జరిపిన కాల్పుల్లో మరణించిన రైతు కుటుంబానికి, నష్ట పరిహారం, చెల్లించి, వారి కుటుంబాన్ని ఆదుకోవాలని, ఉత్తర తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర కమిటీ. కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ మాల మహానాడు నాయకులు బోడ బాపు వావిళ్ళ రమేషు శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గా

- **మాజీ ఎమ్మెల్యే, రవీంద్ర కుమార్**



**చింతపల్లి, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్)**
మత సామరస్యానికి సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గా ప్రతీకగా నిలిచిందని మాజీ శాసన సభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. మండలంలోని పీకే మల్లెపల్లిలోని సయ్యద్ హజ్రత్ అబాస్ దర్గాలో గురువారం ఆయన ప్రత్యేక పార్ధనలు నిర్వహించారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ను కమిటి సభ్యులు సన్మానించారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్. ఛైర్మన్ ప్రవీణ్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గోపీడి కిష్టారెడ్డి,బిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఉజ్జిని నరేందర్ రావు,కుంభం శ్రీశేలం గౌడ్,దండేకార్ ప్రసాద్,ఈరటి మల్లేష్,అక్రమ్ యాదవ్,రమావత్ కొండల్,అరేకంటి మురళీ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు ఉత్సవాలు



**చింతపల్లి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
మండలంలోని పీకే మల్లెపల్లిలో ఉన్న శ్రీ హజ్రత్ అబ్బాస్ దర్గా షరీఫ్ ఉరుసు ఉత్సవాలను గురువారం అత్యంత ఘనంగా నిర్వహించారు. దర్గా ముత్తావలి మహమ్మద్ చాంద్ పాషా తన స్వగృహం నుంచి అశేష భక్తజన సమూహ మధ్య, విద్యుత్ దీపాల కాంతిలో, మేళతాళాలతో ఒంటె పై ఊరేగింపుగా వచ్చి దర్గా వద్ద పవిత్ర గ్రంధాన్ని సమర్పించారు. అనంతరం భక్తులను ఆశీర్వదించారు. అనంతరం మధ్యాహ్నం భక్తులకు మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి తాసిల్దార్ ఫర్వీన్ షేక్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్గా కమిటీ చైర్మన్ రమేష్ రాజా సయ్యద్ పాషా, మహ్మద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## కంటాత్మకూర్ లో అంగరంగ వైభవంగా మినీ మేడారం జాతర

- **గద్దలపైకి చేరిన అమ్మ వార్లు..**
- **భక్తులతో రద్దీతో కిక్కిరిసిపోయిన ప్రహంగనం..**



**పరకాల, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
నడికూడ మండలం కంటత్మకూరు గ్రామ శివారులో అంగరంగ వైభవంగా రెండేళ్లకు ఒకసారి జరిగే మినీ మేడారం జాతర సమ్మక్క సారలమ్మ ఆలయ చైర్మన్ రాయుడి రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా ఏర్పాట్లు చేసి జాతర నిర్వహించడం జరుగుచున్నది. సమ్మక్క సారలమ్మ వనం నుండి గద్దెల పైకి చేరడంతో భక్తజనం ఆలయ ప్రాంగణంలో మొక్కులు చెల్లించుకోవడానికి భక్తుల రద్దీతో కిక్కిరిసిపోయింది. నిలువెత్తు బంగారంతో భక్తులు అమ్మవార్ల చెంతకు చేరి కోరిన కోరికలు తీర్చాలే తల్లి అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించి కానుకలు ముట్ట చెప్పడం జరుగుతున్నది. భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా వైద్య అధికారులు పోలీసు అధికారులు పలు శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ రాయుడి రాజిరెడ్డి మాట్లాడుతూ అమ్మవార్ల ఆలయ చైర్మన్ బాధ్యతలు చేపట్టి జాతర నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని నన్ను నమ్మి నాకు ఈ బాధ్యతలు అప్పజెప్పిన పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డికి కాంగ్రెస్ నడి కూడ మండల పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. రెండేళ్లకొకసారి జరిగే ఈ మినీ మేడారం జాతర ఈ సంవత్సరం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతున్నదని భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందని భక్తుల సంఖ్య అధికంగా పెరిగిందని వారు అన్నారు.

## పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

- **డాక్టర్ లక్ష్మీ ప్రసన్న**



**కోదాడ, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి లక్ష్మీప్రసన్న అన్నారు.మార్చి, 3, 2024 న జరిగే పల్స్ పోలియో కార్యక్రమం నిర్వహణ పై ఆరోగ్య కార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్లకు, ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం గురువారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం త్రిపురవరంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ... పల్స్ పోలియో కార్యక్రమం కు మండల స్థాయి అధికారుల సహకారం ఉండాలని, స్పెషల్ ఆఫీసర్ల, గ్రామ కార్యదర్శుల , అంగన్వాడీ సిబ్బంది తో సమన్వయం సహకారం చాలా ముఖ్యమైందని తెలిపారు. 26 పల్స్ పోలియో బూతులలో పోలియో చుక్కలు వేస్తారని, 4,5 తారీకులలో ఇంటింటి కార్యక్రమం ఉంటుందని తెలిపారు. . ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యాధికారులు హరినాథ్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆరోగ్య విస్తరణ అధికారి సురేందర్ , హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు , ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## కోదాడకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాక

**కోదాడ టౌన్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**



కోదాడ కోర్టు నూతన బిల్డింగ్ శంకుస్థాపనకు,సబ్ కోర్ట్, అదరపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టుల ప్రారంభోత్సవానికి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధేతో పాటు నలుగురు హైకోర్టు న్యాయమూర్తులు కోదాడకు రానున్నారు. వారి రాక సందర్భంగా గురువారం కోదాడ బార్ అసోసియేషన్ నాయకులతో కలిసి అదనపు జూనియర్ సివిల్ జడ్జి భవ్య శంకుస్థాపనకు, కోర్టుల ప్రారంభోత్సవానికి సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు దేవబత్తినినాగార్జున,ఉపాధ్యక్షులు గాలిశ్రీనివాస్ నాయుడు, సెక్రటరీ శరత్ బాబు,జాయింట్ సెక్రటరీ సీతారామరాజు, సీనియర్,జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను సన్మానించిన వయోవృద్ధుల సంక్షేమ సంఘం



**పరకాల, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
పరకాల మునిసిపాలిటీ నూతన కమిషనర్‌గా విధుల్లోకి చేరిన నరసింహని గురువారం వయోవృద్ధుల సంక్షేమ సంఘం పరకాల సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు ఈ సందర్భంగా వారు పరకాల చారిత్రక పర్యాటక స్థలమైన అమరధామం లో ఉన్న సమస్యలను విన్నవించి వినతి పత్రం సమర్పించారు .పరకాల పట్టణానికి తలమానికంగా నిలిచిన అమరధామం ఒక చారిత్రక చిహ్నం అట్టి ప్రదేశం నిరాధారణకు గురైందని విగ్రహాలు రంగులు వెలిసిపోయి బీటలు వాడుతున్నాయని పునాది గోడలు పగుళ్లు చూపుతున్నాయని మునిసిపల్ కమిషనర్ కు సీనియర్ సిటిజన్స్ సమర్పించిన వినతి పత్రంలో పేర్కొన్నారు అమరధామం ఆవరణలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని ఓపెన్ జిమ్ లో పాడైన పరికరాలను మరమ్మతు చేయించాలని అదేవిధంగా పరకాల మునిసిపాలిటీ నుండి నిధులు కేటాయించి అమరధామం మరమ్మతులు చేపట్టి మనకు నిలిచిన ఏకైక చారిత్రక చాన్నాన్ని పదులపరుచుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ సొసైటీ పరకాల గౌరవాధ్యక్షులు బూసి ప్రభాకర్ రెడ్డి. అధ్యక్షులు రేపాల నరసింహ రాములు. ప్రధాన కార్యదర్శి కోడెపాక సమ్మయ్య. కోశాధికారి ఎడ్ల సుధాకర్. సహాయ కార్యదర్శి బాణాల మొగిలయ్య. ఉపాధ్యక్షులు పోరండ్ల కైలాసం. కార్యవర్గ సభ్యులు రేగూరి రాఘవరెడ్డి. ముదురుకోళ్ల సంపత్. తదితరులు పాల్గొన్నారు.

## జాతరలో ప్లాస్టిక్ నిర్మూలనపై అవగాహన కార్యక్రమాలు

- **అమ్మవారిపేటలో ప్లాస్టిక్ నిషేదంపై చైతన్యం**

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**



బల్దియా పరిధి 44 వ డివిజన్ అమ్మవారి పేట లో కొనసాగుతున్న సమ్మక్క- సారలమ్మ జాతర జరుగుతున్న నేపద్యం లో ప్లాస్టిక్ ను నిషేధించి పర్యావరణ హితం కోరుతూ బల్దియా అధికారులు భక్తులకు అవగాహన కల్పిస్తున్నట్లు జాతర శానిటేషన్ ప్రత్యేక అధికారి, బయలజిస్ట్ జీ మాధవ రెడ్డి తెలిపారు.ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ జాతర కొనసాగుతున్న ప్రస్తుత తరుణం లో నిత్యం శానిటేషన్ కార్యక్రమాలను పర్యవేక్షించడం తో పాటు ,ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం ద్వారా పర్యావరణ హితం నకు దోహద పడవచ్చునని, ప్లాస్టిక్ ను విడనాడడం ద్వారా క్యాన్సర్ వ్యాధి బారిన పడకుండా రక్షణ పొందవచ్చునని భక్తులకు అవగాహన కలిగిస్తున్నామని, జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం తల్లుల కొలువైన ప్రాంతం లో డస్ట్ బిన్ లను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమములో శానిటరీ సూపర్వైజర్ భాస్కర్, శానిటరీ ఇన్స్పెక్టర్ యాదయ్య, సిబ్బంది మల్లయ్య,కుమార స్వామి, షకీల్, శివ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# గవద బిళ్లల వ్యాధిపై అవగాహన అవసరం

- **ఇది వైరస్ వల్ల వ్యాప్తి, ఆంటీ బయోటిక్స్ వల్ల నిరుపయోగం**
- **పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ అల్లం రమ**

**కేసముద్రం, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
గవద బిళ్లలు వచ్చాయని ప్రజలు అశ్రద్ధచేయవద్దనీ డాక్టర్ సలహాలు సూచనలు తప్పక తీసుకోవాలని పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ అల్లం రమ సూచించారు. కేసముద్రం మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేసన ఆమె మాట్లాడుతూ... గత కొన్ని వారాలుగా రాష్ట్రంలోని చాలా చోట్ల గవద బిళ్లల వ్యాధి కనిపిస్తుందని, గవద బిళ్లల వ్యాధిని సాధారణంగ చెంప గడ్డలు అంటారని తెలిపారు. ఈ వ్యాధిని ఇంగ్లిష్ లో మంప్స్ అనీ, వైద్య పరిభాషలో అక్యూట్ వైరల్ పారోటైటిస్, ఎపిడెమిక్ పారోటైటిస్ లేదా పారోటైటిస్ అంటారని తెలిపారు. ఈ వ్యాధి ఆడ, మగ, పిల్లలు, పెద్దలు ఎవరిలోనైనా రావచ్చని, గవద బిళ్లల వ్యాధికి మంప్స్ వైరస్ కారణం అని ఉమ్మి, శ్లేష్యం. తుంపరల ద్వారా వ్యాధి వ్యాప్తి జరుగుతుందన్నారు. ఒక రోగి నుండి పన్నెండు మంది కొత్త వ్యక్తులకు వ్యాధి సోకవచ్చని, పారోటైటిస్ కు లాలాజల గ్రంథుల శోష అని అర్థమని, లాలాజుల గ్రంథులు మూడు జతలని, ఒక జత చెవుల ముందు వైపు, ఇంకొక జత దేవరల కింద, ఇంకొక జత నాలుక దిగువన ఉంటయాని పేర్కొన్నారు. ఈ మంప్స్ ఒక ప్రక్క లేదా రెండు ప్రక్కల రావచ్చని చెవుల ముందు నుండి దవడ కింది దాక వాపు నొప్పి,దవడ కీలు నొప్పి ఉంటాయని జ్వరం, నిస్త్రాణ, అరుచి ఇతర లక్షణాలన్నారు. కొందరిలో క్లోమం, కీళ్లు, వృషణాలు, అండాశయాలు, మెదడు, చెవి వంటి ఇతర అవయవాల మీద కూడ ప్రభావం పడుతుందని, కౌమార దశలో చెంప గడ్డల వలన భవిష్యత్తులో వంధ్యత్వం వచ్చే ప్రమాదం ఉన్నదన్నారు. బాధితుల లక్షణాలను బట్టి ప్రత్యేక పరీక్షలు లేకుండనే వ్యాధి నిర్ధారణ చేయవచ్చని, చికిత్స కూడా లక్షణాలను బట్టి ఉంటుందని తెలిపారు. సాధారణంగ నొప్పి నివారణ ఔషధాలు, ఇతర అవయవాలు ప్రభావితమైనప్పుడు ప్రత్యేక ఔషధాలు ఇవ్వవలసి ఉంటుందని, ఇది వైరస్ వల్ల వచ్చే వ్యాధి కనుక అంటీబయోటిక్స్ తో ప్రయోజనం ఉండదని చెప్పారు. నొప్పి ఉన్న చోట వేడి కాపడం వల్ల ఉపశమనం లభిస్తుందని, మెత్తటి వేడి వేడి ఆహారం మంచిదని, జావ వంటి ద్రవాహారం, నీరు ఎక్కువ తీసుకోవాలని శీతల పానీయాలు, పుల్లని పండ్లు, పండ్ల రసాలు తీసుకోవద్దని తెలిపారు. వ్యాధి మామూలుగ ఒక వారంలో తగ్గిపోతుందని కొందరిలో మాత్రం కొన్ని శాశ్వత దుష్పరిణామాలు మిగిలి పోవచ్చన్నారు. ప్రాణహాని అరుదని, వ్యాధిగ్రస్తులు తమ నుంచి ఇతరులకు వ్యాధి సోకకుండా సామాజిక బాధ్యత తీసుకోవాలెనని క్లోర్ హెక్సిడిన్ ద్రవంతో నోటిని రోజుకు కనీసం రెండు సార్లు బాగా పుక్కించాలని తెలిపారు. ప్రయాణాలు చేయవద్దని వారం పాటు మిగతా వారితో కలువకుండ ఐసోలేశన్ పాటించాలి అని పేర్కొన్నారు. మాస్క్ ధరించాలని సూచించారు..



**ప్రభుత్వం చేపట్టవలసిన చర్యలు**

వైద్య కళాశాలల నుంచి బృందాలను ఆయా ప్రాంతాలకు పంపి నమూనా పరీక్షలు చేయించి వ్యాధికారక సూక్ష్మజీవిని గుర్తించాలి. ఆరోగ్య శాఖ ద్వారా జనాలకు వ్యాధి గురించి అవగాహన కలిగించి, బాధితులకు చికిత్స అందించాలి. ప్రజలకు ఆరోగ్య మార్గదర్శకాలు జారీ చేయాలి. పాఠశాలలు, కార్యాలయాలు, ఇతర పని ప్రదేశాలు, సభలు, జాతరలు, ప్రయాణాలు, మనుషులు, ఉండే వాటంతట. పాటించవలసిన జాగ్రత్తలు అమలు చేయాలి. ఇంటిగ్రేటెడ్ డిసీస్ సర్వేయిలన్స్ ప్రొగ్రామ్ లో మంప్స్ ను చేర్చి కేస్ల సంఖ్యను ఎప్పటికప్పుడు సేకరించాలె. ఇది వాక్సిడ్ ద్వార నివారించ కలిగిన వ్యాధి కనుక సామూహిక వాక్సినేషన్ చేపట్టాలె. నేషనల్ ఇమ్యునైసేషన్ షెడ్యూల్ లో ఎం ఎం ఆర్ వాక్సిన్ ను. చేర్చాలె. ఈ వ్యాధి ఇప్పటికే ఎపిడెమిక్ స్థాయికి చేరువలో ఉన్నది. తక్షణమే కట్టడి చర్యలు చేపట్టక పోతే చాలా ఆర్థిక, సామాజిక, వ్యక్తిగత నష్టం వాటిల్లదని తెలిపారు.

## టీఎస్‌పీఎస్‌సీలో హరిజంటల్ విధానాన్ని తీసివేయాలి

**వరంగల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**



టిఎస్పీఎస్సీ నిర్వహించే పోటీ పరీక్షల్లో మహిళలకు హరిజంటల్ విద్యా విధానాన్ని తీసివేయాలని, అంబేద్కర్ జంక్షన్ వద్ద విద్యార్థినిల నిరసన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా విద్యార్థినిలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా కోచింగ్ సెంటర్లలో వేలాది రూపాయలు ఖర్చు పెడుతూ కోచింగ్ తీసుకొని ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం టీఎస్పీఎస్సీలో హరి జంటల్ విధానాన్ని తీసుకురావడం వల్ల మహిళలకు తీవ్ర నష్టం జరుగుతుందని, అదేవిధంగా గత పాలకులు చేసిన తప్పిదాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తే నిరుద్యోగ మహిళలు సహించేది లేదని, వారు హెచ్చరిక జారీ చేశారు.మహిళల ను దృష్టిలో పెట్టుకొని వర్టికల్ విధానాన్ని అమలులోకి తీసుకురావాలని, రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి విన్న వించుకుంటున్నాం. హరిజంటల్ విధానాన్ని రద్దు చేయకుండా టీఎస్పీఎస్సీ పరీక్షలు నిర్వహిస్తే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ మహిళలను ఐక్యం చేసి పోరాటాలు, ఆందోళనలు, చేస్తామని హెచ్చరిక జారీ చేశారు. ఈ కార్యక్రమంలో మమత, అనూష, స్వాతి, అనిత, వసంత, కవిత, తదితరులు పాల్గొన్నారు.

# సేవాలాల్ మహరాజ్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలి

**ఎమ్మెల్యే బాలు నాయక్**

**చింతపల్లి, ఫిబ్రవరి 23 (నినాదం న్యూస్)**
సేవాలాల్ మహరాజ్ జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. దేవరకొండ పట్టణంలో గురువారం ప్రభుత్వ ఆధ్వర్యంలో ఘనంగా సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సేవాలాల్ జయంతి దినాన్ని సెలవు దినంగా ప్రకటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.ఈసమావేశంలో డి టి డబ్ల్యు ఒ.రాజ్ కుమార్ , ఆర్డీవో శ్రీరాములు, బంజారా సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ నాయక్ , జిల్లా ప్రధాన కార్యదర్శి బిక్కు నాయక్, నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్ , మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నర్సింహ, ఎంపిపిలు జానీ యాదవ్, పార్వతి ,జడ్పీటీసీలు బాలు , బుజ్జి , పి ఎ సి ఎస్. చైర్మన్ డాక్టర్ వెనుధర్ రెడ్డి , బంజారా సంఘం నాయకులు పాపా నాయక్ ,పాండు నాయక్, లక్పతి నాయక్ ,నారాయణ నాయక్ , యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొర్ర రాంసింగ్ నాయక్, జర్పుల లక్ష్మీ తిరుపతి, నియోజకవర్గ అధ్యక్షుడు కిన్నెర హరికృష్ణ , ఎన్ఎస్‌యుఐ అధ్యక్షుడు కుమార్, కొర్ర బాలకృష్ణ , నాగరాజ్ నాయక్, కమ్మీ నాయక్.సుభాష్ నాయక్.,రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## ఒక లక్ష్యంతో ముందుకు వెళ్లాలి

- మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్



**మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం పెట్టుకొని చదువు సాగించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ సూచించారు. గిరిజన విద్యార్థి సంఘము ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సు లో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుకునే సమయంలో సెల్ ఫోన్.. సినిమాలు వంటి అంశాలపై దృష్టి పెట్టవద్దని కోరారు. చదువుకునే పిల్లలకు తల్లితండ్రులు సెల్ ఫోన్లు ఇవ్వవద్దని కోరారు. చాలా మంది సామజిక మాధ్యమాలు, సెల్ ఫోన్ లో ఆట లపై దృష్టి సారించి చదువుని నిర్లక్ష్యం చేస్తున్నారని చేప్పారు. సినిమాలు, టీవీ , సెల్ ఫోన్ కి చదువుకునే సమయం లో దూరం పెడితే అనుకున్నా లక్ష్యం చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇతర పిల్లలతో తలిదండ్రులు వారి పిల్లలను పోల్చవద్దని, వారిలో ఉన్న ఆసక్తి గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. పెద్దగా అయిన తరువాత తల్లిదండ్రులని జాగ్రత్తగా చూసుకోవాలని, నిర్లక్ష్యం వహించవద్దని కోరారు. చాలా మంది చదివించి ఉన్నత స్థానాలకు తీసుకువచ్చిన తల్లితండ్రులను నిర్లక్ష్యం చేసి అనాథ ఆశ్రమాలలో పెడుతున్నారని, ఎవరు ఇలా చేయవద్దని చెప్పారు. పది మందికి సహాయ పడటం తో పాటు సహాయం చేసిన వారిని మరిచిపోవద్దని చెప్పారు. ప్రతిపక్షంలో ఉన్న మహబూబ్ నగర్ అభివృద్ధి గురించే ఆలోచన చేస్తామని తెలిపారు. అబద్దలు.. అసత్య ప్రచారాలు ఒకసారే జనం నమ్ముతారు.. తరువాత నిజం తెలుసుకొని మా వెంట ఉంటారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమం లో మాజీ గ్రంధాలయ సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బల్దియా సమావేశం రసాభాస

- మీడియా సమక్షంలోనే సమావేశం జరుగాలన్న ప్రతిపక్షాలు
- బలవంతంగా పోలీసులచే మీడియా బయటకు
- 274 కోట్ల అంచనా బడ్జెట్ కు ఆమోదం


**నిజామాబాద్ ప్రతినిది, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
అసెంబ్లీ ఎన్నికల తర్వాత తొలిసారి జరిగిన నిజామాబాద్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశం రసాబాసగా జరిగింది. 2024-25 ఆర్థిక సంవత్సరానికి గాను నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశం



నగర మేయర్ దండు నీతూ కిరణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి తొలిసారిగా ఎక్స్ ఆఫిషియో హొదాలో ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ తో పాటు జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు హాజరయ్యారు. సమావేశం ప్రారంభం కాగానే మీడియాను సమావేశంలోకి అనుమతించాలని కాంగ్రెస్, బీజేపీ కార్పొరేటర్లు పట్టుబట్టారు. వారిని బీఆర్ఎస్ మిత్రపక్షమైన ఎంఐఎం కూడా మద్దతు పలికింది. అయితే అవేమి పట్టించుకోకుండానే సమావేశాన్ని నడిపించేందుకు యత్నించగా ప్రతిపక్ష కార్పొరేటర్లు ఆందోళనకు దిగారు. అయితే పోలీసుల సహాయంతో మీడియాను బయటకు పంపించి సమావేశాన్ని నిర్వహించారు. బడ్జెట్ సమావేశాన్ని ఉద్దేశించి మేయర్ నీతూ కిరణ్ మాట్లాడుతూ మేయర్ 2024-25 సంవత్సరానికి సుమారు రూ. 274 కోట్ల అంచనా బడ్జెట్ ను ప్రవేశ పెట్టినట్లు తెలిపారు. ఈ బడ్జెట్ లో మున్సిపల్ ఆదాయం సుమారు 90కోట్లు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి సుమారు 177 కోట్ల నిధులు గ్రాంట్ల ద్వారా వచ్చే అవకాశం ఉందని తెలిపారు. మున్సిపల్ ఆదాయం నుండి మౌలిక సదుపాయాల నిర్వహణ చేయటం జరుగుతుందని అన్నారు. సమావేశానికి ముందు కార్పొరేటర్లు సమస్యలపై చర్చించాలని కోరగా మేయర్ అనుమతించి సభ్యుల ప్రశ్నలకు అధికారులతో వివరణ ఇచ్చారు. సమావేశానికి హాజరైన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే లను నగర మేయర్ పుష్పగుచ్చని అందించి స్వాగతం పలికారు. నగర అభివృద్ధికి నిధుల సమీకరణకు సహకరించాలని విజ్ఞప్తి చేసారు.

## ప్రజల అందుబాటులోకి క్రితిక ఆయుర్వేదిక్ దవాఖాన

- మొట్టమొదటిసారి ఆర్మూర్‌లో
- కేరళ తరహాలో ఆయుర్వేద వైద్యం



**ఆర్మూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
ఆర్మూర్, పట్టణ కేంద్రంలో ని భాషిత పాఠశాల సమీపంలోని నూతనంగా ఏర్పడిన క్రితిక ఆయుర్వేదిక్ ధవాఖాన ను గురువారం డాక్టర్ మధు శేఖర్, ప్రభుత్వ ఏరియా ధవాఖాన సూపర్ డెంట్ డాక్టర్ నాగరాజు, హాజరై ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆర్మూర్ లో క్రితిక ఆయుర్వేదిక్ ధవాఖాన ప్రారంభించడం గొప్ప విషయమని వారు అన్నారు. అలాగే ఆయుర్వేదిక్ కాన్సల్టెంట్ డాక్టర్ ప్రవీణ్, ఆయుర్వేదిక్ కాన్సల్టెంట్ పిజీసన్ డాక్టర్ తేజస్వ,ని లు మాట్లాడుతూ చర్మ సంబంధిత వ్యాధులు.దీర్ఘకలిక వ్యాధులు మలద్వారా సంబంధిత వ్యాధులు. (అర్షమొలలు భగంధరం. ఫిజెర్.) స్త్రీ సంబంధిత వ్యాధులు. మొదలగు వాటికీ చికిత్స చేయబడునుక్రితిక ఆయుర్వేద హాస్పిటల్ ఆర్మూర్ నిజామాబాదునందు లభించు సేవలు మల ద్వారా సమస్యలు అయినటువంటి పైల్స్, ఫీజర్, ఫిస్టులా, కు ఆధునిక ఆయుర్వేద చికిత్సపద్ధతులు లభించును దీర్ఘకాలిక మోకాలి నొప్పులు చర్మ సంబంధిత వ్యాధులు,నిద్ర లేమి ,మైగ్రేన్ , సైనుసైటిస్ ,వారికోస్ వేయిన్స్ క చికిత్స లభించునునని ఈ అవకాశాన్ని ఆర్మూర్ డివిజన్ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో డాక్టర్.ఏం సురేష్,డాక్టర్. వి రామకృష్ణ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్‌రెడ్డి పాలనపై ప్రజల హర్షం

- బిజెపి నాయకులది సంకల్పయాత్ర కాదు..విహారయాత్రలు
- డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి

**మహబూబ్‌నగర్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కూడా కాలేదని, సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీజేపీ నాయకులు చేపట్టిన సంకల్పయాత్ర కాదు విహారయాత్రలా ఉందని ఎద్దేవాచేశారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లో రెండు గ్యారంటీ పథకాలు అమలుచేశామని, మరో వారం రోజుల్లో 200 యూనిట్ల వరకు ఉచిత విద్య, రూ.500కే సిలిండర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ రోజు బీజేపీ పాలితరాష్ట్రాలు:కూడా తెలంగాణ మాడల్ ను ఆదర్శంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, కేంద్రమంత్రిగా ఉండి జిల్లాకు ఏమిచేశారో చెప్పాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో విఫలమయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా లబ్దిపొంది ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ కేంద్రం నుంచి జిల్లాకు ఏ పనులు తీసుకొచ్చారో, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హోదా కోసం ఎందుకు మాట్లాడలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాకు మంజూరైన సైనిక్ స్కూల్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి తరలిపోయినప్పుడూ డీకే అరుణ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. కర్నాటకలోని అప్పర్ బద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడంతో నడిగడ్డ ప్రాంతంలోని 80వేల ఎకరాలకు నష్టం జరిగిందన్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులు కాంగ్రెస్ అధికారంలోకి ఉన్నప్పుడూ కట్టినవి అని గుర్తుచేశారు. దేశాన్ని ఆర్థిక, ఐటీ రంగాల్లో అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. బీఆర్ఎస్, బీజేపీలు ఒక్కటేనని ,ఈ విషయం ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు తెలిసిందన్నారు. ఉమ్మడి



జిల్లాలో రెండు, తెలంగాణలో 14 ఎంపీ సీట్లు -కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో జిల్లా మీడియాసెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్‌అలీ, ఫయాజ్, పకృద్దీన్ ఖురేషి, అబ్దుల్ హక్, సుబాష్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ అరవింద్ జిల్లాకు చేసింది శూన్యం

- దేవుళ్ళతో రాజకీయాలు చేయొద్దు
- బీఆర్ఎస్, బీజేపీలను ప్రజలు నమ్మరు
- ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఐదేళ్ల కాలంలో జిల్లాకు చేసింది శూన్యమని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎంపీగా అరవింద్ గెలిచిందే ప్రజలను బాండ్ పేపర్ రాజకీయంతోనని మోడిచేత ప్రకటించిన పసుపు బోర్డును స్థాపించకుండా పేపర్లకే పరిమితం చేశారన్నారు. ఎంపీగా అరవింద్ ఉండి నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ను ఎందుకు స్మార్ట్ సిటి చేయలేదని ప్రశ్నించారు. నిజామాబాద్ కన్నా కరీంనగర్ చిన్న నగరమని దాదాపు 90 ఏళ్ల చరిత్ర కలిగిన బల్దియాలో గ్రీన్ సిటిగా ఎంపిక కావడానికి అరవింద్ అ సమర్థతే కారణమన్నారు. తనకు ఇతరులకు దైవభక్తి ఎక్కువనేనని తాము కూడా దేవుళ్ళను పూజిస్తామని బీజేపీ వాళ్ళ లాగా దేవుళ్ళతో రాజకీయం చేయొద్దన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఎవరిని గెలిపించాలో డిసైడ్ అయ్యారన్నారు. జిల్లా ప్రజలకు ఎవరిని ఎక్కడ ఉంచాలో తెలుసని అందుకే గత పార్లమెంట్ ఎన్నికల్లో కేసీఆర్



కూతురిని ఓడించారని గుర్తు చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 14 సీట్లు గెలుస్తుందని, అందులో మొదటిది నిజామాబాద్ ఎంపీ స్థానమని అన్నారు. గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ వైపు ఉండి ప్రభుత్వానికి మద్దతు తెలిపారన్నారు. హైదరాబాద్ లో కాంగ్రెస్ ను ఎందుకు గెలపించలేదని ప్రజలు ఇప్పుడు అంతర్మథనం చెందుతున్నారని, ఇప్పుడు వారు కూడా పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు మద్దతు తెలుపుతారన్నారు. అందరి హకారంతో తాను ఎమ్మెల్సీ గా నియమితులు అయ్యానని, 35సంవత్స రాల తరువాత పదవీ లభించిందన్నారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు తాహెర్, ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర అధ్యక్షులు కేశ వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులోకి దొండి ఫార్మసీ ప్రారంభం



**ఆర్మూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
ఆర్మూర్, పట్టణ కేంద్రంలో ని మహాలక్ష్మి కాలోనిలో గురువారం దొండి ఫార్మసి మెడికల్ ప్రారంభించారు.ఈ సందర్బంగా దొండి రవీందర్, దొండి గణేష్, లు మాట్లాడుతూ ఆర్మూర్ పట్టణ ప్రజలకు అన్ని రకాల మందులు అందుబాటలో ఉంటాయని వారు తెలిపారు. దొండి ఫార్మసీ ద్వారా ప్రజలకు అందుబాటులో మందులను ఉంచుతామని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలనుండి ఆర్మూర్ డివిజన్ ప్రజలకు సరాసమైనా ధరలకు దొండి మెడికల్ ద్వారా సేవలు అందిస్తున్నామని దొండి మెడికల్ ను ఆదరించినట్లే దొండి ఫార్మసి ని కూడా అలాగే అందరించాలని కస్టమర్లను ప్రజలను కోరారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమములో. దొండి అశోక్,దొండి వాణి, దొండి అరుణ్, కుటుంబ సభ్యులు బంధువులు మెడికల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వాన్ని చాటుకున్న సీఐ

- నిండు గర్భిణిని పోలీస్ వాహనంలో ఆసుపత్రికి తరలింపు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
భూపాల్‌పల్లి సీఐ నరేష్ కుమార్ మానవత్వాన్ని చాటుకున్నారు . వివరాల్లోకి వెళ్తే భూపాలపల్లి మండల అటవీ గ్రామాల వెంట మేడారం జాతర కు వెళ్లే రహదారి ఉండడంతో భూపాల్‌పల్లి ములుగు జిల్లాల పోలీస్ యంత్రాంగం వన్ వే చేసింది. దీంతో భూపాలపల్లి మండలంలోని అడవి గ్రామ ప్రజలకు సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. దీంతో చికెన్ పల్లి గ్రామానికి చెందిన బొడ్డు సమత 9 నెలల గర్భవతిగా ఉంది. ఆమెకు పురిటి నొప్పులు రావడంతో ఆమె బంధువులు వాహనం కోసం గంటసేపు నుండి నిరీక్షిస్తున్నారు. అంతలోనే ట్రాఫిక్ పెట్రోలింగ్ నిర్వహిస్తున్న భూపాల్ పల్లి సిఐ నరేష్ కుమార్ వారిని గమనించి వెంటనే తన



వాహనంలో గర్భవతి బొడ్డు సమతను తన వాహనంలో భూపాలపల్లి ప్రభుత్వ ఆసుపత్రి తరలించి అక్కడి డాక్టర్లతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. దీంతో సమత కుటుంబ సభ్యులు సిఐకి ధన్యవాదాలు తెలిపారు. సరైన సమయంలో వాహనాన్ని సమకూర్చి ఆసుపత్రికి వెళ్లే విధంగా సహాయపడ్డారని దాంతో సమతకు కుమారుడు పుట్టాడని తమ సంతోషాన్ని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

## ముల్కనూర్ సమ్మక్కను దర్శించుకున్న మంత్రి పొన్నం



**భీమదేవరపల్లి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
గురువారం హుస్నాబాద్ నియోజక వర్గంలోనీ భీమదేవరపల్లి మండలంలో తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటించారు మండలంలోని ముల్కనూర్, కొత్తకొండ, ఎర్రబెల్లి గ్రామాల సమ్మక్క- సారలమ్మలను దర్శించుకుని ఎత్తు బంగారం తో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా జాతరలో భక్తులకు కల్పించిన వసతులు, సౌకర్యాలను గూర్చి అధికారులను అడిగి తెలుసుకున్నారు. జాతరలో విశిష్ట సేవలు అందిస్తున్న పారిశుధ్య కార్మికులతో ముచ్చటించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే మేడారం జాతరకు జాతీయ హెూదా కల్పిస్తామని అన్నారు. వనదేవతల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని తల్లులను కోరినట్లు చెప్పారు. మేడారం జాతర గూర్చి ప్రత్యేకంగా 6 వేల బస్సులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా అన్ని ఏర్పాట్లను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో జాతర చైర్మన్ మాడుగుల వీరస్వామి, కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు ఊసకోయిల ప్రకాష్, చంద్రశేఖర్ గుప్తా, కొలుగూరి రాజు, ఆదరి రవీందర్, మాడుగుల గోపి, చిట్టెంపల్లి ఐలయ్య, కొత్తకొండ ఆలయ కార్య నిర్వహణ అధికారి కిషన్ రావు, జాతర కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటర్మీడియట్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

- ఇంటర్ విద్యాశాఖ అధికారి రఘురాజ్

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల నిర్వహణలో చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంట్ ఆఫీసర్లు కీలకమని జిల్లా ఇంటర్ విద్యాధికారి, పరీక్షల నిర్వహణ కన్వీనర్ రఘురాజ్ అన్నారు. గురువారం నిజామాబాద్ ప్రభుత్వ బాలుర(ఖిల్లా) జూనియర్ కళాశాలలో అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘురాజ్ మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. నియమ నిబంధనల ప్రకారమే ప్రతి ఒక్కరూ నడుచుకోవాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కమిటీని సంప్రదించాలన్నారు. ఉదయం 9 గంటల తర్వాత సెంటర్లలోకి విద్యార్థులను అనుమతించరాదని ఆదేశించారు. పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులుగా రవి కుమార్, రజియుద్దీన్ అస్లం, దేవరాంను



నియమించారు. కార్యక్రమంలో బాలుర కళాశాల ప్రిన్సిపల్ యాకినుద్దీన్, హైపవర్ కమిటీ డాక్టర్ చిరంజీవి, చిన్నయ్య, ప్రభుత్వ అధ్యాపకుల సంఘాల నాయకులు నర్సయ్య, లక్ష్మీనారాయణ, భాస్కర్ పాల్గొన్నారు.

# కుల గణతోనే వర్గీకరణ సాధ్యం

- మాదిగ జేపీసీ చైర్మన్ పిడమర్తి రవి

**నిజామాబాద్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
కులగణతోనే ఎస్సీ వర్గీకరణ అన్ని కులాల సమస్యలకు పరిష్కారం లభిస్తుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్, మాదిగ సంఘాల రాష్ట్ర చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. మాదిగల జోడో యాత్ర లో భాగంగా గురువారం నిజామాబాద్ నగరంలోని గౌతమ్ నగర్ చౌరస్తాలో మాదిగల జోడోయాత్ర సాగింది. ఈ సందర్భంగా పిడమర్తి రవి మాట్లాడుతూ "కుల గణననా చేయకుండా బిజెపి ప్రభుత్వం కుట్ర చేస్తుందని తద్వారా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలలో సుదీర్ఘంగా ఉన్న సమస్యలు అలాగే ఉండిపోయాయని కేవలం కులగననా చేస్తేనే ఎస్సీ వర్గీకరణ సాధ్యమవుతుందని అన్నారు. ఉత్తర తెలంగాణ ప్రజలు అల్లర్లను మతవిద్వేషాలకు తావునీయకుండా బిజెపి పార్టీని రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించి తీరాలని ఆయన పిలుపునిచ్చారు. కేవలం మాదిగలకు మాయమాటలు చెప్పి మాదిగల ఓట్ల ద్వారానే ఉత్తర తెలంగాణలో బిజెపి పార్టీ అసెంబ్లీ స్థానాలు గెలుచుకుందని మాదగలకు ఇచ్చిన హామీని నెరవేర్చకుండా కమిటీలతో కాలయాపన చేస్తుందని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ క్రైస్తవ వ్యతిరేకి పార్టీ కేవలం బిజెపి పార్టీనే అని అన్నారు. మాదిగలు బిజెపి పార్టీకి ఓటు వేస్తే ఈసారి కేంద్రంలో అధికారం కోల్పోతున్న ఆ పార్టీ మాదిగల సమస్యలు చెప్పుకోవడానికి అధికార కాంగ్రెస్ పార్టీ తో ఇబ్బందిగా ఉంటుందని అన్నారు నిజాంబాద్ జిల్లాలో మాదిగల జోడోయాత్ర విజయవంతం కావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. శుక్రవారం పెద్దపల్లి కరీంనగర్లలో మాదిగల జోడో యాత్ర ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జే ఏ సి జిల్లా నాయకులు బరికుంటా శ్రీనివాస్ , మాల్యాల గోవర్ధన్,మల్లని శివ,శివకుమార్ విజయ్ కుమార్ మహేందర్, నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు బుదాల బాబురావు, తెలంగాణ మాదిగ సంక్షేమ సంఘం రాష్ట్ర



అధ్యక్షులు గడ్డ యాదయ్య, ఎంఆర్‌పీఎస్ అధ్యక్షులు మైసా ఉపేందర్,మహా ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ముత్యపాగం నరసింహారావు, బహుజన్ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు ప్రసాద్, మాదిగ యూత్ జెసి గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు నక్క మహేష్,దేవరకొండ నరేష్, గద్దల రమేష్, జోగు గణేష్, మీసాల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అవాకులు చవాకులు మాట్లాడితే ఖబడ్దార్

- నిఖార్సయిన నాయకుడు మాజీ పార్లమెంట్ సభ్యులు వినోద్ కుమార్
- బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు గుంజపడుగు హరిప్రసాద్



**కరీంనగర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
మాజీ పార్లమెంట్ సభ్యులు, మాజీ ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినిపల్లి వినోద్ కుమార్ మీద, కాంగ్రెస్ నేతలు అనవసరమైనటువంటి అసత్యపు వ్యాఖ్యలు చేయడం జరిగిందని, కాంగ్రెస్ నేతలు చేసిన అసత్యపు ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నేత గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. గురువారం నగరంలో ఒక హోటల్ లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసింది బోయినపల్లి వినోద్ కుమార్ పార్లమెంట్ వేదికగా కేంద్రంలో అధికారంలో బిజెపి ప్రభుత్వాన్ని గొంతెత్తి నినదించి కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చారని గుర్తు చేశారు. వినోద్ కుమార్ పై ఒక్క అవినీతి మరకలేదని చెప్పారు. వామపక్ష భావజాలాన్ని తునికి పుచ్చుకున్న వినోద్ కుమార్ తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో మాజీ సీఎం కేసీఆర్ తో నాడు భుజం కలిపి, అడుగులు అడిగేసి ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన వ్యక్తులలో వినోద్ కుమార్ చిరస్థాయిలో చిరస్మరణీయంగా నిలిచిపోతారన్నారు. కాంగ్రెస్ పార్టీకి నేటికీ ఎంపీ అభ్యర్థి ఎవరో తెలియక దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతోందని ఎద్దేవా చేశారు. దమ్ముంటే కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఎవరు ఇప్పుడే తేల్చాలని సవాలు విసిరారు. బి ఆర్ ఎస్ పార్టీ కార్పొరేటర్ల పై ఉక్కు పాదం మోపుతున్నది పోలీసులు కాదని కాంగ్రెస్ పార్టీ కనుసన్నల్లో పోలీసు యంత్రాంగం పనిచేస్తుందని ఆరోపించారు కార్పొరేటర్ల పై చర్యలు కాంగ్రెస్ పార్టీ కక్ష సాధింపు చర్యలేనని అభివర్ణించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటల్లోనే స్పష్టంగా అర్థమవుతుంది ఈ కేసులన్నీ కూడా కుట్రపూరితంగా వచ్చినటువంటి కేసులే అని, ఇంకా పదిమంది వరకు అరెస్టు చేయిస్తాం అని కాంగ్రెస్ నేతలు ఎలా చెబుతారని వారు ప్రశ్నించారు. మీకు అరెస్టులతో సంబంధం లేకపోతే అంత కరెక్ట్ గా ఇంకా పదిమంది ఉన్నారు వారిని మేం అరెస్ట్ చేపిస్తాం చెప్పి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. వినోద్ కుమార్ పేరు మీరు తీసే నైతిక హక్కు కాంగ్రెస్ కు లేదన్నారు. ఖబర్దార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల్లారా అసత్య ఆరోపణలు చేసి ఒక మంచి ప్రజానాయకుని మీద బురదజల్లేటువంటి ప్రయత్నం చేస్తే సూర్యుని మీద ఉమ్మేసినట్టేనన్నారు. బిజెపి ఎంపీ బండి సంజయ్ కి భాష రాదని ఆయన పార్లమెంట్లో మాట్లాడితే పక్కన ఉన్న ఎంపీకి అర్థం కాదన్నారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంలో బండి చేసిన అభివృద్ధి శూన్యమని జాతీయ రహదారి తో పాటు ఎల్కతుర్తి నుండి రామయంపేట్ వరకు వరంగల్ నుండి ఆర్మూర్ వరకు రెండు జాతీయ రహదారులను మంజూరు చేయించిన ఘనత కరీంనగర్ రైల్వే ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేయించిన ఘనత వినోద్ కుమార్ కే దక్కుతుందన్నారు. ఇక్కడ ఈరెండు పార్టీలకు ఓటమి ఖాయమని అందుకే జీర్ణించుకోలేక వినోద్ కుమార్ టార్గెట్ చేసి మాట్లాడుతున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కలర్ సత్తన్న గౌడ్, కెమసారం తిరుపతి, పున్నం అనిల్ గౌడ్, తులా భాస్కరరావు, పూదరి రాజేశ్వరి గౌడ్, నార్ల అశోక్, శ్రీరాముల రమేష్ మున్న, గర్శకుర్తి విద్యాసాగర్ తదితరాలు పాల్గొన్నారు.

## గద్దెలపై కొలువు దీరిన వనదేవతలు...

- వనదేవతలకు నిలువెత్తు బంగారం సమర్పించుకుంటున్న భక్తులు



**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
సమ్మక్క, సారలమ్మ నామస్మరణతో జమ్మికుంట పట్టణ, మండల పరిధిలోని సమ్మక్క సారలమ్మ జాతర ప్రాంతాలన్నీ మారుమ్రోగాయి. జాతరకు వెళ్లే దారుల అన్ని జనాలతో నిండిపోయాయి. ప్రతి ఇంటి నుండి సమ్మక్క సారక్క జాతరకు ప్రజలందరూ భక్తిశ్రద్ధలతో ఆ తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించుకుంటూ బయలుదేరి వెళ్లారు. సమ్మక్క సారక్క జాతరలో అతిముఖ్యమైన ఘట్టం గురువారం సాయంత్రం ఆవిష్కృతమైంది. వేలాది మంది భక్తుల పారవశ్యం, డప్పు చప్పుల మధ్యలో యువకుల నృత్యాలు, కోయదొరలు, శివసత్తుల పూనకాలు, పోలీస్ బందోబస్తు మధ్య బుధవారం సారలమ్మను గురువారం కోయ పూజారులు వన దేవత సమ్మక్కను గద్దెలపైకి చేర్చారు. దీంతో సమ్మక్క సారలమ్మ తల్లులను దర్శించుకునేందుకు జనాలు బారులు తీరారు. శుక్రవారం ఉదయం నుండి సాయంత్రం వరకు సమ్మక్క సారలమ్మ తల్లులను గద్దెలపై దర్శించుకునేందుకు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు జాతర జరిగే ప్రాంతాలకు రానుండడంతో జాతర జరిగే ప్రదేశాలన్నీ జన సంద్రోహంగా మారనున్నాయి. జాతరకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా ఆయా జాతర కమిటీ సభ్యులు తగు ఏర్పాట్లను చేపట్టారు.

## సమ్మక్క, సారక్కలకు నిలువెత్తు బంగారం సమర్పించిన ఎమ్మెల్యే



**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలు చల్లంగా ఉండాలని రైతులందరికీ పాడిపంటలు మంచిగా పండాలని సకాలంలో వర్షాలు కురవాలని మనస్ఫూర్తిగా ఆ తల్లులను ప్రార్థిస్తూ తన నిలువెత్తు బంగారాన్ని (బెల్లం) అమ్మవార్లకు సమర్పించుకున్న హుజురాబాద్ శాసనసభ్యుడు పాడి కౌశిక్ రెడ్డి. గురువారం వీణవంక మండల కేంద్రంలోని సమ్మక్క సారక్క గద్దెల వద్ద కొలువై ఉన్న వనదేవతలకు తన ఎత్తు బంగారాన్ని కుటుంబ సభ్యులతో కలిసి మొక్కుబడి చెల్లించుకున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హుజురాబాద్ ఎన్నికల్లో తనను గెలిపించిన హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవించాలని ఆ తల్లులను మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఈరోజు తాను తన కుటుంబ సభ్యులతో కలిసి అమ్మవారి ముక్కును చెల్లించుకున్నానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పాడి శాలినీ రెడ్డి తోపాటు మండలంలోని పలువురు టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఘనంగా సమ్మక్క సారక్క జాతర ఉత్సవాలు



**కరీంనగర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
తెలంగాణ రాష్ట్రంలో అతి పెద్ద జాతరగ సమ్మక్క సారక్క జాతర ఖ్యాతి పొందినదని కోరిన కోరికలు తీర్చే కొంగు బంగారమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డావి. నరేందర్ రెడ్డి , స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్ నెక్ట్ మైదానంలో జాతరను తలపించే విధంగా ఏర్పాటు చేసినటువంటి అల్ఫోర్స్ నమ్మక్క సారక్క మహోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై వేడుకలను శాస్త్రోత్తంగా ప్రారంభించారు. ప్రారంభానికి ముందు వారు సమ్మక్క - సారక్క చిత్రపటానికి పూజ కార్యాక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం తర్వాత ఈ జాతర మహోత్సవానికి ప్రత్యేకత ఏర్పడినదని మరియు ప్రపంచ దృష్టి ఆకర్శిచే విధంగా వేడుకలను చాలా గొప్పగా, పూజా విధానాలను పాటిస్తూ జాతరను భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ నిర్వహిస్తున్నారని చెప్పారు. సమ్మక్క సారలమ్మలను వనదేవతలుగా పిలువడం జరుగుతుందని ముఖ్యంగా గిరిజన దేవతలుగా పరిగణించడం జరుగుతున్నదని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగ ప్రధాన ఘట్టమైన సమ్మక్క సారక్క రాకను చాలా వైభవోపేతంగా గిరిజన సాంప్రదాయ పూజల నడుమ ప్రభుత్వ లాంఛనాలతో వనంనుంచి గద్దెమీదికి తీసుకురావడం జరుగుతుందని చెప్పారు. మూడు రోజుల పాటు చాలా గొప్పగా తెలంగాణ రాష్ట్రం నుండే కాకుండా పొరుగు రాష్ట్రలైన ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, ఒడిస్సా ఇలా వివిధ రాష్ట్రాలనుండి శక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి మొక్కులు చెల్లించుకుంటారని చెప్పారు. అమ్మవార్లకు అత్యంత ప్రీతి పాత్రమైన బంగారంగా పిలువబడే బెల్లం నైవేద్యాన్ని సమర్పించి ఆశీస్సులను పొందుతారు. ఒక గొప్ప ఆనవాయితిగా వస్తున్నదని చెప్పారు. విద్యార్థులను సమ్మక్క సారక్క వృత్తాంతాన్ని ఆకర్శనీయ పద్దతిలో సాంప్రదాయంగా మరియు తెలంగాణ ఆడబిడ్డలుగ వారి ఆశీస్సులు ఏకపూర్వగ ఉండడానికి స్పదల పెంపుదలకై ఆయురారోగ్యాలతో పరిరక్షణకై గోవిందరాజులు, పడిగిద్ద రాజు అవలంబించే విధానాలను తెలియజేయడానికై కార్యాక్రమానికన చాలా గొప్పగా నిర్వహించడం జరిగినదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులను ఇబ్బందులు పెట్టొద్దు

- కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్



**కరీంనగర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇల్లంతకుంట మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన 40 మంది లబ్ధిదారులకు అప్పటి తహశీల్దార్ గారు గ్రామసభ ద్వారా 40 మంది నిరుపేద ఇళ్లులేని లబ్ధిదారులను ఎంపిక చేసి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించడం జరిగిందని,లబ్ధిదారులు ఇళ్లలోకి పోయాక ప్రస్తుతం నీళ్ళు, కరెంటు లేకుండా ఇబ్బందులు కలిగేలా చేయడం సరికాదని కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలోని జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు క్యాంపు కార్యాలయంలో మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ,మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాజీ కరీంనగర్ జిల్లా పరిషత్తు చైర్మన్ తుల ఉమ ను పెద్దలింగాపూర్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు కలిసి సమస్య విన్నవించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ మాట్లాడుతూ, పెద్దలింగాపూర్ డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారుల్లో 90శాతం నిరుపేద దళితులే ఉన్నారని డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో ఉంటున్న లబ్ధిదారులకు కరెంటు, నీళ్లు ఇవ్వకుండా ఎందుకు ఇబ్బందులు పెడుతున్నారో అధికారులను స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ అడిగి సమస్య పరిష్కారం చేయాలని లబ్ధిదారులకు నీళ్లు, కరెంటు సరఫరా విషయంలో అధికారులను అడిగితే ఎమ్మెల్యే ని అడగండి అంటూ లబ్ధిదారులకు నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడమేంటని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే స్పందించి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కారం చేయాలని సూచించారు.

## అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చారు

- బిఆర్ఎస్ విమర్శించే నైతిక హక్కు మీకు లేదు
- మాజీ ఎమ్మెల్యే రవిశంకర్



**మల్యాల, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
అబద్ధపు హామీలు,కుల మతాల పేరుతో అధికారంలోకి వచ్చిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బిఆర్ఎస్ ను విమర్శించే నైతిక హక్కు లేదని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. గురువారం మల్యాల మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు అబద్దాల మాటలతో ఇంకా ఎన్ని రోజులు తెలంగాణ ప్రజల ను మభ్యపెడతారని ప్రశ్నించారు. 10 ఏళ్ల పాటు కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉన్నప్పటికీ, బండి సంజయ్ జిల్లాకు ఏం తెచ్చాడో చెప్పుకుంటూ విజయ సంకల్పయాత్ర చేయాలని డిమాండ్ చేశారు. హిందూ పార్టీగా చెప్పుకునే బీజేపీ పార్టీ తెలంగాణలో ఎన్ని దేవస్థానాలకు, ఎన్ని నిధులు ఇచ్చారో చెప్పాలన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో రేవంత్ రెడ్డి విఫలం అయ్యారని అన్నారు. రాబోయే ఎంపీ ఎన్నికల్లో వినోద్ కుమార్ ను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ రామ్మోహన్ రావు, మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్, నాయకులు మిట్టపల్లి సుదర్శన్, బద్దం తిరుపతి రెడ్డి, సాగర్ రావు, మధుసూదన్ రావు, దేవయ్య, వెంకన్న, నరేష్, తదితరులు పాల్గొన్నారు. ఇది ఇలా ఉండగా, దుబాయ్ జైల్లో 17 ఏళ్ల పాటు శిక్ష అనుభవించిన మండలంలోని మానాల గ్రామానికి చెందిన శివరాత్రి హన్మంతును మాజీ ఎమ్మెల్యే రవిశంకర్ పరామర్శించారు. ఈ సందర్భంగా పరిస్థితులపై ఆరా తీశారు. కేటీఆర్ దయ వల్లనే ఈ రోజు మాకు విముక్తి లభించిందని హన్మంతు పేర్కొన్నారు.

## జ్యోతి ప్లేస్కూల్లో ప్రొఫెషనల్ డే



**జగిత్యాల, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
జగిత్యాల పట్టణంలోని జ్యోతి బిల్డింగ్ బ్లాక్స్ ప్లే స్కూల్ లో ప్రొఫెషన్ డే పేరిట కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమన్నీ పాఠశాల డైరెక్టర్ బియ్యాల హారి చరణ్ రావు ప్రారంభించారు. ఈ కార్యక్రమనికి జగిత్యాల జిల్లా ట్రాస్మా అధ్యక్షుడు బోయినపెల్లి శ్రీధర్ రావు హాజరు అయ్యారు. ఈ సంధర్భంగా పాఠశాల డైరెక్టర్ బియ్యల హారి చరణ్ రావు మాట్లాడుతూ విద్యార్థులకూ చిన్న తనం నుండే వివిధ వృత్తుల ప్రాముఖ్యతను తెలుపుటకు ఈ కార్యక్రమం నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సరీ నుండి 2 క్లాస్ పిల్లలు చేత పల్లె వాతావరణంలో పంట పండించే విధానాన్ని, రైతుల వేష ధారణ ను చూపించారు. కోర్టు నమూనా ప్రదర్శించి దానిలో కేసుల విచారణ విధానం, పోలీస్ స్టేషన్ ప్రదర్శించి దానిలో జరిగే ఖైదీల విచారణ, రెస్టారెంట్ లో వంటల గురించి, హాస్పిటల్ లో చేసే చికిత్స, ఫైర్ స్టేషను, ఎయిర్పోర్ట్ , బస్ స్టాండ్ ,ప్లే స్కూల్, ఫిష్ మర్ట్ , బ్యూటీ పార్లర్,లేడీస్ టైలర్,పోస్ట్ ఆఫీస్, పార్క్ నమూన, దేవాలయము నమూనా, ఆర్మీ బేస్ క్యాంప్ ల నమూనా స్టాల్స్ ప్రదర్శించి వాటి ప్రాముఖ్యత తెలిపారు. విద్యార్థులకు భవిష్యత్తులో వారి అభిరుచి కి తగిన వృత్తి ఎంచుకోవడానికి ఈ కార్యక్రమం ఒక వారధి ల ఉంటుంది అని ఆశాభావం వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బియ్యాల హారి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, అజిత తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ వర్ధంతి వేడుకలు



**కరీంనగర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
మౌలానా అబుల్ కలాం ఆజాద్ 66 వర్ధంతి వేడుకలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా జరిగినాయి. కార్యాలయంలో ఏర్పాటు, చేసిన అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి తాజ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా పద్మాకర్ రెడ్డి, తాజ్ మాట్లాడుతూ, మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ మొదటి అధ్యక్షులుగా, జవహర్ లాల్ నెహ్రూ మంత్రివర్గంలో దేశ మొదటి విద్యా శాఖ మంత్రిగా పనిచేసి విద్యారంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చి అభివృద్ధి చేశారని, పవిత్రమైన మక్కాలో పుట్టిన ఆజాద్ అందరికీ ఆదర్శప్రాయుడని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ అఖిల్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్, నిహాల్ అహ్మద్, సలీముద్దీన్, షబానా మహమ్మద్, ముస్తాక్ ,ఖాజా ఖాన్, ఎండి చాంద్, విక్టర్, మహమ్మద్ మిరాజ్, ఇమ్రాన్, అష్రఫ్, బాబర్ ఇస్మాయిల్, హనీఫ్, రామిడి రాజిరెడ్డి, వంగల విద్యాసాగర్, రాచకట్ల దినకర్ ,గంగుల దిలీప్, కుంభాల రాజకుమార్, కటకం కృష్ణ, బాశెట్టి కిషన్ ,శ్రీరాముల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల విక్రయ నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు


- జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి
- ఎరువుల విక్రయ కేంద్రాలను తనిఖీ చేసిన అధికారులు



**జగిత్యాల, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
నిబంధనలు అతిక్రమించి ఎరువుల విక్రయాలు జరిపితే వారిపై చర్యలు తీసుకుంటామని జగిత్యాల జిల్లా వ్యవసాయ అధికారిణి బి. వాణి హెచ్చరించారు. గురువారం జగిత్యాల అర్బన్ మండల కేంద్రంలో ఏ ఆర్ ఎస్ కె, వివిధ దుకాణాలను తనిఖీలు చేసిన వ్యవసాయ అధికారిణి వాణి అందులో భాగంగా విక్రయ కేంద్రాల యజమానులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా వాణి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దుకాణాలలోస్టాక్ బోర్డు ఏర్పాటు చేసి ఎరువుల క్రయ విక్రయాల వివరాలు నమోదు చేయాలన్నారు. లైసెన్స్ కాఫీలని విక్రయ కేంద్రాలలో ప్రదర్శనగా గోడకు అమర్చాలని,విక్రయించే ఎరువులకు సంబందించిన “ఓ “ఫామ్ లను తమ లైసెన్స్ లో నమోదు చేసుకోవాలని ఆమే సూచించారు. ధరల పట్టిక ప్రతి రైతుకి కనిపించే విధంగా అమర్చడంతో పాటు ప్రతి రోజు ఎరువుల నిల్వలను , రోజు వారి అమ్మకాలను రిజిస్టర్ లో నమోదు చేయాలన్నారు. ఎమ్మార్పీ ధరలకు మించి ఎరువులను అమ్మరాదని, రైతులకు కొనుగోలు రశీదు నీ ఫామ్ ఎం రూపకంగా ఇవ్వాలని, ఎరువుల అమ్మకాలను ఈ పాస్, బయో మెట్రిక్ పద్ధతిన విక్రయాలు జరపాలని వాణి దుకాణాధారుల కు సూచించారు. ప్రతి నెలలో క్రయ విక్రయాల వివరాలు జిల్లా కార్యాలయంలో సమర్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యసాయాధికారి బి.వినీల, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అనుమతి లేని లే అవుట్ ప్లాట్లు కొనుగోలు చేయరాదు

- ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతి పొందాలి
- అనుమతి ఉన్న లే అవుట్ ప్లాట్లకి గృహ నిర్మాణ అనుమతి
- మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్



**జమ్మికుంట, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట లోని సర్వే నంబర్ 1163,1164 లో ఏర్పాటు చేసిన ప్లాట్లు అమ్మకాలు, కొనుగోలు చేయకూడదని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ తెలిపారు. గురువారం జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆబాది జమ్మికుంట రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన అనుమతి లేని వెంచర్ ను ఆయన సందర్శించి మున్సిపల్ సిబ్బంది చేత రియల్ ఎస్టేట్ వ్యాపారులు పాతిమా రాళ్లను తీయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ సర్వే నంబర్లలో ఎలాంటి అనుమతులు లేకుండా లేఅవుట్ ప్లాట్లు ఏర్పాటు చేసి అమాయక ప్రజలకు అమ్ముతున్నారని, దీని ద్వారా వారికి భవిష్యత్తులో గృహ నిర్మాణానికి కావలసిన అనుమతులు రావని తెలిపారు. గత కొన్ని రోజుల క్రితం ఏర్పాటు చేసిన ప్లాట్ లని వాటి అడ్డురాలని మున్సిపల్ సిబ్బందితో ట్రాక్టర్ ద్వారా వాటిని తొలగించారు..ఎవరైతే భూమి యజమాని ప్లాట్లను చేసి అమ్ముతున్నారో వారు మున్సిపల్ కమిషనర్ కార్యాలయానికి వచ్చి ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు పొంది లేఅవుట్ ప్లాట్ లని వాస్తు పరంగా తీర్చిదిద్ది అమ్ముకోవాలని సూచించారు.. ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతులు పొందినట్లయితే లే అవుట్ పాట్లకు డ్రైనేజీ సౌకర్యం, వీధి దీపాల సౌకర్యం, నీటి సౌకర్యం, విశాలమైన రోడ్లు వంటి వాటిని ఏర్పాటు ప్రభుత్వపరంగా ఉంటుందని అన్నారు.. ప్రజలు చాలామంది కష్టపడి సంపాదించిన మొత్తాన్ని అనుమతులు లేని లేఅవుట్ ప్లాట్లను కొనుగోలు చేసి తమ డబ్బులను వృధా చేసుకోవద్దని సూచించారు... ఎవరైనా ప్రభుత్వ నిబంధనల మేరకు లేఅవుట్ ప్లాట్లను ఏర్పాటు చేసి అమ్మకాలు చేసేవారు మున్సిపల్ కార్యాలయానికి వచ్చినట్లయితే ప్రభుత్వ నిబంధనల మేరకు తగు సూచనలు ఇస్తూ వాటి అనుమతులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.


# ఎనర్జీ డ్రింక్ మంచిదేనా..?



**పిల్లలు పుట్టాక వారి ఎదుగుదల కోసం పేరెంట్స్ ఎన్నో రకాలుగా ఆలోచిస్తారు. ఫుడ్స్‌లో అనేక చేంజెస్ చేస్తారు. ఇందులో భాగంగా, ప్రతీ తల్లి తమ పిల్లలకి పాలలో ఎనర్జీ డ్రింక్ కలిపి ఇస్తారు. ఇక ఆయా పౌడర్స్ కూడా పిల్లలకి ఇష్టమయ్యేలా వాటిని తియ్యగా, రకరకాల ఫ్లేవర్స్‌లో తయారు చేస్తున్నారు.**



**ఎనర్జీ డ్రింక్ పౌడర్... ఈ ఎనర్జీ డ్రింక్ పౌడర్స్‌లో ఎక్కువగా ప్రోటీన్ కార్బోహైడ్రేట్స్, ఉంటాయి. అంతేకంటే ఎక్కువగా చక్కెర కూడా ఉంటుంది. అయితే, వీటిని పిల్లలకి ఎక్కువగా ఇవ్వడం అంత మంచిది కాదు. దీని వల్ల పిల్లల్లోనూ డయాబెటిస్ వచ్చే ప్రమాదం ఉంది.**




**పంచదార...** ఈ ఎనర్జీ డ్రింక్స్‌లో పోషకాలు ఉన్నప్పటికీ, ఇందులో ఎక్కువగా రుచికోసం స్వీటెనర్స్, తీపి ఉంటుంది. ఇవి మనకి మేలు చేయడం కంటే ఎక్కువగా నష్టాన్నే మిగిలుస్తాయి. నిజానికీ ఎనర్జీ డ్రింక్‌తో లభించే పోషకాలన్నీ సహజ ఆహార పదార్థాలతో లభిస్తాయి.

**ఆహారం...** ఎనర్జీ డ్రింక్స్‌లోని పోషకాలు శక్తిని అందిస్తాయి. అదే సమయంలో బిడ్డకు కావాల్సిన ప్రోటీన్స్, శక్తి, కార్బోహైడ్రేట్స్ కావాలంటే సహజంగా ఆహారం ద్వారా తీసుకుంటే మంచిది . ఇందుకోసం కూరగాయలు, పండ్లు, నట్స్, హెూల్ గ్రెయిన్స్ ఇస్తే మంచిది.



**పెద్దవారికి...** మరి పెద్దవారు ఈ డ్రింక్‌ని తీసుకోవచ్చా అంటే అది కూడా మంచిది కాదు అంటు న్నారు నిపుణులు. వీటిని అప్పుడప్పుడు తాగితే మంచిదే. కానీ, రెగ్యులర్‌గా తీసుకుంటే మనం అడిక్ట్ అయిపోయినట్లే. ఆ డ్రింక్ లేకుండా ఉండాలంటే కష్టమవుతుంది. దీనిని అధిగమించేందుకు పాలలో తియ్యగా ఉండేం దుకు తేనె, బెల్లం పొడి వంటివి కలిపి తీసుకో వచ్చు. వీటిని కూడా తక్కువ పరిమాణంలోనే కలపాలి.




# సోంపుతో రక్తం శుద్ధి

**పాలు, సోంపు రెండు కూడా విడివిడిగా ఎన్నో ప్రయోజనాలు కలిగి ఉంటాయి. ఇందులో విటమిన్స్, ఖనిజాల వంటి గుణాలు ఉన్నాయి. ఈ రెండింటి కలయిక అద్భుత లాభాలను అందిస్తుంది.**




**ఎలా తయారు చేయాలి..** గిన్నెలో పాలు, అరచెంచా సోంపు వేయాలి. దీనిని కనీసం 5 నిమిషాలు మరిగించాలి. మీకు అవసరమనుకుంటే తేనె, బెల్లం వేయండి. దీనిని అలానే తాగొచ్చు. లేద వడపోసి తాగొచ్చు.



**జీర్ణ సమస్యలు..** ఇది గ్యాస్ట్రిక్ ఎంజైమ్స్ ఉత్పత్తి పెరుగుతుంది. దీని ద్వారా జీర్ణ సమస్యలు దూరమవుతాయి. జీర్ణ వ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది. రెగ్యులర్‌గా తాగితే లాభం ఉంటుంది.

**రక్తహీనత...**ఐరన్, పొటాషియంలు ఎక్కువగా ఉన్న ఈ పాలని తీసుకుంటే బాడీకి కావాల్సిన ఐరన్ అందుతుంది. బ్లడ్‌లో షుగర్ లెవల్స్‌ని బ్యాలెన్స్ చేసి రక్తహీనతని దూరం చేస్తుంది.





**సమస్యల పరిష్కారానికి...** యాంటీ ఆక్సిడెంట్స్ ఎక్కువగా ఉన్న ఈ పాలను తాగితే క్యాన్సర్, అధికబరువు, గుండె సమస్యలు,షుగర్ వంటి అనేక సమస్యల్ని కంట్రోల్ చేస్తాయి. దీంతో పాటు, ఈ పాలలో ఫైటో న్యూట్రియెంట్స్ ఉంటాయి. ఇవి శ్వాసకోశ వ్యాధులకు వ్యతిరేకంగా పోరాడతాయి.

**గుండె ఆరోగ్యానికి...** ఈ పాలలో కాల్షియం, పొటాషియం, ఫైబర్, మెగ్నీషియంలు ఉన్నాయి. ఇవి గుండె ఆరోగ్యాన్ని కాపాడే కొలెస్ట్రాల్‌ని బ్యాలెన్స్ చేయడంలో హెల్ప్ చేస్తుంది. కాబట్టి, ఈ పాలను హ్యాపీగా తీసుకోవడం మంచిది.



**కంటి సమస్యలు...** కంటి సంబంధిత సమస్యలు ఉన్న వారు ఓ గ్లాసు సోంపు పాలని తీసుకోవాలి. దీని వల్ల ఇది పొర ఏర్పడకుండా చేస్తుంది.

**చర్మ ఆరోగ్యానికి...** అంతేకాదు.. ఈ పాలు తాగితే రక్తం శుద్ధి అవుతుంది. దీంతో మొటిమలు తగ్గుతాయి. ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు అందుకోసం హెల్ప్ చేస్తాయి.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఇవి పాటించడం వల్ల ఫలితాలు అనేవి వ్యక్తిగతం మాత్రమే. వీటిని పాటించే ముందు డైటీషియన్‌ని సంప్రదించడమే ఉత్తమ మార్గం. గమనించగలరు.

# అవని



### మధుమేహులు ఈ పండ్లు తీసుకుంటే

# ఆరోగ్యానికి మేలు

ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందిని మధుమేహం బాధిస్తోంది. అనారోగ్యకర జీవనశైలి, వంశపారం పర్యంగా ఇలా కారణమేదైనా మధుమేహం ఎందరినో వెంటాడుతోంది. మధుమేహం బారిన పడితే దీన్ని రివర్స్ చేయలేకున్నా సరైన నిర్ణయాలు, ఆరోగ్యం, వ్యాయామం ద్వారా అదుపులో ఉంచుకోవచ్చు. మధుమేహ నియం త్రణలో ఆహారం కీలక పాత్ర పోషిస్తుందని వైద్యులు చెబుతుం టారు. మన ఆహారంలో ఏం చేర్చుకోవాలి, వేటికి దూరంగా ఉండా లనే దానిపై మధుమేహులకు పూర్తి అవగాహన ఉండాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఇక ప్రతిరోజూ ఓ యాపిల్ తింటే వైద్యు డికి దూరంగా ఉండవచ్చనే నానుడి మధుమేహం విషయంలోనూ సరైనదే అంటారు వైద్య నిపుణులు. యాపిల్‌లో ఫైబర్ అధికంగా ఉండటంతో ఇది మధుమేహంతో బాధపడేవారికి మేలు చేస్తుంది. యాపిల్ తీసుకోవడంతో శరీరంలో తక్షణమే బ్లడ్ షుగర్ లెవెల్స్ పెరగవు. అయితే మితంగా తీసుకుంటే దీని సత్ఫలితాలు పొందవచ్చు. ఇక యాపిల్‌తో పాటు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగిన జామ పండ్లను తీసుకోవచ్చు. తొక్క తీసి జామ పండ్లను తీసుకుంటే మెరుగైన ఫలితాలు వస్తాయని నిపుణులు సూచిస్తున్నారు. యాపిల్, జామతో పాటు మధుమేహులు ఆరెంజ్, కివీ పండ్లను తీసుకోవచ్చు. మరోవైపు మధుమేహంతో బాధపడేవారు మామిడి, లిచి, ద్రాక్ష, అరటి పండ్లకు దూరంగా ఉండాలని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.



# మార్కెట్

## టెకీలకు తీపికబురు

### నియామకాలపై టీసీఎస్ చీఫ్ కీలక వ్యాఖ్యలు

గత ఏడాది పెద్దసంఖ్యలో ఉద్యోగులను తొలగించిన అనంతరం దేశీ ఐటీ దిగ్గజం టీసీఎస్ టెకీలకు తీపికబురు అందించింది. పెరిగిన డిమాండ్‌కు అనుగుణంగా ఉద్యోగుల నియామకాలను పెంచాలని టీసీఎస్ యోచిస్తోంది. నాస్కామ్ సదస్సులో టీసీఎస్ హైరింగ్ ప్రణాళికలను సీఈవో కే కృతివాసన్ వెల్లడించారు. రిక్రూట్‌మెంట్ ప్రక్రియను నిలువరించే ప్రణాళికలేమీ లేవని స్పష్టం చేశారు. టీసీఎస్ తన హైరింగ్ ఆలోచనలకు కట్టుబడి ఉందని, రిక్రూట్‌మెంట్ విషయంలో కుదింపులు ఏమీ ఉండవని తేల్చిచెప్పారు. ఇక టీసీఎస్‌లో ఇంటి నుంచి పనిచేసే పద్ధతికి స్వస్తి పలుకుతామని పేర్కొన్నారు.ల కార్యాలయ వాతావరణం, ముఖాముఖి సంప్రదింపులతోనే విలువైన విషయాలు నేర్చుకోగలుగుతారని రిమోట్, హైబ్రిడ్ వర్క్ మోడల్స్ గురించి ప్రస్తావిస్తూ వ్యాఖ్యానించారు. సంస్థాగత కల్చర్, విలువల మెరుగుదలకు ఈ మోడల్స్ సరైనవి కాదని స్పష్టం చేశారు. ఏఐపై అతిగా ఆధారపడకుండా చూసుకోవాలని, పని ప్రదేశాల్లో జనరేటివ్ ఏఐతో మానవ సామర్థ్యాలు మెరుగవుతాయని పేర్కొన్నారు.

### లాభాల్లో ముగిసిన సెన్సెక్స్..

## 535 పాయింట్లు జంప్..!

దేశీయ బెంచ్ మార్క్ సూచీలు గురువారం భారీ లాభాల్లో ముగిశాయి. పొద్దంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. చివరి గంటలో కొనుగోళ్ల మద్దతుతో లాభాల్లో లాభాల్లోకి దూసుకెళ్లాయి. కిత్రం సెషన్‌తో పోలిస్తే మార్కెట్లు లాభాల్లో మొదలయ్యాయి. సెన్సెక్స్ ఉదయం 72,677.51 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. ఆ తర్వాత కొద్దిసేపటికి నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో ఒక దశలో 72,081.36 పాయింట కనిష్ఠానికి చేరిన సెన్సెక్స్.. ఆ తర్వాత 73,256.39 పాయింట్ల గరిష్ఠానికి చేరింది. చివరకు 535.15 పాయింట్ల లాభంతో 73,158.24 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 162.50 పాయింట్లు పెరిగి.. 22,217.50 పాయింట్ల వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 1,591 షేర్లు పురోగమించగా.. 1,685 షేర్లు క్షీణించాయి. మరో 77 షేర్లు మాత్రం మారలేదు. నిఫ్టీలో బజాజ్ ఆటో, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఐషర్ మోటార్స్, ఐటీసీ, కోల్ ఇండియా టాప్ టాప్ గెయినర్స్‌గా నిలిచాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, బీపీసీఎల్, కోటక్ మహీంద్రా బ్యాంక్, హీరో మోటోకార్ప్ లూజర్స్‌గా నిలిచాయి. రంగాల వారీగా ఆటో, క్యాపిటల్ గూడ్స్, మెటల్, పవర్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీస్, టెలికాం ఒక్కోశాతం చొప్పున వృద్ధిని నమోదు చేశాయి. అయితే, బ్యాంక్ ఇండెక్స్ స్వల్పంగా తగ్గింది. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఒకశాతం, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.5 శాతం

# క్వాంటం మ్యూచువల్ ఫండ్ క్వాంటం మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్‌ను ప్రవేశపెట్టింది



**హైదరాబాద్, ఫిబ్రవరి 22, 2024:** క్వాంటం AMC తన తాజా ఫండ్ ఆఫర్ అయిన క్వాంటం మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్‌ను కొత్త ఫండ్ ఆఫర్ (NFO) ద్వారా ఆవిష్కరించింది. ఈ NFO సబ్‌స్క్రిప్షన్ సోమవారం, ఫిబ్రవరి 19న ప్రారంభమవుతుంది మరియు శుక్రవారం, మార్చి 1, 2024న ముగుస్తుంది. ఈ ఓపెన్-ఎండ్ ఈక్విటీ పథకం ప్రధానంగా ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత ఇన్‌స్ట్రుమెంట్స్, డెట్ ,మనీ మార్కెట్ ఇన్‌స్ట్రుమెంట్స్ మరియు గోల్డ్ సంబంధిత ఇన్‌స్ట్రుమెంట్‌లతో కూడిన విభిన్న పోర్ట్‌ఫోలియోలో పెట్టుబడి పెడుతుంది. దీన్ని చిరాగ్ మెహతా – చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్ మరియు పంకజ్ పాఠక్, ఫండ్ మేనేజర్ –ఫిక్స్‌డ్ ఇన్‌కమ్, క్వాంటం AMC సంయుక్తంగా నిర్వహిస్తారు. క్వాంటం మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ యొక్క ప్రాథమిక పెట్టుబడి లక్ష్యం దీర్ఘకాలిక మూలధన విలువ పెరుగుదల/ ఆదాయాన్ని పెంపొందించడం. ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత ఇన్‌స్ట్రుమెంట్స్, డెట్, మనీ మార్కెట్ ఇన్‌స్ట్రుమెంట్స్ మరియు గోల్డ్ సంబంధిత ఇన్‌స్ట్రుమెంట్స్‌తో కూడిన డైవర్సిఫైడ్ పోర్ట్‌ఫోలియోలో పెట్టుబడి పెట్టడం ద్వారా ఈ లక్ష్యం సాధించబడుతుంది. ఈ పథకం మూడు భాగాలు - NIFTY 50 TRI (40%) + CRISIL షార్ట్ టర్మ్ బాండ్ ఫండ్ All ఇండెక్స్ (45%) + బంగారం దేశీయ ధర (15%)లతో బెంచ్‌మార్క్ చేయబడుతుంది. ఈ పథకం డైరెక్ట్ మరియు రెగ్యులర్ ప్లాన్‌లను కలిగి ఉంటుంది. ఫండ్ మేనేజర్‌లు ఈక్విటీ, ఈక్విటీ సంబంధిత ఇన్‌స్ట్రుమెంట్స్ (35–65%), డెట్ మనీ మార్కెట్ ఇన్‌స్ట్రుమెంట్స్ (25–55) మరియు గోల్డ్ సంబంధిత ఇన్‌స్ట్రుమెంట్స్ (10–20%) కేటాయిస్తారు. ఫండ్ ప్రధానంగా నిఫ్టీ 50 ఇండెక్స్ యొక్క సెక్యూరిటీలలో మరియు దాని ఈక్విటీ కాంపోనెంట్, సావరిన్ మరియు PSU డెట్ సెక్యూరిటీల కోసం దాని స్థిర ఆదాయ కేటాయింపు మరియు క్వాంటం గోల్డ్ ETF & ఇతర గోల్డ్ సంబంధిత సాధనాల కోసం దాని గోల్డ్ కాంపోనెంట్ కోసం ఇతర పెద్ద క్యాప్ స్టాక్‌లలో పెట్టుబడి పెడుతుంది. క్వాంటం మల్టీ అసెట్ అలోకేషన్ ఫండ్ కనీస దరఖాస్తు మొత్తం పెట్టుబడిదారులు మొత్తం 500/- మరియు రూ. 1/- గుణిజాలలో పెట్టుబడి పెట్టవచ్చు మరియు కనిష్ట అదనపు పెట్టుబడిని 500/-లో మరియు ఆ తర్వాత రూ. 1/- గుణిజాలలో / 50 యూనిట్లలో చేయవచ్చు. పెట్టుబడిదారులు కనీసం రూ. 100 (రోజువారీ) మరియు రూ. 500 ఇతర ఫ్రీక్వెన్సీల (వారం, పక్షం, నెలవారీ మరియు త్రైమాసిక) పెట్టుబడితో SIP మార్గాన్ని ఎంచుకోవచ్చు. పెట్టుబడి వ్యూహం: ఈక్విటీ, డెట్/మనీ మార్కెట్‌లు మరియు బంగారం మధ్య పోర్ట్‌ఫోలియో కేటాయింపులు ఆస్తి తరగతుల మధ్య సాపేక్ష విలువలపై ఆధారపడి ఉంటాయి. సాపేక్ష మదింపులు వివిధ ప్రభావితం చేసే కారకాల మూల్యాంకనం ద్వారా నిర్ణయించబడతాయి:

చారిత్రక సగటులకు సంబంధించి ధర/ఆదాయాల నిష్పత్తి

**– చారిత్రక సగటులకు సంబంధించి ఆదాయాల రాబడికి బాండ్ దిగుబడికి మధ్య సంబంధం**

**– ప్రపంచవ్యాప్తంగా మరియు భారతదేశంలో స్థూల ఆర్థిక అంశాలు ప్రబలంగా ఉన్నాయి**

ఫండ్ లాంచ్ గురించి వ్యాఖ్యానిస్తూ, మిస్టర్. చిరాగ్ మెహతా, చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ ఆఫీసర్, క్వాంటం AMC ఇలా అన్నారు, "మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడిదారుల సంఖ్య వేగంగా పెరుగుతోంది మరియు ఈ ఫండ్ ఈ మొదటి సారి పెట్టుబడిదారులకు ఈక్విటీ మార్కెట్‌లలో వైవిధ్యతతో పాటుగా ఖచ్చితమైన విధానాన్ని అందిస్తుంది. బంగారం మరియు రుణం నుండి, తద్వారా లాభదాయకమైన మరియు సాపేక్షంగా సున్నితమైన పెట్టుబడి అనుభవాన్ని అందిస్తుంది. కో-ఫండ్ మేనేజర్, మిస్టర్ పంకజ్ పాఠక్, సీనియర్ ఫండ్ మేనేజర్, క్వాంటం AMC ఇలా అన్నారు, "దీర్ఘకాలంలో మెరుగైన రాబడిని అందించడం ద్వారా ఫిక్స్‌డ్ డిపాజిట్‌కి ఒక ఎంపికను అందించాలనే ఉద్దేశ్యంతో ఈ ఫండ్ ప్రారంభించబడింది. ఫండ్ తన వన్-స్టాప్ డైవర్సిఫైడ్ సొల్యూషన్‌తో పెట్టుబడి నిర్ణయాలను సులభతరం చేస్తుంది, ఇది ఆస్తి తరగతుల్లో పెట్టుబడి పెడుతుంది మరియు ఇండెక్సేషన్ ప్రయోజనాల ద్వారా పన్ను సామర్థ్యాన్ని పెంచుతుంది. సాంప్రదాయ ఫిక్స్‌డ్ డిపాజిట్లతో పోలిస్తే 30% పన్ను శ్లాబ్‌లో పెట్టుబడిదారులు గణనీయంగా ప్రయోజనం పొందుతారు.

క్వాంటం AMC గురించి

క్వాంటం మ్యూచువల్ ఫండ్, 2006లో స్థాపించబడింది, దాని ప్రారంభ ఫండ్‌ను ప్రారంభించడంతో దాని ప్రయాణాన్ని ప్రారంభించింది. పెట్టుబడి ప్రయోజనాలను ప్రోత్సహించే లక్ష్యంతో పెట్టుబడిదారులు, వ్యాపార సహకారులు మరియు ఉద్యోగులతో భాగస్వామ్య సంస్కృతిని కంపెనీ పెంపొందిస్తుంది. సూటిగా పెట్టుబడి పరిష్కారాలను అందించడానికి కట్టుబడి, క్వాంటం మ్యూచువల్ ఫండ్ సరళత, పారదర్శకత మరియు సమగ్రత సూత్రాలతో పనిచేస్తుంది.

**– పొదుపును సంపదగా మార్చడానికి పెట్టుబడి ఎంపికలు.**

**– సులభంగా అర్థం చేసుకోగలిగే సాధారణ ఉత్పత్తులు.**

సేవ యొక్క విశ్వసనీయ ప్రమాణాలు. క్రమశిక్షణతో కూడిన పరిశోధన మరియు పెట్టుబడి ప్రక్రియ ద్వారా దీర్ఘకాలంలో సరైన, రిస్క్-సర్దుబాటు చేసిన రాబడి క్వాంటం మ్యూచువల్ ఫండ్ ప్రస్తుతం వివిధ ఆర్థిక లక్ష్యాలకు అనుగుణంగా 13 సరళమైన మరియు అర్థమయ్యే ఉత్పత్తులను అందిస్తుంది. మా పరిశోధన-ఆధారిత విధానం



పెట్టుబడిదారులు దీర్ఘకాలికంగా మార్కెట్‌ను నిలకడగా అధిగమించే రిస్క్-సర్దుబాటు చేసిన రాబడిని సాధించగలరని నిర్ధారిస్తుంది. నిరూపితమైన ట్రాక్ రికార్డ్ మరియు వినూత్న పెట్టుబడి వ్యూహాలను అందించడంలో తిరుగులేని నిబద్ధతతో మ్యూచువల్ ఫండ్ పెట్టుబడిలో దాని మార్గదర్శక పాత్రకు క్వాంటం యొక్క శాశ్వత ప్రాముఖ్యత నిదర్శనం.

**డిస్‌క్లెయిమర్, చట్టబద్ధమైన వివరాలు ప్రమాద కారకాలు:** ఈ కథనం/వీడియోలో ఇక్కడ వ్యక్తీకరించబడిన అభిప్రాయాలు సాధారణ సమాచారం మరియు పఠన ప్రయోజనం కోసం మాత్రమే మరియు రీడర్ అనుసరించాల్సిన ఏ చర్యపైనా ఎలాంటి మార్గదర్శకాలు మరియు సిఫార్సులను కలిగి ఉండవు. క్వాంటం AMC / క్వాంటం మ్యూచువల్ ఫండ్ పథకం(ల)లో చేసిన పెట్టుబడులపై ఎలాంటి సూచనాత్మక రాబడికి హామీ ఇవ్వడం / అందించడం / కమ్యూనికేట్ చేయడం లేదు. వీక్షణలు ప్రొఫెషనల్ గైడ్/పెట్టుబడి సలహాలు/ ఏదైనా ఆర్థిక ఉత్పత్తి లేదా సాధనం లేదా మ్యూచువల్ ఫండ్ యూనిట్ల కొనుగోలు లేదా అమ్మకం కోసం పాఠకుల కోసం ఆఫర్ లేదా అభ్యర్థనగా అందించడానికి ఉద్దేశించినవి కావు. ఆర్టికల్ పబ్లిక్‌గా అందుబాటులో ఉన్న సమాచారం, అంతర్గతంగా అభివృద్ధి చేయబడిన డేటా మరియు నమ్మదగినదిగా భావించబడే ఇతర మూలాధారాల ఆధారంగా తయారు చేయబడింది. ఇక్కడ అందించిన సమాచారం ఆధారంగా ఎటువంటి చర్య తీసుకోనప్పటికీ, వాస్తవాలు ఖచ్చితమైనవని మరియు అందించిన అభిప్రాయాలు ఈనాటికి న్యాయమైనవి మరియు సహేతుకంగా ఉన్నాయని నిర్ధారించడానికి తగిన జాగ్రత్తలు తీసుకోబడ్డాయి. ఈ కథనం యొక్క పాఠకులు వారి స్వంత పరిశోధనల నుండి ఉత్పన్నమయ్యే సమాచారం/డేటాపై ఆధారపడాలి మరియు స్వతంత్ర వృత్తిపరమైన సలహాను పొందాలని మరియు ఏవైనా పెట్టుబడులు పెట్టడానికి ముందు సమాచారంతో కూడిన నిర్ణయం తీసుకోవాలని సూచించడమైనది. మ్యూచువల్ ఫండ్ పెట్టుబడులు మార్కెట్ రిస్క్‌లకు లోబడి ఉంటాయి, అన్ని స్కీమ్-సంబంధిత డాక్యుమెంట్‌లను జాగ్రత్తగా చదవండి.

# వన దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

**మానకొండూర్ ఎమ్మెల్యే కావంపల్లి సత్యనారాయణ**

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
వన దేవతల ఆశీస్సులతో మానకొండూర్ నియో జకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి అని ఎమ్మెల్యే కావంపల్లి సత్యనారాయణ సమ్మక్క సారలమ్మకు మొక్కులు చెల్లించారు. ఈ మేరకు జాతర కమిటీ చైర్మన్ చర్లపల్లి నరసయ్య ఆధ్వ ర్యంలో కాంగ్రెస్ నాయకులు డప్పు చప్పులతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. నీరుకుల్ల గ్రామం మానేరు పరి వాహక ప్రాంతంలోని శ్రీ సమ్మక్క సారలమ్మ జా తరలో భాగంగా హాజరై దేవతలకు తన ఎత్తు బంగారం సమర్పించి, కోయపూజారులతో ప్రత్యే క పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మానకొండూర్ ఎంపీపీ ముద్దసాని సులోచన శ్రీ నివాస్ రెడ్డి, మందల మహిపాల్ రెడ్డి, పడాల చక్రవర్తి, మందల సంపత్ రెడ్డి, కందుల



యుగంధ ర్ రెడ్డి, జంగా మల్లారెడ్డి, పబ్బతి గోపాల్ రెడ్డి, తి రుపతి గౌడ్, జంగా లింగారెడ్డి, సంపత్ రెడ్డి, పోచంపల్లి రవీందర్, చర్లపల్లి



పూర్ణచంద్, గోపాల్, ర మేష్, దాసరి శంకర్ తోపాటు వేగురుపల్లి కాంగ్రె స్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సమ్మక్క, సారలమ్మ ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- శ్రీసమ్మక్క సారలమ్మలకు ఎత్తు బంగారం సమర్పించిన పెద్దపల్లి ఎమ్మెల్యే విజ్జన్న....



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
సమ్మక్క సారలమ్మ ఆశీస్సు లతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి అని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మొక్కులు చెల్లించారు. ఈ మేరకు సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి, నారాయణపూర్ గ్రామలలో అలాగే పెద్దపల్లి జిల్లా ఎలిగేడు మండలం లాల పల్లి గ్రామాలలో జరుగుతున్న సమ్మక్క సారల మ్మ అమ్మవార్ల జాతర మహోత్సవం సందర్భం గా ఆలయల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆ సమ్మక్క సారలమ్మ అమ్మవార్లను దర్శించుకొని తన ఎత్తు బంగారం (బెల్లం)ను ఆ వనదేవత లకు మొక్కులుగా చెల్లించికోని నియోజకవర్గ ప్ర జలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని రైతులు పాడిపంటలతో వర్ధిల్లాలని ఆ అమ్మవార్లను వేడుకున్నారు. అలాగే శ్రీ సమ్మ క్క సారలమ్మ జాతరలో విశాఖ ఇండస్ట్రీస్ ఎం. డీ గడ్డం వంశీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయ కులు అంతటి అన్నయ్య గౌడ్, మినుపల ప్రకాష్ రావు, దన్నయక్ దామోదర్రావు, చిలుక సతీష్, సాయిరి మహేందర్, సమా రాజేశ్వర్ రెడ్డి, దు గ్యాల సంతోష్ రావు, కల్లేపల్లి జానీ, పులి అనూ ష వెంకటేష్, వెంకటేశ్వర్ రావు, బూర్ల సింధూజ సత్యనారాయణ, సింగ్గిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి, అబ్బా య్య గౌడ్, మందల రమేష్, సాగర్ రావు, కొండ ల్ రావు, రామచందర్ రెడ్డి, గర్రెపల్లి చక్రధర్, వెం కటరమణ రావు, రంగు శ్రీనివాస్, అమ్ముల రమే ష్, శ్రీనివాస్ గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా నిలిపివేత

సిర్పూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)
సిర్పూర్ నియోజకవర్గం కౌటాల సబ్ స్టేషన్ పరిధిలోని చీపురుదుబ్బ ఫీడర్ లో రెండు రోజులు 23,24 తేదీలలో ఉదయం 11.00 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా వినిపివేస్తున్నట్టు కౌటాల ట్రాన్స్కో ఏఈ రవీందర్ తెలిపారు. ఈ ఫీడర్లో 11 లైను మరమత్తులు జరుగుచున్న కారణంగా గురుడు పేట, కన్నెపల్లి, బోధన్ పల్లి, కన్కి, యాపలగూడ గ్రామాలలో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఏర్పడుతుందని ఆయన తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు సహకరించవలసిందిగా ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

## మితిమీరిన వేగంతో బైక్ ప్రమాదం

- తీవ్ర గాయాలపాలైన మహిళ, చిన్నారులు....

**మంచిర్యాల ప్రతినిధి ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని బజార్ ఏరియాలో ఓ ద్విచక్ర వాహనదారుడు మితిమీరిన వేగంతో బైక్ నడపడంతో ఓ మహిళ అపస్మారక స్థితిలోకి వెళ్ళగా, ఆమె భర్త, చిన్నారులు తీవ్ర గాయాల పాలయ్యారు. బాదిత మహిళ ఆమె ఇంటికి వెలుతున్న క్రమంలో తన భర్త, ఇద్దరు చిన్నారులతో వెళ్తున్న వారి లూనా వాహనాన్ని మరో ద్విచక్ర వాహనదారుడు అతివేగంతో వారిని బలంగా ఢీకొట్టగా మహిళతోపాటు చిన్నారులు రోడ్డుపై ఎగిరిపడ్డారు. ప్రమాద సమయంలో ద్విచక్ర వాహనం నడుపుతున్న యువకుడు తన బైక్ తో సుమారు100కిలోమీటర్ల వేగంతో ఉన్నాడని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ప్రమాదం గమనించిన స్థానికులు వెంటనే ఆమెను ఆటోలో సమీప ఆసుపత్రికి తరలించారు. బాదితురాలికి ప్రాథమిక చికిత్స అందించిన అనంతరం ఆమెను బందువులు బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పట్టణంలో నిత్యం అతివేగంతో కొంతమంది యువకులు తమ ద్విచక్ర వాహనాలను మితిమీరిన వేగంతో నడుపుతు ప్రమాదాలకు కారణం అవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై పోలీసులు కఠిన చర్యలు తీసుకొని ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని




స్థానిక ప్రజలు కోరుతున్నారు. కనీసం లైసెన్స్ తీసుకునే వయసు కూడా లేని వారు అతివేగంతో బైక్ రేసులు నిర్వహిస్తు ద్విచక్ర వాహనాలు నడుపుతు బజార్ ఏరియాలో రోడ్డు ప్రమాదాలకు కారణం అవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ మేరకు వన్ టౌన్ సిఐ దేవయ్య కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. వన్ టౌన్ పరిధిలో మితిమీరిన వేగంతో బైకులు నడిపే వారి పట్ల కఠినంగా వ్యవహరించనునట్లు సిఐ తెలిపారు. బజార్ ఏరియాలో బైక్ రైడ్ లు నిర్వహించే వారి ఆట కట్టించడానికి స్థానిక ప్రజలు కూడా సహకారం అందించాలని కోరారు.

## ఘనంగా సామూహిక సత్యనారాయణ వ్రతాలు



**సిర్పూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
సిర్పూర్ నియోజకవర్గం కౌటాల మండల కేంద్రంలోని కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో గురువారం 108 జంటలతో సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. కౌటాల సిర్పూర్, చింతలమానే పెల్లి మండలాల నుంచి భక్తులు తరలి వచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కన్యకా పరమేశ్వరి ఆలయం అధ్యక్షులు వొజ్జల వెంకన్న, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ జాతరలో ఉచిత మంచినీటి పంపిణీ



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని చిన్నబుగ్గ అటవీ ప్రాంతంలో సమ్మక్క, సారలమ్మ జాతర బుధ, గురువారాల్లో వైభవోపేతంగా జరిగింది. మూడు రోజులపాటు ఎంతో వైభవంగా జరిగే ఈ మహా జాతరలో బెల్లంపల్లి పట్టణం రాం నగర్ కు చెందిన కొత్తపల్లి నరేష్ జ్ఞాపకార్థం అతని సోదరుడు కొత్తపల్లి శ్యాం భక్తులకు ఉచితంగా మంచినీటి పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఈ అటవీ ప్రాంతంలో 3రోజులపాటు జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు భక్తులు అధిక సంఖ్యలో హాజరవుతూ ఉంటారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు తమ మొక్కులు చెల్లించుకుంటారు. అటవి ప్రాంతం కావడంతో మంచినీటి సౌకర్యం సరిగా లేనందున తన సోదరుని జ్ఞాపకార్థం భక్తులకు మంచినీటిని ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు శ్యాం తెలిపారు. భక్తుల సౌకర్యార్థం ఉచితంగా మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేసి పంపిణీ చేయడం అభినందనీయమని జాతరకు వచ్చిన భక్తులు అతన్ని ప్రత్యేకంగా అభినందించారు.

## గద్దెలకు చేరిన సమ్మక్క సారలమ్మ

**సుల్తానాబాద్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
ప్రతి రెండేళ్లకోసారి మార్గశిర శుద్ధ పౌర్ణమి నందు వచ్చే బుధ, గురు, శు క్రవారంలో కొనసాగే తెలం గాణ ఆరాధ్య దేవత శ్రీ సమ్మక్కసారలమ్మ జా తర సుల్తానాబాద్ మండలం నీరుకుల్ల, కొదురు పాక, గర్రెపల్లి, తొగరాయి గ్రామాలలో ఘనం గా జాతర ప్రారంభమైంది. ఈ మేరకు మండలంలోని నీరు కుల్ల గ్రామంలోని మానేరు పరివాహక ప్రాం తంలో నిర్వహించే మినీ మేడారం శ్రీ సమ్మక్క సారలమ్మ జాతరను పురస్కరించుకొని 2వ రో జు కమిటీ చైర్మన్ చర్లపల్లి నర్సయ్య గౌడ్ ఆధ్వ ర్యంలో పక్కనే ఉన్న గుట్టపైన సమ్మక్క దేవత ను కోయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వ హించి, ఎస్సై విజేందర్ ఆధ్వర్యంలో పోలీస్ బం దోబస్తు మధ్య కాలినడకన డప్పు చప్పులతో శి వసత్తుల పూనకాలతో ధూపం హారతులతో వే లాదిమంది భక్తుల మధ్య అంగరంగ వైభవంగా గద్దెల పైకి తీసుకొచ్చి ప్రతిష్టించారు. అనంతరం కోయ పూజారులు సారయ్య, మంద గొల్లవారి ని ర్వాహణలో సాంప్రదాయ పద్దతిలో పూజలు ని ర్వహించారు. సమ్మక్క గద్దేల పైకి రావడంతో భ క్తులు మొక్కులు చెల్లించేందుకు పెద్ద సంఖ్యలో బారులు తీరారు. శ్రీ సమ్మక్క సారలమ్మలను ద ర్శించుకుని నిలువెత్తు బంగారం, ఎదురు కోళ్లు, యాటపిల్లలను సమర్పించి మొక్కులు చెల్లించు



కున్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సమ్మక్క సారల మ్మ జాతర కమిటీ చైర్మన్ చర్లపల్లి నర్సయ్యతో పాటు, కమిటీ డైరెక్టర్లు వీరస్వామి, బండ రాజు, గోపాల్ రెడ్డి, ఈవో ముద్దసానిసాయి శంకర్, తా హసిల్దార్ మధుసూదన్ రెడ్డి, ఎంపీఓ ఫయాజ్ అలీ, కాంగ్రెస్ శ్రేణులు పొన్నం చంద్రయ్య గౌడ్, పొన్నం సంపత్ గౌడ్ ప్రజా ప్రతినిధులు భక్తులు పాల్గొన్నారు. ఈ జాతరలో సీఐ జగదీష్ ఆధ్వర్యంలో ఎస్ఐ లు విజేందర్, వినిత, పోలీస్ సిబ్బంది భారీ బం దోబస్తు ఏర్పాటు చేశారు. శ్రీవాణి డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవలు వి నియోగించుకున్నారు.

## పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- మున్సిపల్ కమిషనర్ కట్ల వేణు మాధవ్...



**సుల్తానాబాద్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
పారిశుద్ధ్య పనులలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటామని, నిత్యం చెత్తను తొలగించి కా లనీ లను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ సిబ్బందికి సూచిం చారు. ఈ మేరకు గురువారం మున్సిపల్ పరిధి లోని మెయిన్ రోడ్ పలు కాలనీలను సందర్శించి న అనంతరం మాట్లాడుతూకాలనీవాసులు ము న్సిపల్ వాహనాలకు చెత్తను అందించాలని రోడ్ల పై మురుగు కాలువల్లో పడవేయకుండా కాలనీ లను పరిశుభ్రంగా ఉంచు కోవాలని తద్వారా ఎ లాంటి రుగ్మతలు దరి చేరవని కాలనీలు చెత్త రహిత కాలనీలుగా మారి పరిశుభ్రమైన వాతా వరణం ఏర్పడు తుందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ వా డకుండా సాధ్యమైనంత మేరకు తగ్గించాలని ని త్యవసర సరుకులకు వచ్చే వారు విధిగా జనప నారు సంచులను వాడాలని తద్వారా ప్లాస్టిక్ పూర్తిగా నిషేధించిన వారు అవుతారని పేర్కొ న్నారు అలాగే మున్సిపల్ సిబ్బంది నిత్యం కాల నీలలో రోడ్లపై చెత్త లేకుండా శుభ్రపరచాలని ని ర్లక్ష్యం వయిస్తే సహించేది లేదని అన్నారు. కమి షనర్ వెంట సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రవణ్ మున్సి పల్ సిబ్బందితో పాటు పలువురు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సైబర్ మోసాలపై అవగాహన సదస్సు

**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
సైబర్ మోసాలపై విద్యార్థులు నిత్యం అప్రమత్తంగా ఉండాలని బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ దేవయ్య సూచించారు. రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాసులు, మంచిర్యాల డిసిపి సుధీర్ రాంనాథ్ కేకన్ ల ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఎసిపి రవికుమార్ నేతృత్వంలో గురువారం ప్రభుత్వ ఎస్సి బాలికల వసతి గృహంలో విద్యార్థినీలకు సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతు విద్యార్థులపై జరుగుతున్న సైబర్ నేరాలు, సైబర్ క్రైమ్స్ ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, అడ్వర్టైజ్మెంట్ ఫ్రాడ్స్, ఫెడెక్స్ కొరియర్ ఫ్రాడ్స్, లోన్ యాప్ ల ఓటీపీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్స్ ల గురించి, సైబర్ ట్రోల్ ఫ్రీ నెంబర్1930 లకు సమాచారం అందించాలని తెలిపారు. ఆన్ లైన్ మోసాలపై నిత్యం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా నేటి ఆధునిక కాలంలో ఆండ్రాయిడ్ ఫోన్ ఉపయోగం పెరగడంతో సైబర్ మోసాలు పెరుగుతున్నాయని మోసగాళ్ల ఉచ్చులో పడి నష్టపోకుండా ఉండాలని, తల్లిదండ్రులకు, బంధువులకు, చుట్టు ప్రక్కల వారికి, గ్రామాలలో కూడా సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని




విద్యార్థులను కోరారు. బాలికలు ఆకతాయిల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వారి రక్షణ కొరకు షీ టీంలు నిత్యం డేగ కళ్ళతో పని చేస్తుంటాయని షీ టీంకు సమాచారం అందించినట్లయితే అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించి బాలికలకు, మహిళలకు రక్షణ కల్పిస్తామని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఎస్ఐ విక్టర్, ఉపాధ్యాయులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తజన సందోహంలో గోయిల్‌వాడ సమ్మక్క సారలమ్మ జాతర

గోదావరిఖని, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)





పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం గోయిల్ వాడలో అంగరంగ వైభవంగా ప్రారంభమైన సమ్మక్క సారలమ్మ జాతరకి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ముడుపులు మొక్కులు చెల్లించుకున్నారు. ఇందులో భాగంగా అంతర్గాం మండల చుట్టుపక్కల గ్రామాల నుండే కాకుండా, గోదావరిఖని, మంచిర్యాల, బసంత్ నగర్ వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ జాతర ఏర్పాట్లలో భాగంగా రామగుండం సీఐ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేసి, అంతర్గాం ఎస్సై వెంకట్ పర్యవేక్షణలో భక్తులు ఎవరికి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఇబ్బందులు కలగకుండా, పోలీసులు పహారా కాస్తున్నారు. ఈ మహా జాతరలో వైస్ ఎంపీపీ మట్ట లక్ష్మీ మహేందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచులు, గోలివాడ సర్పంచ్ ధరణి రాజేష్, పొట్యాల సర్పంచ్ ఎదులాపురం నీరజ వెంకటేష్, మద్దిరాల సర్పంచ్ సందెల దివ్య మల్లేష్, రాయదండి సర్పంచ్ ధర్మాజీ కృష్ణ, లింగాపూర్ మాజీ సర్పంచ్, హర్షణ పెల్లి మల్లేశ్వరి శ్రీనివాస్, అంతర్గం సర్పంచ్ కుర్ర వెంకటమ్మ నూకరాజు, విలేజ్ అంతర్గాం సర్పంచ్ తుంగపిండి సతీష్, చుట్టుపక్కల గ్రామ ప్రజలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మోడీ హయాంలోనే దేశం అభివృద్ధి

**సిర్పూర్, ఫిబ్రవరి 22 (నినాదం న్యూస్)**
ప్రధానమంత్రి మోడీ హయాంలోని భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. భాజపా విజయ సంకల్ప యాత్రలో భాగంగా గురువారం సిర్పూర్ నియోజకవర్గంలోని కాగజ్ నగర్ లో పేపర్ మిల్లు కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హయాంలో పదేళ్లలో భారతదేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందని, మోడీ మచ్చలేని నాయకుడని ఆయన అన్నారు. ప్రపంచ దేశాలను శాసించే స్థాయికి భారతదేశం ఎదిగిందన్నారు. గతంలో కాశ్మీర్లో భారత దేశ జాతీయ జెండా కనపడేది కాదని ఇప్పుడు ఆ పరిస్థితి పూర్తిగా మారిందని ఆయన అన్నారు. 370 ఆర్టికల్ రద్దు తర్వాత కాశ్మీర్లో ప్రజలు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నారన్నారు. ఉగ్రవాదం, తీవ్రవాదం, ఐఎస్ఐ లాంటి దాడులు ఇప్పుడు జరగడం లేదని ఆయన అన్నారు. దేశంలో జాతీయ రహదారులు,



ఉత్పత్తి రంగంలో గణనీయమైన మార్పులు రావడంతో ఉపాధి పెరిగిందన్నారు. ఇప్పటి కూడా కొన్ని పార్టీలు ఓటు బ్యాంకు, కుటుంబ రాజకీయాలు చేస్తున్నాయని, భాజపా మాత్రం ప్రజా పాలన చేస్తుందని కిషన్ రెడ్డి అన్నారు. రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో భాజపాను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ట్రిపుల్ తలాక్ రద్దు, రామ మందిరం నిర్మాణం లాంటి నిర్ణయాలు కేవలం మోడీ ద్వారానే సాధ్యమయ్యాయని అన్నారు. సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ పేపర్ బిల్లు యాజమాన్యం మొండి వైఖరి కారణంగా కార్మికులు ఇబ్బంది పడుతున్నారు. పేపర్ మిల్లులో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలని, పాత కార్మికులను అందరిని విధుల్లోకి తీసుకోవాలని, క్యాంటీన్ సౌకర్యం కల్పించాలని, కాంట్రాక్టు కార్మికుల జీవో అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అదిలాబాద్ ఎమ్మెల్యే పాయల శంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సహకారంతోనే పేపర్ మిల్లు ప్రారంభమైందన్నారు. మిల్లులో కార్మికుల హక్కుల కోసం పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఎన్నికల కమిషన్ నియమావళిని అనుసరించి విధులు నిర్వహించాలి

## జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బి ఎస్ లత - సెక్టోరల్ అధికారుల శిక్షణ ప్రారంభం



**జగిత్యాల, ఫిబ్రవరి (నినాదం న్యూస్):** రాబోయే పార్లమెంట్ ఎన్నికలు-2024ను దృష్టిలో ఉంచుకొని జగిత్యాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ భవనంలో కోరుట్ల, జగిత్యాల్, ధర్మపురి అసెంబ్లీ సెగ్మెంట్లకు చెందిన సెక్టోరల్ అధికారులకి ఎన్నికల విధులు విధానాల గురించి శిక్షణ ప్రారంభమైంది. కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష ఆదేశానుసారం అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో కోరుట్ల రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్, రాష్ట్రస్థాయి మాస్టర్ ట్రైనర్ డాక్టర్ పదాల తిరుపతి పాల్గొని సెక్టరు అధికారుల విధివిధానాలు చేయదలచినవి, చేయకూడనవి ఎన్నికల కమిషన నియమావళి అనుసరించి నడుచుకోవాలని తమకు కేటాయించిన సెక్టర్ పరిధిలో గల పోలింగ్ స్టేషన్లో పరిశీలించి కనీస వసతులు, వల్నారబిలిటీ మ్యాపింగ్, ఎన్నికల ప్రవర్తన నియమావళి పట్ల, ఉన్నతాధికారులతో సమాచార లోపం లేకుండా సెక్టార్ మ్యాపింగ్ తో పాటుగా రూటు రూట్ ప్లాన్ తదితర అంశాలతో పాటుగా సమగ్ర నివేదికను రెండు రోజుల్లో రిటర్నింగ్ అధికారులకు అందించాలని పేర్కొన్నారు. ఎలాంటి అనుమానాలు ఉన్న నివృత్తి చేసుకోవాలని, సెక్టార్ ఆఫీసర్ మాన్యువల్ ను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని అడిషనల్ కలెక్టర్ బిఎస్ లత పేర్కొన్నారు.

# బాధితులతో కలిసి జిల్లా కలెక్టర్ వినతిపత్రం సమర్పించిన బిజెపి శ్రేణులు



**కరీంనగర్, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** కరీంనగర్ పట్టణంలోని ఆదర్శ నగర్ ప్రాంతంలో అగ్ని ప్రమాదానికి గురైన దాదాపు 30పూరి గుడిసెల బాధిత కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ గురువారం జిల్లా కలెక్టర్ కు కరీంనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలు వినతి పత్రం సమర్పించారు. తామంతా నిరుపేద కుటుంబాల కు చెందిన వారమని, గుడిసెలు కాలిపోయి నిలువ నీడ లేక ఉన్నామని, తమకు ప్రభుత్వం ద్వారా తగిన సాయం చేయాలని బాధితులు ఈ సందర్భంగా కోరారు. కరీంనగర్ బిజెపి అసెంబ్లీ కన్వీనర్ దుబాల శ్రీనివాస్ మాట్లాడుతూ అగ్ని ప్రమాదానికి గురైన పూరి గుడిసెల బాధితులకు పక్కా ఇల్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు తగిన సహాయం చేయ డానికి అధికారులు తక్షణం చర్యలు చేపట్టాలని కోరారు.
బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, వంట పాత్రలను ఇతర సామాగ్రిని అందిం చడమే కాకుండా, ప్రతిరోజు అల్పాహారం, భోజ నం అందిస్తున్నారని తెలిపారు. గుడిసెలు దగ్ధమై నిలువ నీడ లేక ఉన్న బాధిత కుటుంబాల కు ప్రభుత్వం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. అగ్ని ప్రమాద ఘటనపై దర్యాప్తు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

# జగిత్యాలలో రోడ్డు విస్తరణ పనుల పూర్తికి కృషి చేస్తాం

- యావర్ రోడ్డు, బైపాస్ రోడ్డుకు ఇరువైపులా రోడ్డు విస్తరణ పనులు
- ఎల్ఎల్ గార్డెన్, గుట్ట రాజేశ్వర స్వామి లింకు రోడ్డు నిర్మాణ పనుల విస్తరణ చేపడుతాం
- బైపాస్ రోడ్డు విస్తరణకు రు.14 కోట్ల నిధుల కేటాయింపుకు ప్రతిపాదనలు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి



**జగిత్యాల, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** జగిత్యాల పట్టణంతో పాటు బైపాస్,యవర్ రోడ్డు, అంతర్గ పలు రోడ్లను 6 నెలల్లో పూర్తి చేస్తానని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు. జగిత్యాల పట్టణంలోని ఎల్ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి రోడ్డుకు కలిపే లింకు రోడ్డు నిర్మాణ పనుల కోసం మున్సిపల్ అధికారులతో కలిసి ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి ఎల్ఎల్ గార్డెన్ సమీపంలోని రోడ్డును ఆయన పరిశీలించారు. జగిత్యాల పట్టణంలోని మాస్టర్ ప్లాన్లో ఆమోదించినఎల్ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి కి వెళ్లే 60 ఫీట్ల రోడ్డు వెడల్పు సంబంధించిన అంశాలపై స్థానిక మున్సిపల్ అధికారులతో జీవన్ రెడ్డి సమీక్ష చేశారు. ఎల్ ఎల్ గార్డెన్ సమీపంలో రోడ్డు విస్తరణలో ఏ మేరకు స్థల సేకరణ అవసరమవుతుందని అంశాన్ని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో స్థలం కోల్పోతున్న వారి పరస్పర అంగీకారంతోనైన పరిహారం చెల్లింపుతోనైనా విస్తరణ పనులు చేపడతామని అన్నారు. అంతర్గాం నుండి వచ్చే వాహనాలను మళ్లించేందుకు ఎల్ఎల్ గార్డెన్ మీదుగా స్వామి గుట్ట రోడ్డు కలిపేందుకు గతంలోనే మాస్టర్ ప్లాన్ రూపొందించుకోవడం జరిగిందని అన్నారు. ఎల్ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామీ లింక్ రోడ్డు విస్తరణకు మార్కింగ్ చేపట్టాలని అధికారులకు సూచించారు. ఎల్ఎల్ గార్డెన్ నుండి మాస్టర్ ప్లాన్లో భాగంగా రోడ్డు విస్తరణకు ఆమోదం లభించినప్పటికీ విస్తరణ పనుల్లో జాప్యం జరిగిందని, లింకు రోడ్డు నిర్మాణ పనులకు సుమారు 10 కోట్ల అవసరమవుతాయని ఈ రోడ్డును ఆర్ అండ్ బికి బదిలీ చేస్తే రోడ్డు నిర్మాణ భారం మున్సిపల్ పై తగ్గుతుందన్నారు. యావర్ రోడ్డుపై ట్రాఫిక్ తగ్గించేందుకు బైపాస్ రోడ్డు నిర్మాణం చేపట్టామని కరీంనగర్ రోడ్డు నుండి గొల్లపల్లి రోడ్డు వరకు ఇరువైపులా డబుల్ రోడ్డు నిర్మించామన్నారు. గొల్లపల్లి రోడ్డు నుంచి రాజీవ్ గాంధీ విగ్రహం వరకు ధర్మపురి రోడ్డులో సింగల్ రోడ్డు ఉందని, బైపాస్ రోడ్డు అభివృద్ధి కోసం సెంట్రల్ రోడ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఫండ్ కింద కేంద్రం రు.14 కోట్లు కేటాయించాలనే ప్రతిపాదనలు సీఎం రేవంత్ రెడ్డి ఆర్ అండ్ బి మినిస్టర్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకు వెళ్లామన్నారు. జగిత్యాల్ భవిష్యత్తు అవసరాల దృశ్య యావర్ రోడ్డు విస్తరణ ఆవశ్యకమని కాంగ్రెస్ ప్రభుత్వం యావర్ రోడ్డు విస్తరణ చేసేందుకు దృఢ సంకల్పంతో ఉందన్నారు. యావర్ రోడ్డు విస్తరణకు నిధులు అవసరమని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని గుర్తు చేశారు. మాస్టర్ ప్లాన్ లో ఆమోదం పొందిన యావర్ రోడ్డు 100 ఫీట్ల రోడ్డు విస్తరణ చేపడతామని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి అన్నారు. రోడ్డు విస్తరణలో భూములు కోల్పోయే వారికి పరిహారం చెల్లించడం లేదా పరస్పర అంగీకార ఒప్పందంతో విస్తరణ పనులు చేపడుతామన్నారు. ఆరు నెలల్లో ఎల్ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి లింకు రోడ్డు నిర్మాణం పూర్తి చేపట్టడం. జగిత్యాల పట్టణంలోని కరీంనగర్ రోడ్డు నుండి ధర్మపురి రోడ్డు రాజీవ్ గాంధీ విగ్రహం వరకు రోడ్డుకిరువైపులా డబుల్ రోడ్డు పనులతో పాటు, యావర్ రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేసేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి హామీ ఇచ్చారు.

# కోడ్‌కు ముందే ఆరు గ్యారెంటీల అమలు జీవోలు విడుదల చేయాలి : బోయినపల్లి వినోద్ కుమార్



**హైదరాబాద్ ,(నినాదం న్యూస్) :** పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రాకముందే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు జీవోలను విడుదల చేయాలని మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. మేడిపల్లి మండలం పోరుమల్ల గ్రామంలో గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఓట్లు దండుకునేందుకే కాంగ్రెస్ ఆచరణకు సాధ్యం కాని హామీలు ఇచ్చిందని ఆరోపించారు. వంద రోజుల్లోనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీని నిలబెట్టుకోవాలని సూచించారు. ఆరు గ్యారెంటీల లో ఇప్పటి వరకు ఒక్క గ్యారెంటీ కూడా పూర్తి స్థాయిలో అమలు కాలేదని పేర్కొన్నారు. ఇచ్చిన హామీల్లో ఉచిత బస్సు ప్రయాణం 33శాతం మాత్రమే పూర్తి అయిందని వెల్లడించారు. మహాలక్ష్మి పథకం లో మూడు ఉప గ్యారెంటీలు ఉన్నాయని రూ. 500 లకే సిలిండర్, ప్రతి మహిళలకు రూ. 2,500 పెన్షన్ వంటి హామీలు ఎప్పటి నుంచి అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. వారం, పది రోజుల్లోనే పార్లమెంట్ ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉందని, కోడ్ పేరుతో రేవంత్‌రెడ్డి సర్కార్ తప్పించుకునే ప్రయత్నం చేసే అవకాశాలున్నాయని అనుమానం వ్యక్తం చేశారు. ప్రతి క్వింటాలుకు రూ. 500ల బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి, కనీస మద్దతు ధర కంటే తక్కువ వస్తేనే బోనస్ ఇస్తామని కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు కోదండరామ్ రెడ్డి ప్రకటించడం శోచనీయమని అన్నారు.

# సమ్మక్క సారక్క జాతర ఉత్సవాలకు హాజరైన మాజీ ఎంపీ




**కరీంనగర్, ఫిబ్రవరి 22(నినాదం న్యూస్):** కరీంనగర్ మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ ఇల్లంతకుంట మండల కేంద్రంలో సమ్మక్క-సారక్క జాతర ఉత్సవాలకు మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, కరీంనగర్ మాజీ జడ్పీ చైర్మన్ తుల ఉమ తో కలిసి హాజరయ్యారు. అమ్మవార్లకు మొక్కులు సమర్పించారు. జాతర ఉత్సవాలకు వచ్చే భక్తుల దాహార్తి తీర్చడానికి ఏర్పాటు చేసిన త్రాగునీటి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, వైస్ ఎంపీపీ సుదగోని శ్రీనాథ్ గౌడ్, ఎంపీటీసీ ఒగ్గు నర్సయ్య ,పీఏసీఎస్ వైస్ చైర్మన్ గౌడుగు తిరుపతి, కో ఆప్షన్ సభ్యుడు సలీం,గజ్జెల రాజశేఖర్, జక్కుల నాగరాజు యాదవ్,ఎంద్ర చందన్, అంతగిరి అశోక్, అంతగిరి భాస్కర్, సంతోష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# డిఫరెంట్‌గా గీతాంజలి మళ్లీ వచ్చేసింది

## శ్మశానంలో టీజర్ లాంచ్ కార్యక్రమం



ఈమధ్య సినిమాల ప్రచారాలు కొంచెం విచిత్ర ధోరణిలోనే వెళుతున్నాయని చెప్పుకోవచ్చు. 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సినిమా చిత్ర నిర్వాహకులు కూడా వైవిధ్యంగా ఉండటం కోసమని ఏకంగా శ్మశానవాటికలోనే తమ సినిమా టీజర్ లాంచ్ చేస్తున్నామని అధికారికంగా ప్రకటించారు. ఈ శనివారం రాత్రి 7 గంటలకు బేగంపేట్ స్మశాన వాటికలో 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' టీజర్ లాంచ్ చేస్తున్నాం అని ఆ చిత్ర పీఆర్ మీడియా వాళ్ళకి మెసేజ్ లు పంపాడు.
ఈ 'గీతాంజలి మళ్ళీ వచ్చింది' సినిమా ఇంతకు ముందు విడుదలై ఘన విజయం సాధించిన 'గీతాంజలి' కి సీక్వెల్‌గా వస్తోంది. ఇందులో అంజలి ప్రధానపాత్రలో నటించింది. శివ తుర్లపాటి దీనికి దర్శకుడు, కోన వెంకట్ కథని సమకూర్చారు, ఈ సినిమా నిర్మాణంలో కూడా భాగం అయ్యారు. ఇంకా ఇందులో శ్రీనివాస్ రెడ్డి, సత్యం రాజేష్, సత్య, షకలక శంకర్, బ్రహ్మాజీ, రవి శంకర్, రాహుల్ మాధవ్ ఇంకా చాలామంది నటీనటులు నటించారు. ఈ సినిమా నటి అంజలికి 50వ సినిమా కావటం ఆసక్తికరం. ఈసారి ప్రచారాలు వినూత్నంగా ఉండాలని చిత్ర నిర్వాహకులు అనుకున్నారేమో, అందుకని ఈ చిత్ర ప్రచార చిత్రాలు బేగంపేట లోని స్మశానవాటికలో చెయ్యాలని నిర్ణయం తీసుకున్నారు. సినిమా నేపథ్యం హర్రర్ అవటం, ఇందులో దెయ్యాలు, ఆత్మలు లాంటివి ఉండటం మూలాన, స్మశానంలో ప్రచారం చెయ్యాలని నిర్ణయించినట్టుగా తెలుస్తోంది.

# మహేశ్ బాబుకు కొత్తగా మేకోవర్

## - కొత్త సినిమా షూట్‌తో రాజమౌళి ఆంక్షలు

కొత్త సినిమా కోసం మహేశ్ బాబును కొత్తగా చూపాలని స్టార్ డైరెక్టర్ రాజమౌళి యోచిస్తున్నారు. అందుకోసం మహేశ్ బాబును కేవలం షూటింగ్‌కే పరిమితం చేయాలని, బయటకనపకుండా చూడాలిన అనుకుంటున్నాడట. అందుకే అతను ఇక పబ్లిక్ గా కనిపించరాదని ఆంక్షలు పెట్టారని టాక్ నడుస్తోంది. మహేష్ బాబు ఎలాంటి ఈవెంట్స్ కు కానీ, మూవీ ఫంక్షన్స్ కు హాజరుకాకూడదని ఆదేశాలు జారీ చేశారట. ఇప్పుడు ఇదే న్యూస్ టాలీవుడ్ లో చక్కర్లు కొడుతుంది. ఇకపై మహేష్ బాబు పబ్లిక్‌గా కనిపించకూడదని ఎస్ఎస్ రాజమౌళి చెప్పినట్లు టాక్ వినిపిస్తుంది. మహేష్ బాబు, రాజమౌళి కాంబినేషన్స్ లో సినిమా రాబోతున్న విషయం తెలిసిందే.. ఈ సినిమా కోసం మహేష్ బాబు అభిమానులు ఎంతో ఆత్రుతగా ఎదురుచూస్తున్నారు. ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ సినిమా పాత్ర కోసం మహేష్ బాబు గెటప్ మార్చనున్నారు. అలాగే బాడీ బిల్డింగ్ కూడా చేయబోతున్నాడు. ఆయన కొత్త గెటప్ ఎలా ఉంటుందో జనాలకు తెలియకూడదు. అందుకే మహేష్ బాబు పబ్లిక్‌గా కనిపించవద్దని రాజమౌళి రూల్ పెట్టారని టాక్. మిగతా దర్శకులతో పోలిస్తే రాజమౌళి వర్క్ స్టైల్ చాలా డిఫరెంట్ గా ఉంటుంది. జక్కన్న సినిమాలు తీయడానికి చాలా సమయం తీసుకుంటాడు. అందుకు తగ్గట్టుగానే హీరోల లుక్స్ ను కూడా మార్చేస్తుంటారు ఇప్పుడు మహేష్ బాబు లుక్ ను కూడా మారుస్తున్నారట దర్శకుడు రాజమౌళి. అందుకు తగ్గట్టుగానే మహేష్ బాబు విదేశాలకు వెళ్లి మరీ శిక్షణ పొందుతున్నాడు. మహేష్ బాబు నటించిన 'గుంటూరు కారం' సినిమా హిట్ అయినా కూడా అది మహేష్ బాబు అభిమానులకు ఆశించిన స్థాయిలో కిక్ ఇవ్వలేకపోయింది. ఈ సినిమాపై అభిమానుల్లో భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా మహేష్ బాబు కెరీర్‌లోనే బి÷-గగెస్ట్ మూవీగా నిలవనుంది. రాజమౌళి ఈసారి తన టెక్నికల్ టీమ్ లో కొన్ని మార్పులు చేయనున్నాడని అంటున్నారు. దాంతో సినీవర్గాల్లో క్యూరియాసిటీ మరింత పెరిగింది.

సినిమా నినాదం

# ఎన్టీఆర్‌తో నటించాలని ఉందన్న శ్రీశాంత్



సినిమాతో యంగ్ టైగర్ ఎన్టీఆర్ క్రేజ్ పాన్ ఇండియా స్థాయికి చేరుకున్న విషయం తెలిసిందే. రాజమౌళి దర్శకత్వం వహించిన ఈ సినిమాలో కొమరం భీంగా అద్భుత నటన కనబర్చి గ్లోబల్ వైడ్ గా పాపులారిటీ సంపాదించుకున్నాడు విదేశాల్లోనూ ఎన్టీఆర్ కి భారీ స్థాయిలో అభిమానులు ఉన్నారు. ఇక ఎన్టీఆర్ ఫ్యాన్స్ జాబితాలో క్రికెటర్స్ కూడా ఉన్నారు. తాజాగా మరో క్రికెటర్ అయితే ఏకంగా ఎన్టీఆర్ తో నటించా లని ఉందంటూ తన మనసులో కోరికను బయట పెట్టాడు. టీమిండియా మాజీ క్రికెటర్ శ్రీశాంత్ తాజా ఇంటర్వ్యూలో జూనియర్ ఎన్టీఆర్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తారక్ పై తనకున్న అభిమానాన్ని చూపుతూ తాజా ఇంటర్వ్యూలో శ్రీశాంత్ చేసిన కామెంట్స్ నెట్టింట ట్రెండ్ అవుతున్నాయి. ఈ మేరకు శ్రీశాంత్ మాట్లాడుతూ..' ఎప్పటికైనా ఎన్టీఆర్ తో నటించాలని ఉంది. ఎన్టీఆర్ నటన అంటే నాకు చాలా ఇష్టం. ఆయన డాన్స్‌కి నేను పెద్ద ఫ్యాన్ ని. గతంలో ఒకసారి నేను ఎన్టీఆర్ ని కలిసాను. ఆ సమయంలో ఆయనతో మాట్లాడాను. మీరు బాగా డాన్స్ చేస్తారు అని చెప్పాను. దానికి ఆయన థాంక్స్ చెప్పడంతో పాటు సరదాగా కిస్ కూడా ఇచ్చారు. ఎన్టీఆర్ ని చూస్తే ఎంతో మోటివేట్ గా ఉంటుంది. నేను ఎన్టీఆర్ ని కలిసిన ఈవెంట్లో అల్లు అర్జున్ కూడా ఉన్నారు' అంటూ చెప్పుకొచ్చాడు. ఒకప్పుడు ఇండియన్ బెస్ట్ బౌలర్స్ లో ఒకరిగా పేరు తెచ్చుకున్న శ్రీశాంత్ క్రికెట్ నుంచి రిటైర్డ్ అయిన తర్వాత 2017లో సినీ ఆరంగేట్రం చేశాడు. 'అక్సర్ 2' సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టాడు. ఆ తర్వాత కొన్ని సౌత్ సినిమాల్లో నటించాడు. చివరగా 'కాతువాకుల రెండు కాదల్' సినిమాలో కనిపిం చాడు. ప్రస్తుతం బాలీవుడ్ తో పాటు కొన్ని సౌత్ సినిమాల్లో నటిస్తున్నాడు.




# విడుదలకు సి202 హారర్ చిత్రం రెడీ



మైటీ ఒక్ పిక్చర్స్ పతాకం పై తనికెళ్ళ భరణి, శుభలేఖ సుధాకర్, సత్య ప్రకాష్, షఫీ, చిత్రం శీను, వై విజయ ప్రధాన పాత్రలలో నటిస్తోన్న చిత్రం 'సి 202'. మున్నా కాశి హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ హర్రర్ థ్రిల్లర్ చిత్రానికి మనోహరి కె ఎ నిర్మాత. పూర్తి సినిమా రాత్రిపూట చిత్రీకరించబడిన ఈ సినిమా.. ప్రస్తుతం షూటింగ్ అంతా పూర్తి చేసుకుని నిర్మాణాంతర కార్యక్రమాలలో బిజీగా ఉంది. తాజాగా ఈ చిత్ర ట్రైలర్‌ని మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ విశేషం ఏమిటంటే.. ఒక్క డైలాగ్ కూడా లేకుండా ముఖ్య తారాగణాన్ని చూపిస్తూ.. కేవలం సౌండ్ ఎఫెక్ట్స్‌తో ఉండటం. ట్రైలర్ ఆద్యంతం ఆసక్తికరంగా ఉండటమే కాకుండా.. సినిమాపై అంచనాలను పెంచేస్తోంది. ట్రైలర్ విడుదల సందర్భంగా దర్శకుడు, హీరో అయిన మున్నా కాశి మాట్లాడుతూ.. 'సి 202' ఒక వైవిధ్యమైన కథతో తెరకెక్కించాం. తాజాగా విడుదల చేసిన ట్రైలర్ చూస్తే అందరికీ అది అర్థమవుతుంది. ఒక డైలాగ్ కూడా లేకుండా క్యారెక్టర్‌లను చూపిస్తూ సౌండ్ ఎఫెక్ట్స్‌తో.. బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో సినిమాపై ఇంట్రెస్ట్ కలిగించేలా ట్రైలర్‌ని కట్ చేశాం. ఈ ట్రైలర్‌ని 'సౌండ్ ఆఫ్ సి 202' అని పిలుచుకుంటున్నాము. ఈ ట్రైలర్‌ని మంచి సౌండ్ సిస్టమ్‌తో చూడండి, ఖచ్చితంగా సినిమా చూడాలనే ఆసక్తి కలుగుతుంది. సినిమా విషయానికి వస్తే.. 'సి 202' చిత్రం ఆద్యంతం రాత్రిపూట చిత్రీకరించబడింది. కథ, స్క్రీన్‌ప్లే చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ఈ సినిమాను అద్భుతమైన సస్పెన్స్, భయపడే హారర్ సన్నివేశాలతో.. మంచి థ్రిల్లింగ్ ఎపిసోడ్స్‌తో చిత్రీకరించాము. షూటింగ్ అంతా పూర్తయింది. ప్రస్తుతానికి రామానాయుడు స్టూడియోస్‌లో పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. సాంకేతికంగా మేము హై-ఎండ్ కెమెరాలను మరియు మంచి లైటింగ్ పరికరాలను ఉపయోగించాము.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741